నల్లగొండ
# వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శనివారం 29, నవంబర్ 2025 | 16 పేజీలు




స్టేకు నిరాకరించిన
## హైకోర్టు
ఎన్నికల నిర్వహణకు తొలగిన అడ్డంకులు
రెండో రోజు కొనసాగిన నామినేషన్ల జోరు
సర్పంచుల స్థానాలకు 176 ,వార్డు స్థానాలకు 497 నామినేషన్లు
నేడు భారీగా దాఖల కానున్న నామినేషన్లు
2వ పేజీలో..



## ఖర్చులు..
స్థిరాస్తి వ్యాపారం జోరుగా సాగే పంచాయితీల్లో లక్షలు ఖర్చులు భరించాల్సిందే
భారీగా పెరుగుతున్న అంచనాలు
పోటా పోటీగా తాయిలాల పంపిణీకి సిద్ధమవుతున్న అభ్యర్థులు
కొన్ని ప్రాంతాల్లో అధికార పార్టీలోనే అభ్యర్థుల మధ్య తీవ్ర పోటీ
అంది వచ్చే అవకాశాలను సద్వినియోగం చేసుకోవడంలో విపక్షాలు ఎత్తు గడులు
కీలకంగా మారనున్న సామాజిక సమీకరణాలు
గతంలో ఓడిపోయామనే సానుభూతితో కొంతమంది బరిలోకి




# భరించేదెట్లా
## పంచాయతీ ఎన్నికల అభ్యర్థుల్లో ఆందోళన

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :** గ్రామీణ రాజకీయాలలో సాధారణంగా కనిపించే స్థానిక సంస్థల ఎన్నికల్లో కనిపించే తీవ్ర పోటీ ,ఉత్కంఠత ఈసారి మరింత ముమ్మరమై, అభ్యర్థులను నిద్రలేకుండా చేస్తున్నాయి. స్థిరాస్తి వ్యాపారం జోరుగా ఉన్న పంచాయతీలు, రహదారులకు రియల్ఎస్టేట్ బోర్డులు అడ్డంగా కనిపించే మండలాలు,ఈ ప్రాంతాల్లో సర్పంచ్, వార్డ్ సభ్యుల స్థాయిలో కూడా ఖర్చులు లక్షల్లోకి పెరిగిపోతుండటంతో అభ్యర్థులు తీవ్ర ఆందోళనలో పడుతున్నారు.

2 లో..

సూర్యాపేట జిల్లాలో సర్పంచుల స్థానాలకు 366, వార్డు సభ్యులకు 180 నామినేషన్లు దాఖలు
నల్లగొండ జిల్లాలో కూడా భారీగా నామినేషన్లు దాఖలు
కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్లు, ఎస్పీలు
ప్రత్యేక సహాయ డెస్కులు ఏర్పాటు
నామినేషన్లు టీ పోల్ యాప్ లో నమోదు




2 లో..

# భారీగా నామినేషన్లు దాఖలు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి మొదటి విడత ఎన్నికలలో భాగంగా శుక్రవారం సూర్యాపేట జిల్లాలోని ఎనిమిది మండలాల పరిధిలో 159 గ్రామపంచాయతీలలో సర్పంచ్ స్థానాలకు, వార్డు సభ్యులకు భారీగా నామినేషన్లు దాఖలయ్యాయి. 8 మండలాల పరిధిలోని 159 గ్రామపంచాయతీలలో సర్పంచ్ ల స్థానాలకు మొదటి రోజు 207 నామినేషన్లు దాఖలు కాగా రెండవ రోజు శుక్రవారం 366 నామినేషన్లు దాఖలయ్యాయి. తుంగతుర్తి మండలంలోని గ్రామపంచాయతీ సర్పంచుల స్థానాలకు 49,నాగారం మండలంలో 47, నూతనకల్ మండలంలో 52, తిరుమలగిరి మండలంలో 24, జాజిరెడ్డిగూడెం మండలంలో 26, మద్దిరాల మండలంలో 40, సూర్యాపేట మండలంలో 62,ఆత్మకూర్ ఎస్ మండలంలో 66 మొత్తంగా 366 నామినేషన్లు దాఖలు అయ్యాయి. 8 మండలాలలోని 159 గ్రామపంచాయతీలలో 1442 వార్డుల స్థానాలకు మొదటి రోజు 38 నామినేషన్లు దాఖలు కాగా రెండవ రోజైన శుక్రవారం 180 నామినేషన్లు దాఖలు అయ్యాయి. తుంగతుర్తి మండలంలో వార్డు సభ్యుల స్థానాలకు 25 నామినేషన్లు, నాగారం మండలంలో 40, నూతనకల్ మండలంలో 34 నామినేషన్లు దాఖలు కాగా తిరుమలగిరి మండలంలో వార్డు సభ్యుల స్థానాలకు ఒక నామినేషన్ కూడా దాఖలు కాలేదు. జాజిరెడ్డిగూడెం మండలంలో 10 నామినేషన్లు, మద్దిరాల మండలంలో 15 నామినేషన్లు,



2 లో..

## భారీగా పడిపోయిన..
# ఉష్ణోగ్రతలు

రాత్రిళ్లు మరింత పెరిగిన చలి తీవ్రత..
ప్రజలు ఇళ్లకే పరిమితం,రోడ్లు నిర్మానుష్యం

నాగార్జునసాగర్, ప్రభాతవార్త, నవంబర్ 28

నాగార్జునసాగర్ హిల్కాలనీ,పైలన్ కాలనీలతో పాటు పరిసర గ్రామాలలో గత కొన్ని రోజులుగా చలి తీవ్రత భారీగా పెరిగింది.బుధవారం పట్టణంలో చలి కారణంగా పట్టణ ప్రజలు,ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు,ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోవడంతో ఉదయం,సాయంత్రం వేళల్లో చలిగాలుల ప్రభావం అధికంగా

## ఖర్చులు భరించేదెట్లా..

### (మొదటి పేజీ తరువాయి..)

**స్థిరాస్తి బూమ్ లో మరింత ఆర్థిక భారం..**

గ్రామాల చుట్టుపక్కల రియల్ఎస్టేట్ రేట్లు ఆకాశాన్నంటుతుండటంతో, స్థానిక నాయకత్వం ప్రాధాన్యం పెరిగింది. ఎంత ఎక్కువ అభివృద్ధి అవకాశాలు ఉంటాయో, అంత ఎక్కువగా పోటీ పెరుగుతోంది. సర్వే ప్రకారం, కొన్నిచోట్ల సర్పంచ్ అభ్యర్థిత్వం కోసం 20 నుండి 50 లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుందన్న అంచనాలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే యాదాద్రి భువనగిరి జిల్లాలోని చౌటుప్పల్ ,పోచంపల్లి, బీబీనగర్, యాదగిరిగుట్ట ,బొమ్మల రామారం, ఆలేరు ,భువనగిరి ,వలిగొండ ,ఆత్మకూరు ,తుర్కపల్లి రాజాపేట తదితర మండలాల పరిధిలోని అనేక గ్రామాల్లో స్థిరాస్ వ్యాపారం జోరుగా కొనసాగుతున్నడంతో స్థానిక సంస్థల్లో పోటీ చేస్తున్నా, చేయాలా అనుకుంటున్న అభ్యర్థులు లక్షల రూపాయలను ఖర్చులు చేయాల్సిన పరిస్థితి క్షేత్రస్థాయిలో కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. ఇదిలా ఉంటే ప్రస్తుతం జిల్లాలోని బీబీనగర్ ,గుండాల, ఆత్మకూరు ,మల్లాపురం వడాయిగూడెం, ఆరూరు, కొలనుపాక ,బొమ్మలరామారం ,చోల్లేరు, వంగపల్లి తదితర గ్రామపంచాయతీలు పోటీ చేయడానికి అధికార పార్టీ నుంచి అభ్యర్థుల పోటీ ఎక్కువ కనిపిస్తుండడంతో ఆ పార్టీ అధిష్టానానికి సైతం కొంత తలనొప్పి గా మారింది. ఇది ఇలా ఉంటే ఇప్పుడు ఎన్నిక అంటే సేవలు కాదు, పెట్టుబడి. గెలిచితే అభివృద్ధి పనుల ద్వారా తిరిగి ఖర్చు రాబట్టుకోవాలనే లెక్కలు వేసుకుని అభ్యర్థులు బరిలోకి దిగుతున్నారు.

**అభ్యర్థులలో పెరుగుతున్న ఉద్రిక్తత..**

ఎన్నికల నిర్వహణ తేదీలు చేరువవుతుండగా, గ్రామాల్లో తాయిలాల పోటీ మరింత తీవ్రమవుతోంది. విందులు, మహిళా సంఘాలకు చిన్న సహాయాలు, విద్యార్థులకు క్రీడా సామగ్రి, ఇలా చిల్లర నుంచి పెద్ద వరకూ తాయిలాలు సిద్ధం చేసుకుంటూ అభ్యర్థులు ఓటర్లను ఆకర్షించేందుకు పోటీ పడుతున్నారు. కొన్ని పంచాయతీల్లో తల్లిదండ్రుల కోసం పిల్లల కోచింగ్ ఫీజులు కూడా భరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికార పార్టీలోనే అంతర్గత పోటీ ..ఈసారి కొన్ని ప్రాంతాల్లో అధికార పార్టీలోనే తీవ్రమైన పోటీకోణాలు ఏర్పడ్డాయి. మండల స్థాయిలో నాయకుల మధ్య సమన్వయం లోపం కొన్ని ప్రాంతాల్లో స్పష్టంగా కనిపిస్తుంది. ఈ పరిస్థితి విపక్షాలకు అనుకూలంగా మారుతోంది. విపక్షాలు గ్రామాల వారీగా సామాజిక సమీకరణాలను శాస్త్రీయంగా లెక్కకట్టి, ఒక్క గ్రామంలో ఒక్క అభ్యర్థి అనే విధానంతో వ్యూహాత్మకంగా ముందుకు వెళ్తున్నాయి.

**సామాజిక సమీకరణాలు కీలకం..**

ఎన్నికల హోరులో కుల సమీకరణాలు ఎప్పటిలాగే ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. చిన్న చిన్న వర్గాలనైనా తమవైపు తిప్పుకునేందుకు అభ్యర్థులు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేస్తున్నారు. ఒక గ్రామంలో ముదిరాజ్ ఓట్లు కీలకమైతే, ఇంకొక గ్రామంలో కుర్మా, యాదవులు లేదా గౌడ్స్ ,రెడ్డి వర్గాలు ప్రభావం చూపుతున్నాయి. ఈ నేపథ్యంలో రాత్రింబవళ్ళు అభ్యర్థులు తలచుకోవలసిందల్లా ఎవరిని బాగుపెట్టాలి, ఎవరిని కోపపెట్టకూడదు?

**గత ఎన్నికల ఓటమి ,ఈసారి సానుభూతి కలిసి వచ్చేనా...**

గత ఎన్నికల్లో కేవలం 50,100 ఓట్ల తేడాతో ఓడిపోయిన అభ్యర్థులు ఈసారి సానుభూతిని ఓటుగా మారుస్తామనే నమ్మకంతో బరిలోకి దిగుతున్నారు. ఓటర్లకు కూడా వారి మీద కొంత అనుకూలత ఉండటంతో, ఈసారి వారి పోటీ మరింత బలంగా మారే అవకాశాలు ఉన్నాయి. తాయిలాల పర్వం, కుల సమీకరణాల, ఇలా పంచాయతీ ఎన్నికలు ఆధ్యాత్మిక సేవల వేదిక కాకుండా, అందరికీ లెక్కల, అంచనాల మైదానం గా మారుతున్నాయి. అభ్యర్థులు అడుగడుగునా ఎదుర్కొంటున్న ఆర్థిక , రాజకీయ ఒత్తిడి లు ఈసారి గ్రామీణ పాలనకు కొత్త ట్రెండ్‌ను తెచ్చేలా కనిపిస్తోంది. ఆగమేఘాల మీద ఏర్పడుతున్న సమీకరణాలు, అనుకోని మలుపులు, అభ్యర్థుల పాత గాయాలు, కొత్త ఆశలు.. ఇవన్నీ కలగలిపి పంచాయతీ ఎన్నికలు ఉమ్మడి జిల్లావ్యాప్తంగా హోరాహోరీగా మారుతున్నాయి. గ్రామాలు ప్రశాంతంగా కనిపించినా, ప్రతి ఇంటి వెనకాల గట్టిగా మోగుతున్నది మాత్రం రాజకీయ డప్పు.

## భారీగా నామినేషన్లు దాఖలు

### (మొదటి పేజీ తరువాయి..)

సూర్యాపేట మండలంలో 27 నామినేషన్లు, ఆత్మకూరు మండలంలో 29 నామినేషన్లు మొత్తంగా 180 నామినేషన్లు వార్డు సభ్యుల స్థానాలకు దాఖలయ్యాయి. నల్లగొండ జిల్లాలోని చండూరు మండలంలోని సర్పంచుల స్థానాలకు 21 నామినేషన్లు, గట్టుపల్ మండలంలో తొమ్మిది నామినేషన్లు, మర్రిగూడ మండలంలో 26 నామినేషన్లు, మునుగోడు మండలంలో 27 నామినేషన్లు, నాంపల్లి మండలంలో 39 నామినేషన్లు చిట్యాల మండలంలో 21 నామినేషన్లు, కనగల్ మండలంలో 29 నామినేషన్లు, కట్టంగూరు మండలంలో 29 నామినేషన్లు, నకిరేకల్ మండలంలో 11 నామినేషన్లు, కేతేపల్లి మండలంలో 19 నామినేషన్లు, నార్కెట్పల్లి మండలంలో 41 నామినేషన్లు, నల్గొండ మండలంలో 25 నామినేషన్లు, శాలిగౌరారం మండలంలో 34 నామినేషన్లు, తిప్పర్తి మండలంలో 30 నామినేషన్లు సర్పంచ్ల స్థానాలకు దాఖలయ్యాయి. అదేవిధంగా వార్డు సభ్యులకు చిట్యాల మండలంలో 57 నామినేషన్లు, కనగల్ మండలంలో 31 నామినేషన్లు, కట్టంగూరు మండలంలో 38 నామినేషన్లు, కేతేపల్లి మండలంలో 61 నామినేషన్లు, నకిరేకల్ మండలంలో 33 నామినేషన్లు, నార్కెట్పల్లి మండలంలో 105 నామినేషన్లు, నల్గొండ మండలంలో 53 నామినేషన్లు, శాలిగౌరారం మండలంలో 66 నామినేషన్లు, తిప్పర్తి మండలంలో 66 నామినేషన్లు, చండూరు మండలంలో 40 నామినేషన్లు, గట్టుప్పల్ మండలంలో 25 నామినేషన్లు, మర్రిగూడ మండలంలో 29 నామినేషన్లు, మునుగోడు మండలంలో 60 నామినేషన్లు, నాంపల్లి మండలంలో 65 నామినేషన్ లు వార్డు సభ్యుల స్థానాలకు దాఖలయ్యాయి. సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ తుంగతుర్తి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని తనిఖీ చేశారు. మద్దిరాల ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించారు. సందర్భంగా పలు సూచనలు చేశారు. నామినేషన్ల స్వీకరణలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రిటర్నింగ్ అధికారులను ఆయన ఆదేశించారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, నామినేషన్లు దాఖలు చేసే సమయంలో సందేహాలు ఉంటే వెంటనే అధికారులను సంప్రదించాలన్నారు. సూర్యాపేట ఎస్పీ నరసింహ యార్ కారం గ్రామంలో అభ్యర్థుల నామినేషన్ల ప్రక్రియను పరిశీలించారు. ఎన్నికలు సజావుగా సాగేలా ఎన్నికల సిబ్బంది కృషి చేయాలన్నారు. ఎన్నికల నియమావళి పై ప్రజలకు అవగాహన కల్పించారు. సమస్యాత్మక గ్రామాలపై పలు సూచనలు చేశారు. ఓటు హక్కు స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు పోలీస్ శాఖ పూర్తి భద్రత రక్షణ కల్పిస్తుందని ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళి కి లోబడి నడుచుకోవాలి అన్నారు. ఎన్నికల నిర్వహణకు 5 అంచల పోలీస్ భద్రత ఉంటుందన్నారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. అంతర్రాష్ట్ర చెక్పోస్టులలో పటిష్ట నిఘా ఉంచామన్నారు. అక్రమ రవాణా నిరోధం కోసం 24 గంటలు తనిఖీలు ఉంటాయన్నారు. స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ఏర్పాటు చేశామన్నారు. నల్లగొండ జిల్లా కనగల్ మండలం లో చర్ల గౌరారం గ్రామంలోని సర్పంచ్ ఎన్నికల అభ్యర్థుల నామినేషన్ల కేంద్రాన్ని నల్లగొండ ఎస్పీ శరత్చంద్ర పవర్ పరిశీలించారు. కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని ఎన్నికల నిబంధనల ప్రకారం 100 మీటర్ల పరిధి నిబంధనలు అమలు చేయాలన్నారు. నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి మర్రిగూడ మండలం లో నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను పరిశీలించారు. నామినేషన్ల దాఖలు ప్రక్రియ, సిబ్బంది హాజరు అభ్యర్థులకు కల్పిస్తున్న సేవలు భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. ప్రతి కేంద్రంలో క్రమశిక్షణ నిబంధనలు కచ్చితంగా పాటించాలని రిజర్వేషన్లు కల్పించిన వారికి కుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన మహిళా అభ్యర్థుల కోసం ప్రత్యేక సహాయ డెస్క్ ఏర్పాటు అభ్యర్థులు కరెంటు బ్యాంకు ఖాతా సమర్పించాల్సి ఉంటుందన్నారు. నామినేషన్ కేంద్రాల్లో డిజిటల్ గోడ గడియారం అమర్చుకోవాలన్నారు. చెక్ లిస్టులను నామినేషన్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. వచ్చిన నామినేషన్లను టీ పోల్ యాప్ లో అప్లోడ్ చేయాలన్నారు.

## నిర్ణీత గడువులోపు ముక్కోటి పనులు పూర్తిచేయాలి

**-జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్**

**భద్రాచలం,ప్రభాతవార్త :**

భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో డిసెంబర్ 29న నిర్వహించు తెప్పోత్సవం, 30న నిర్వహించనున్న ముక్కోటి ఏకాదశి సందర్భంగా భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో, సంబంధిత ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శుక్రవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఉత్తర ద్వారం, కళ్యాణ మండపం, అధ్యయన వేదిక, క్యూ లైన్‌లు, భక్తుల కోసం సెక్టార్ వైజ్ ఏర్పాట్లు వంటి అంశాలపై దేవస్థానం అధికారులతో సమగ్ర సమీక్ష నిర్వహించారు. మిథిలా స్టేడియం ఉత్తర ద్వారం ప్రాంతంలో క్యూ లైన్‌ల ఏర్పాటు, భక్తుల ప్రవేశ-నిష్క్రమణ మార్గాలు, భద్రతా బలగాల మోహరింపు, తాగునీరు, వైద్య సేవలు, శానిటేషన్, మొబైల్ టాయిలెట్స్ వంటి మౌలిక సదుపాయాలను కలెక్టర్ వ్యక్తిగతంగా పరిశీలించి అవసరమైన మార్గదర్శకాలు ఇచ్చారు. భక్తులకు ఎటువంటి అంతరాయం కలగకుండా ప్రతి విభాగం సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ, ముక్కోటి ఏకాదశి సందర్భంగా లక్షలాది మంది భక్తులు భద్రాచలానికి చేరుకునే అవకాశం ఉన్నందున ఏర్పాట్లు పూర్తిస్థాయిలో, నిర్లక్ష్యం లేకుండా చేయాలని సూచించారు.

## భారీగా పడిపోయిన ఉష్ణోగ్రతలు..

### (మొదటి పేజీ తరువాయి..)

ఉంటోంది. సూర్యుడు వచ్చినప్పటికీ, చలి తీవ్రత తగ్గకపోవడం వల్ల ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడానికి సంకోచిస్తున్నారు. ఉదయం 9 గంటల వరకు కూడా రోడ్లపై జన సంచారం కనిపించడం లేదు, నిత్యావ సరాలు చలి నుంచి ఉపశమనం కోసం ప్రజలు స్వెటర్లు, దుప్పట్లు, మరియు వెచ్చని దుస్తులను ధరిస్తున్నారు.

ముఖ్యంగా వ్యవసాయ కూలీలు, రోజువారీ పనులు చేసుకునేవారు చలి ప్రభావం వల్ల వేకువ జామున పనులకు వెళ్లడానికి కష్టపడుతున్నారు. పలుచోట్ల, ప్రజలు చలి మంటలు వేసుకొని ఉపశమనం పొందుతున్నారు. వాతావరణ మార్పుల దృష్ట్యా, వైద్యులు శ్వాసకోశ సంబంధిత సమస్యలు, జలుబు, దగ్గు వంటి అనారోగల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, వెచ్చని ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని సూచిస్తున్నారు.

## స్టేకు నిరాకరించిన హైకోర్టు

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

ఇప్పటికే ఎన్నికల నిర్వహణ ప్రక్రియ ప్రారంభమైనందున ఎన్నికల నిలిపివేతకు స్టేకు నిరాకరిస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది . దీంతో స్థానిక సంస్థలకు ఉన్న అన్ని అడ్డంకులు తొలగిపోయినట్లు అయింది .తొలి విడత ఎన్నికలు జరగనున్న యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆరు మండలాల్లో నామినేషన్ల స్వీకరణ రెండో రోజు సైతం పోటీ చేయాలనుకున్న అభ్యర్థులు పోటాపోటీగా శుక్రవారం నామినేషన్లను దాఖలు చేశారు. వీటి సంఖ్య నేడు మరింత పెరిగే అవకాశాలు లేకపోలేదు. రెండవ రోజు అదే జోరు...రెండవ రోజు అయినా శుక్రవారం 176 మంది అభ్యర్థులు సర్పంచ్‌పదవికి నామినేషన్లు దాఖలు చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో తొలి విడత ఆరుమండలాల్లో ఎన్నికల నిర్వహణకు ఎన్నికల నోటిఫికేషన్ షెడ్యూల్‌విడుదల అయింది .తొలి విడత ఆలేరు మండలంలో16 గ్రామ పంచాయతీల గాను 21 నామినేషన్లు,140 వార్డు స్థానాలకు గాను 32నామినేషన్లు, రాజాపేట మండలంలో 23 గ్రామ పంచాయతీలకుగాను 19 నామినేషన్లు, 206 వార్డు స్థానాలకు గాను69 నామినేషన్లు, యాదగిరిగుట్ట మండలంలో23 గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలకు గాను23 నామినేషన్లు, 198 వార్డు స్థానాల గాను92నామినేషన్లు, ఆత్మకూరు మండలంలో 23గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానాలకు గాను32నామినేషన్లు, 192 వార్డు స్థానాల గాను 47నామినేషన్లు, బొమ్మల రామారం మండలంలో35 గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానాలకు గాను34 నామినేషన్లు, 284 వార్డు స్థానాల గాను110 నామినేషన్లు, తుర్కపల్లి మండలంలో 33గ్రామపంచాయతీ సర్పంచి ఎన్నికల కుగాను47 నామినేషన్లు, 266 వార్డు స్థానాల గాను 147నామినేషన్ల చొప్పున రెండవ రోజు మొత్తం కలిపి 153 సర్పంచ్‌స్థానాలకు 397నామినేషన్ దాఖలుగాక అదే 1296వార్డు స్థానాల కు గాను 648 నామినేషన్లు శుక్రవారందాఖలు అయ్యాయి.

## పర్మిషన్ లేని కాలేజీకి కొమ్ము కాస్తున్న డి ఐఇఓ

### టిడిఎస్‌యు విద్యార్థులు ఆందోళన

**ఖమ్మం విద్యా విభాగం నవంబర్ 28, ప్రభాతవార్త**




అసభ్యకరమైన, అవ మానకరమైన మాట లతో విద్యార్థులను వే ధించిన అధ్యా పకుల పైన క్రిమినల్ కేసులు నమోదు చేయా లని, అనుమతులు లేని నారాయణ విద్యా సంస్థల కు ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారి వత్తాసు పలుకుతున్నారని పి.డి.ఎస్.యూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఖమ్మంలోని నారాయణ విద్యా సంస్థల అక్రమాలపై పి.డి.ఎస్.యూ ఖమ్మం డివిజన్ కమిటీ తీవ్రంగా మండిపడింది. నారాయణ, విద్యా సంస్థలు విద్యార్థులకు పాఠాలు బోధించే కొంతమంది అధ్యాపకులు అసభ్యకరమైన, అవమానకరమైన మాటలతో విద్యార్థులను వేధించడం కాలేజీ కి అనుమతులు లేకుండా అడ్మిషన్లు ఒకచోట చేసి, తరగతులు మరొకచోట నిర్వహించడం, విద్యా చట్టాలను బహిరంగంగా ఉల్లంఘించడమేనని పిడిఎస్ యూ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్, డివిజన్ అధ్యక్షులు సాధిక్ ప్రధాన కార్యదర్శి యశ్వంత్ టౌన్ అధ్యక్షులు హరి చంద్ర ప్రసాద్ మండిపడ్డారు. అనుమతులు లేని కళాశాలలకు వత్తాసు పలుకుతున్న డిఐఈఓ కే. రవి బాబు పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్థానిక గట్టయ్య సెంటర్ లో పి.డి.ఎస్.యూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ జిల్లా అధ్యక్షులు టి లక్ష్మణ్ , డివిజన్ అధ్యక్షులు సాదిక్, డివిజన్ సెక్రెటరీగ యశ్వంత్, టౌన్ ప్రెసిడెంట్ హరిచంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ విధానం రద్దు చేయాలి

నెలనెలా వేతనాలు చెల్లించాలి

**మిషన్ భగీరథ కాంట్రాక్ట్ కార్మికుల మహాసభలో తుమ్మల వీరారెడ్డి**

**నల్గొండ టౌన్ నవంబర్ 28, ప్రభాతవార్త:** దోపిడీకి ప్రతిరూపమైన కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ విధానాలను రద్దుచేసి కాంట్రాక్ట్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు నల్గొండ జిల్లా మహాసభ దొడ్డి కొమురయ్య భవన్లో జరిగింది. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ.. నల్గొండ జిల్లా నుండి 600 గ్రామాలకు రక్షిత మంచినీరు అందిస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల కష్టాలను చూసే పరిస్థితిలో ఈ ప్రభుత్వాలు లేవని ఆరోపించారు గత ఐదు నెలలుగా వేతనాలు ఇవ్వకుంటే కార్మికులు ఎలా జీవిస్తారని ప్రశ్నించారు. కాంట్రాక్టర్ల దోపిడి అంతులేకుండా పోయిందని కష్టపడే కార్మికుల పరిస్థితిని చూడకుండా అధికారుల రాజకీయ నాయకుల మెప్పుకోసం కాంట్రాక్టర్లు వ్యవహరిస్తున్నారని కార్మికుల సంక్షేమాన్ని విస్మరిస్తున్నారని ఆరోపించారు. కష్టం చేసి వేతనం కోసం ప్రభుత్వ కార్యాలయాల ముందు ధర్నాలు ఆందోళనలు చేసే తప్ప వేతనాలు ఇచ్చే పరిస్థితి లేదని అన్నారు ప్రభుత్వం కాంట్రాక్టు విధానాన్ని రద్దుచేసి కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులందరికీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ. 26,000 వేలు నిర్ణయించాలని నెల నెల



పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా క్రమం తప్పకుండా చెల్లించి కార్మికుల ఖాతాలో జమ చేయాలని ప్రతి నెల 5వ తేదీ లోపు కార్మికుల ఖాతాలలో వేతనాలు పడేవిధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు కార్మికుల పట్ల పక్షపాత వైఖరితో అవలంబిస్తున్నాయని వేతనాలు పెంచని ఎడల జనవరి నుండి ఆందోళన ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం జిల్లా నూతన కమిటీని 23 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది గౌరవాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి, అధ్యక్షులు జంజరాల శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ దండెంపల్లి సత్తయ్య, ప్రధాన కార్యదర్శి కుడతాల సైదులు, కోశాధికారి ఉయ్యాల మురళి, ప్రచార కార్యదర్శి అంకిరెడ్డి ఉపేందర్, ఉపాధ్యక్షులు నేలపట్ల అశోక్, కావాలి ఆంజనేయులు, భోగిరి కిరణ్ ,గుర్రం వెంకటేశం, సహాయ కార్యదర్శులు వడ్లకొండ శంకర్, భీమ గాని సత్య నారాయణ, జాజల రవి, మరో 15 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.

# ఎన్నికల నిర్వహణలో అధికారుల పాత్ర చాలా కీలకం

**యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు**



**భూదాన్ పోచంపల్లి, నవంబర్ 28, ప్రభాత వార్త:** ఎన్నికల నిర్వహణలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న అధికారుల పాత్ర చాలా కీలకమైనదని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు, శుక్రవారం మున్సిపల్ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ప్రొసీడింగ్ అధికారుల శిక్షణ తరగతులలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ.... ప్రొసీడింగ్, ఓ పి ఓ అధికారులుగా ఉపాధ్యాయులను నియమించడానికి గల కారణం అందరూ చాలా నిబద్ధత, క్రమశిక్షణ తో పనిచేస్తారని అందువలన ఉపాధ్యాయులు ఇప్పటివరకు చాలా ఎన్నికల విధులు నిర్వహించి విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందన్నారు, ఈ శిక్షణ తరగతులు హాజరైన అందరూ పోలింగ్ బాక్స్ ఓపెన్ చేయడం, సిల్ వేయడం బాగా ప్రాక్టీస్ చేయాలన్నారు, పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రంలో కూడా చెక్ చేసుకోవాలని ఎన్నికల విధుల కోసం వెళ్లిన సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు వెళ్లిన తర్వాత సిబ్బంది అందరూ కూడా అక్కడే ఉండాలని చుట్టుపక్కల ఉన్నవాళ్లు ఇండ్లకు వెళ్ళొద్దని సూచించారు, అధికారులు అందరూ అలర్ట్ గా ఉండాలి ఎందుకంటే ఇక్కడ చాలా ఓటర్లు సర్పంచ్, వార్డు మెంబర్లకి రెండు ఓట్లు వేయాల్సి ఉంటుందని వచ్చిన వారు రెండు ఓట్లు వేసేలా చూడాలని తెలియజేశారు.

# బిఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యం అని నమ్ముతున్న ప్రజలు

**స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ను మట్టి కరిపించనున్నారు**

**నార్కెట్పల్లి ప్రభాతవార్త నవంబర్ 28** 6 గ్యారంటీల పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలకు విసుగు చెందిన ప్రజలు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ఆ పార్టీని మట్టి కరిపించడానికి సిద్ధమవుతున్నారని, నిజమైన అభివృద్ధి కేసీఆర్ సారధ్యంలోని బిఆర్ఎస్ పార్టీతోటే సాధ్యమైందని పూర్తి విశ్వాసం వ్యక్తం చేస్తున్నారని నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని బ్రాహ్మణ వెల్లంల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుర్రి రాములు, బుర్రి మల్లేష్,చిరుమర్తి శంకర్, చిరుమర్తి వేణు, చిరుమర్తి స్వామి,పలువురు కాంగ్రెస్ నాయకులు ఆయన సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఆయన పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార పార్టీకి చెందిన నాయకులే కాంగ్రెస్ పార్టీ



పాలనపై అసంతృప్తిగా ఉండి ప్రజల అభివృద్ధి నీ కాంక్షిస్తూ బీఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నారని,ఇదే అధికార పార్టీ వైఫల్యానికి గుర్తు అని ఆయన అన్నారు.గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ అందించిన సంక్షేమ పథకాలు, గ్రామంలో జరిగిన అభివృద్ధిని పోల్చుతూ, అమలు కానీ హామీలు ఇచ్చి ప్రజలను చేసిన మోసాలకు విసుగు చెందే ఇప్పుడు వారు కాంగ్రెస్ ను వీడి బీఆర్ఎస్ లో చేరుతున్నారని ఆయన అన్నారు.కే సీ ఆర్ సారథ్యంలోనే నిజమైన అభివృద్ధి సాధ్యమని, పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# ఎమ్మెల్యే వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక

**కట్టంగూర్, నవంబర్ 28, ప్రభాతవార్త,** కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై శుక్రవారం కట్టంగూర్ మండలంలోని నల్లకుంటబోళ్ళు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం



మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో పొన్నబోయి న నరేశ్, యాదయ్య, ఉపేందర్ రఘుపతి, ప్రశాంత్, వెంకన్న, అంజయ్య, లింగయ్య, జానయ్య, సందీప్, కృష్ణయ్య, శివ తదితరు లు పార్టీలో చేరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపునకై అహర్ని శలు కృషి చేస్తామని వారు తెలిపారు.

# ఎన్నికల శిక్షణ కార్యక్రమాలకు డుమ్మాలు కొడితే సస్పెండ్ చేస్తాం

**జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:** యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా నిర్వహిస్తున్న ఎన్నికల శిక్షణ కార్యక్రమాలకు హాజరుకాని ప్రిసైడింగ్ , ఇతర పోలింగ్ అధికారులు తప్పనిసరిగా 24 గంటల లోపు సంబంధిత అధికారులకు రిపోర్ట్ చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశించారు. నిర్ణీత గడువులోగా హాజరు కాకపోతే, క్రమశిక్షణ చర్యలు చేపట్టి షోకాజ్ నోటీసులు జారీ చేయడం, అవసరమైతే సస్పెన్షన్కు కూడా వెనుకాడబోమని కలెక్టర్ హెచ్చరించారు.గ్రామపంచాయతీ ఎన్నికలను సజావుగా, నిర్బాధంగా నిర్వహించేందుకు పోలింగ్ అధికారులకు , అదనపు పోలింగ్ అధికారులకు శిక్షణ కార్య క్రమాలు విస్తృతంగా నిర్వహించి నప్పటికీ, విధులు కేటాయించ బడిన అధి కారులు శిక్షణలో పాల్గొనక పోవడం తీవ్రమైన విఘాతం కలిగి స్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికల నిర్వ హణలో బాధ్యతారహితంగా వ్యవహరించే అధికారులు ఎట్టి పరిస్థితులలోనూ ఉపేక్షించే ప్రసక్తే లేదని కలెక్టర్ హెచ్చరించారు



## నేరాలు-దారుణాలు

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**భువనగిరి రూరల్ నవంబర్ 28 ప్రభాతవార్త:**



రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కుమ్మరిగూడెం స్టేజి వద్ద శుక్రవారం చోటు చేసుకుంది. రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం కుమ్మరిగూడెం గ్రామానికి చెందిన దొమ్మట లక్ష్మయ్య(70) తెల్లవారు జామున తన వ్యవసాయ బావి వద్దకు నడిచి వెళ్తుండగా యాదగిరి గుట్ట డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు హైదరాబాద్ కు వెళ్తూ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంతో అతి వేగంగా వెనుక నుండి ఢీకొట్టడంతో ఎగిరిపడి తీవ్ర గాయాలు కాగా స్థానికుల సమాచారంతో108 ద్వారా భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు.పరీక్షించిన వైద్యులు అప్పటికే మరణించినట్లు నిర్ధారించడంతో మృతుని కుమారుడు దొమ్మట వెంకటేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# అక్రమ మద్యం పట్టివేత

**వలిగొండ నవంబర్ 28 ప్రభాతవార్త :**

అక్రమంగా నిర్వహించి విక్రయి స్తున్న మద్యాన్ని శుక్రవారం భువనగిరి ఎస్ఓటి పోలీసులు దాడులు నిర్వహించి పట్టుకున్నారు. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ ఎదురుగా ఉన్న దమయంతి కిరాణా షాపులో మద్యం విక్ర యిస్తుండగా పక్కా సమాచారం మేరకు దాడులు నిర్వహించి పట్టుకొని యజమాని బంధారపు లింగస్వామి ని అదుపులోకి తీసుకొని, మద్యాన్ని సీజ్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్లో అప్పచెప్పారు. ఎస్సై యుగంధర్ గౌడ్ మధ్య విక్రయిస్తున్న బంధారపు లింగస్వామి పై 358/2025 గ్/34(తి) అబ్కారి శాఖ సెక్షన్ల క్రింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా అక్రమమద్యాన్ని అమ్మిన, తరలించిన పట్టుకొని శిక్షించడం జరుగుతుందని హెచ్చరించారు.

**IN THE COURT OF THE HON'BLE PRL. SENIOR CIVIL JUDGE, MEDCHAL MALKAJIGIRI DISTRICT AT :: MALKAJIGIRI / KUSAIGUDA**
**O.S. No.871 of 2025**

Between
1) **Katipally Mamatha** W/o. Late Katipally Srikanth Reddy, Aged about 36 years, Occ: House Wife, H.No.3-9-92, Sharadha Nagar Opp: D.C.C Bank, Ramanthapur, Hyderabad, Telangana - 500013. M.No.9030410899
2) **Master Katipally Rushanth Reddy** S/o. Late Katipally Srikanth Reddy, Aged about 9 years, Occu: Student, H.No. 3-9-92, Sharadha Nagar Opp: D.C.C Bank, Ramanthapur, Hyderabad, Telangana - 500013.
(Rep. through his natural mother & guardian i.e., plaintiff No.1)
3) **Kumari Katipally Gowri Tanmayi** D/o. Late Katipally Srikanth Reddy, Aged about 13 years, Occu: Student H.No. 3-9-92,Sharadha Nagar Opp: D.C.C Bank, Ramanthapur, Hyderabad, Telangana - 500013.
(Rep. through her natural mother & guardian i.e., plaintiff No.1) **...Plaintiffs**

AND

1) **The Tahsildhar,** Uppal Mandal, Medchal Malkajigiri dist., Telangana-500039.
2) **The Tahsildhar,** Bibinagar, Bibinagar Mandal, Yadhadri Bhongiri District. Telangana State - 5018126,
3) **All Concerned** **...Defendants**

To
**All CONCERNED**

**PUBLIC NOTICE**

The above named plaintiff has filed OS No.871 of 2025 on the file of HON'BLE PRL. SENIOR CIVIL JUDGE, MEDCHAL MALKAJIGIRI DIST, AT MALKAJIGIRI/ KUSAIGUDA to declare the plaintiff as sole Legal Heir & successor to the estate of Late Katipally Srikanth Reddy, S/o. K. Anji Reddy, who died on 18-08-2025. The Hon'ble Court has directed to take out public notice through publication to all concerned, inviting objections/claims if any, on the subject matter and the matter is posted on **30/12/2025.**
Therefore please take notice accordingly and if any person is aggrieved or has any objection/claim on the subject matter, may appear before the Hon'ble Court either in person or through a counsel at **10.30 am., on 30/12/2025,** failing which the matter will be decided in accordance with law.

**SCHEDULE OF PROPERTY**

All that plot bearing No.874, in Survey N0.162, admeasuring 267.00 square yards or 223.21 square meters, situated within the approved lay out of the "MANORUPA MEADOWS PVT. LTD" Nemaragomula Village, Bibinagar Mandal, Yadadri Bongir District, Telangana, and bounded by:- NORTH: Plot No.873, SOUTH: Plot No.875, EAST: 30' Wide Road, WEST: Plot No.857.

*(BY ORDER OF THE HON'BLE COURT)*

**Sd/- K. NARSI REDDY**
**N.V. RATHNAM**
**Advocates**
**Off:** H.No.16-113/2, Alwal, Medchal Malkajigiri Dist-15, **Mob: 9666854794.**

# అనుకున్న లక్ష్యాన్ని సాధించాలి

నడిగూడెం, నవంబర్ 28, ప్రభాతవార్త:

అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు విద్యార్థులు నిరంతర సాధన చేయాలని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ డిసిఒ సిహెచ్. పద్మ అన్నారు. శుక్రవారం నడిగూడెం సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. గురుకుల విద్యకు ఎంతో ప్రాధాన్యత సంతరించుకుందని, గురుకులాల్లో సీట్లు సాధించటం తమ అదృష్టంగా భావించాలన్నారు. గురుకుల విద్యను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ స్థాయిలోనే ఒక లక్ష్యాన్ని ఎంచుకొని సాధనకు కృషి చేయాలన్నారు. ఈ విషయంలో ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల సహకారాన్ని తీసుకోవాలన్నారు. గురుకుల పాఠశాలలో చదువుకుంటున్న



విద్యార్థులకు ప్రభుత్వము అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తుందన్నారు. గురుకులాల్లో చదువుకున్న విద్యార్థులు ఎంతోమంది ఉన్నత స్థాయికి ఎదిగిన విషయాన్ని గుర్తు చేశారు. వారిని ఆదర్శంగా తీసుకొని ప్రస్తుతం చదువుకుంటున్న విద్యార్థులు ముందుకు సాగాలన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పెట్టుకున్న ఆశయాలను నెరవేర్చేందుకు ప్రతి విద్యార్థి కష్టపడి చదివి వారు పెట్టుకున్న ఆశలను నెరవేర్చాలన్నారు. వార్షిక పరీక్షల్లో నూరుశాతం ఫలితాలను సాధించాలన్నారు. పదవ తరగతి, ఇంటర్ విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నట్లు అదేవిధంగా పలు రకాల టెస్టులను నిర్వహించి వార్షిక పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. గురుకుల విద్యాలయాలు పేద విద్యార్థులకు ఒక వరం అన్నారు. మెరుగైన ఫలితాల సాధనకు విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపాలన్నారు. ఆత్మవిశ్వాసంతో చదువుకోవాలని తద్వారా అనుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు. ఇంటర్మీడియట్, పదవ తరగతి వార్షిక పరీక్షల షెడ్యూల్ కూడా ప్రకటించినందున ఇక విద్యార్థులు పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. సమయాన్ని వృధా చేయకుండా చదువుపై దృష్టి సారించాలన్నారు. గత విద్యా సంవత్సరం నూరు శాతం ఫలితాలు సాధించిన విధంగానే ఈ సంవత్సరం కూడా 100 ఫలితాలు సాధించాలన్నారు. ప్రణాళికాబద్ధంగా చదువుకొని అధికమార్కులను సాధించాలన్నారు. ఈ

## బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి పూలే

కోదాడ, నవంబర్ 28, ప్రభాతవార్త:



మహాత్మా జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి ని శుక్రవారం పట్టణంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. గుండెపంగు రమేష్ ఆధ్వర్యంలో హుజూర్నగర్ రోడ్డులోని అమ్మ మెడికల్ ఏజెన్సీ వద్ద పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. విద్యే నవ నాగరికతకు పునాది అని ఆయన చేసిన బోధన నేటి తరానికి ఆదర్శప్రాయమన్నారు. సమాజం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన ఆ మహాత్ముడి ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంధం పాండు, కాంపాటి. శ్రీను, పంది తిరుపతయ్య, గంధ రంగయ్య, కత్తి సైదులు, బాజన్, కాంపాటి పుల్లయ్య, పిడమర్తి గాంధీ, పాలడుగు సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడ ల్లో గెలుపు ఓటములు సహజం..

.... కోదాడ, నవంబర్ 28, ప్రభాతవార్త :

క్రీడల్లో ఓటమి చెందిన క్రీడాకారులు ఓటమికి కుంగి పోకుండా తిరిగి సాధన చేసి విజేతలు గా నిలవాలని శాసన సభ్యురాలు పద్మావతి ఉత్తమ్ అన్నారు. శుక్రవారం సిసిఆర్ విద్యానిలయంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న 19వ సిఎస్ఏ జాతీయ స్థాయి క్రీడా పోటీల ముగింపు కార్యక్రమంలో విజేతలకు బహుమతులు అందజేసి మాట్లాడారు. జాతీయ స్థాయి క్రీడలు నిర్వహించి సీసీ ఆర్ విద్యా నిలయం కోదాడ కు జాతీయ స్థాయి లో వన్నె తెచ్చిందని కొనియాడారు. సిసిఆర్ విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో జాతీయస్థాయిలో రాణించడం అభినందనీయ మన్నారు. క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని, క్రీడా స్ఫూర్తి ని కలిగి ఉండడమే ప్రదానం అన్నారు. వివిధ రాష్ట్రాల నుండి వందలాది మంది విద్యార్థులు స్పోర్ట్స్ మీట్ లో పాల్గొనడం అభినందనీయం అన్నారు. కాగా తమిళం మాట్లాడి తమిళ నాడు రాష్టం క్రీడాకారులను ఉత్తేజ పరిచారు. క్రీడా కారులకు తన వంతు సహకారం అందిస్థాన న్నారు. విద్యా సంస్థలు విలువల తో కూడిన విద్యను అందించడం తో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. క్రీడలతో విలువలు, క్రమ శిక్షణ అలవడు తాయ న్నారు. పాఠశాల యాజ మాన్యం ఎమ్మెల్యేను ఘనంగా సన్మానిం చారు. గత నాలుగు రోజులుగా జరిగిన జాతీయ స్థాయి క్రీడలకు తమిళ నాడు, కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుండి 29పాం॰శాల ల నుండి 1450మంది కబడ్డి,వాలీబాల్, హ్యాండ్ బాల్, త్రో బాల్, బాస్కెట్ బాల్, స్పోర్ట్స్ ఈవెంట్స్ లో ప్రాతినిధ్యం వహించారు. ప్రోవిన్షి యల్ సుపీరియర్ ఉడుముల శౌరీలు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అసిస్టెంట్ సుపీరియర్ జనరల్ సిస్టర్ ఆల్ఫోన్సా, సిస్టర్ నక్షత్రం, సిస్టర్ శాంతా మేరీ, సిస్టర్ ఇరుదయం జూలియట్, సిస్టర్ విజయ ఫాదర్ ఫజో సాఫ్ రెడ్డి పాఠశాల హెచ్ఎం సిస్టర్ అన్ జ్యోతి, పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, ఎంఈఓ సలీం షరీఫ్,బాల్ రెడ్డి, సుందరి వెంకటేశ్వర్లు, లామ్ దేవరాజ్ పాల్గొన్నారు.

## వరి కొయ్య కాలును, గడ్డిని కాల్చవద్దు జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి



మునగాల ,నవంబర్ 28, ప్రభాతవార్త :

వరి కోయ కాలును ,గడ్డిని కాల్చవద్దని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి అన్నారు. మునగాల మండలం లో వరి కోయ కాలును, గడ్డిని కాలుస్తున్న రైతుల పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు వరికి కొయ్యకలు, గడ్డి కాల్చడం వల్ల జరిగిన నష్టాలను, అలాగే వాటిని లాభదాయకంగా ఉపయోగించుకునే పద్ధతుల గురించి రైతులకు తగు సూచనలు చేశారు.మన రైతు అన్నదాతలు పంట కోసిన తర్వాత పొలాల్లో మిగిలిన వరి గడ్డిని త్వరగా తొలగించుకోవడానికి తగలబెట్టడం సాధారణంగా కనిపించే వ్యవహారం. కానీ ఈ పద్ధతి వల్ల నేలకి, పంటకి, మన ఆరోగ్యానికి ఎంతో భారీ నష్టం జరుగుతుందని తెలిపారు . శాస్త్రీయంగా చూస్తే, గడ్డి దహనం చేసే నష్టాలు ప్రయోజనాల కంటే చాలా ఎక్కువ గా ఉన్నాయన్నారు. నేలలోని జీవాలను నాశనం చేసే మంటలు వరి గడ్డి తగలబెట్టి నప్పుడు ఉష్ణోగ్రత 300-700 ది వరకు పెరుగుతుంది. ఈ తీవ్ర వేడి వలన నేలలో సహజంగా ఉన్ననత్రజని కలిపే సూక్ష్మజీవులు నేలకు పుష్టి తెచ్చే బ్యాక్టీరియా కార్బన్ నిల్వ చేసే జీవాలు అన్నీ నాశనం అవుతాయన్నారు. పంట పెరుగుదల కి ప్రధాన ఆధారం ఇవి నశిస్తే నేల బలహీనమై, పండించే శక్తి తగ్గిపోతుందన్నారు. ప్రతి రైతు గమనించి పంట వరి కోయలను తగలబెట్టవద్దన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి.రాజు వ్యవసాయ విస్తరణ అధికారులు నాగు, రమ్య తేజ, భవాని, మహిత రైతులు వెంకట్ రెడ్డి, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బెల్టు షాపు నిర్వాహకులను తహసిల్దార్ ముందు బెండ్ అవర్

మునగాల, నవంబర్ 28, ప్రభాతవార్త :



గ్రామాల్లో బెల్ట్ షాప్ నిర్వాణ కొనసాగిస్తున్న నిర్వాహకులను తాసిల్దార్ ముందు బెండ్ అవర్ చేసినట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కేసులై ఉన్నటువంటి తొమ్మిది మందిని ఎలక్షన్ల దృష్ట్యా తాసిల్దార్ సరిత ముందు బెండవర్ చేసి సంవత్సరానికి రెండు లక్షల జరిమానా విధించినట్లు ఆయన తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రశాంతంగా నిర్వహించుకునే విధంగా ప్రజలు సహకరించాలన్నారు. మద్యాన్ని పంపిణీ బెల్ట్ షాపుల నిర్వహణ చేయవద్దన్నారు. ఎన్నిక నియమ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవు అన్నారు.

## కోదాడ




## నోడల్ అధికారుల నియామకం

నడిగూడెం, నవంబర్ 28, ప్రభాతవార్త

:పంచాయతీ ఎన్నికల పర్యవేక్షణకు, పకడ్బందీగా ఎన్నికల నిర్వహణకు గాను జిల్లాలో 15 అంశాలకు సంబంధించి నోడల్ అధికారులను నియమించారు. భద్రత, వ్యక్తిగత సంక్షేమం, సంక్షేమం, నివేదికల సమర్పణ, హెల్ప్ లైన్ ఫిర్యాదులు, మీడియా కమ్యూనికేషన్, బ్యాలెట్ పేపర్లు, పరిశీలకులు, వ్యయ పర్యవేక్షణ, ఎం సీసీ, వ్యయ ఖాతాలు, సామాగ్రి నిర్వహణ, శిక్షణ, రవాణా, బ్యాలెట్ బాక్సులు, మానవ శక్తి నిర్వహణకు సంబంధించి నోడల్ అధికారులను నియమించారు. ఎన్నికల సిబ్బందిని నియమించి శిక్షణ కూడా ఇచ్చారు. ఆర్వోలు, ఏ ఆర్ ఓ లకు శిక్షణ ఇచ్చి ఎన్నికల సిద్ధం చేశారు. జిల్లా స్థాయి అధికారులను నోడల్ అధికారులుగా నియమించారు.

## పాఠశాలలకు నిధులు విడుదల

నడిగూడెం, నవంబర్ 28, ప్రభాతవార్త :

జిల్లాలోని ప్రీ ప్రైమరీ పాఠశాలల్లో చదువుతున్న చిన్నారుల కోసం బోధన సామాగ్రి కొనుగోలు, తరగతి గదులు అలంకరణ, లర్నింగ్ మెటీరియల్, మల్టీమీడియా కిట్లు, శానిటేషన్ తదితర అవసరాల నిమిత్తం ప్రభుత్వ ము నిధులు మంజూరు చేసింది. ఒక్కొక్క ప్రీ ప్రైమరీ పాఠశాలకు రూ. 1.70 లక్షలు నిధులు మంజూరు చేశారు. జిల్లాలో 43 ప్రైమరీ పాఠశాలలకు ఈ నిధులు మంజూరయ్యాయి. 30 ప్రీ ప్రైమరీ పాఠశాలలు ఉండగా మరో 10 పీఎం శ్రీ పాఠశాలలను ఎంపిక చేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొత్త ప్రీ ప్రైమరీ పాఠశాలల్లో విద్యార్థులకు ఆకర్షనీయమైన శ్రద్ధ పెంచేలా విద్యావాతావరణము అవసరమని ఈ నిధులను విడుదల చేశారు. చిన్నారులకు ఆటపాటలతో చిత్రాలతో రైమింగ్ లెర్నింగ్ కిట్లతో నేర్పే ప్లే విధానం మరింత బలోపేతం కానుంది. ప్రీ ప్రైమరీ పాఠశాలల్లో చేరాలంటే విద్యార్థులు నాలుగు సంవత్సరాలు నిండి ఉండాలి. అంగన్వాడి కేంద్రంలో ఉన్న పిల్లలను ప్రీ ప్రైమరీకి పంపిస్తారు. అహల్లాదకరమైన వాతావరణంలో బోధన చేసి చిన్నారులకు విద్య పట్ల ఆసక్తిని పెంపొందిస్తారు.

## నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన డి.ఎస్.పి..

. కోదాడ, నవంబర్ 28, ప్రభాతవార్త



: స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో భాగంగా రెండవ విడత ఎన్నికలు జరగనున్న కోదాడ మండల పరిధిలోని నామినేషన్ కేంద్రాలను కోదాడ డిఎస్పి శ్రీనివాసరెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ నెల 30వ తేదీ నుండి నామినేషన్ల ప్రారంభం కానున్న నేపథ్యంలో మండల పరిధిలోని గుడిబండ, కాపుగల్లు గ్రామపంచాయతీ కార్యాలయాలను ఆయన పరిశీలించారు. నామినేషన్లను దాఖలు చేయడానికి కావలసిన ఏర్పాట్లను నిబంధనల మేరకు చేయాలని అధికారులను ఆదేశించారు. నామినేషన్ లు దాఖలు పూర్తయ్యేంతవరకు సంబంధిత గ్రామాల ప్రజలు సంయమనం పాటిస్తూ ప్రక్రియ సక్రమంగా పూర్తయ్యేందుకు సహకరించాలని కోరారు. డీఎస్పీ వెంట రూరల్ సీఐ, ఎస్ఐ,ఎంపీడీవో, ఎంపీవోలు పాల్గొన్నారు.

## కొత్త బ్యాంకు అకౌంట్ తెరవాలి

నడిగూడెం, నవంబర్ 28, ప్రభాతవార్త :

గ్రామపంచాయతీ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థి తప్పనిసరిగా కొత్త బ్యాంకు ఖాతా తెరవాలని ఎంపీడీవో మల్సూర్ నాయక్ తెలిపారు. కొత్త బ్యాంకు కరెంటు ఖాతా లేదా పోస్ట్ ఆఫీస్ నుంచి కొత్తగా తీసిన ఖాతా తప్పనిసరిగా సమర్పించాలన్నారు. నామినేషన్ వేసే అభ్యర్థులు డిపాజిట్ చెల్లించాలన్నారు. సర్పంచి పదవికి నామినేషన్ వేసే జనరల్ అభ్యర్థులు 2000 రూపాయలు, వార్డు సభ్యుడికి నామినేషన్ వేసే అభ్యర్థులు 1000 రూపాయలు డిపాజిట్ చెల్లించాలన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ లు సర్పంచ్ కి పోటీ చేస్తే వెయ్యి రూపాయలు, వార్డు సభ్యుడికి పోటీ చేస్తే 500 రూపాయలు డిపాజిట్ చెల్లించాలి. సర్పంచ్ పదవికి ఎన్నికల ప్రచారం నిర్వహించే అభ్యర్థులు 1,50,000 వరకు మాత్రమే ఖర్చు చేయాలని వార్డు సభ్యుడిగా ప్రచారం నిర్వహించే అభ్యర్థి 30 వేల రూపాయలు మాత్రమే ఖర్చు చేయాలని ఎన్నికల సంఘం ఆదేశించిందన్నారు. ఇది ఎన్నికల వేయ గరిష్ట పరిమితి అన్నారు.

# రేపటినుండి నామినేషన్ల స్వీకరణ

**త్రిపురారం, నవంబర్ 28. ప్రభాతవార్త:.**

గ్రామపంచాయతీ 2వ సాధారణ ఎన్నికలు 2025 నిర్వహణలో భాగంగా ఎన్నికల కమిషన్ విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం మండలంలో రెండో విడతగా నిర్వహించే ఎన్నికల దరఖాస్తుల స్వీకరణ ఈనెల 30 నుండి వచ్చే నెల రెండు వరకు మండలంలోని తొమ్మిది నామినేషన్ స్వీకరణ కేంద్రాల ద్వారా స్వీకరించనున్నట్లు ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి తెలిపారు. శుక్రవారం ఆమె స్థానికంగా మాట్లాడుతూ మండలంలోని 32 గ్రామపంచాయతీలలో 270 వార్డులతో పాటు నిర్వహించే ఈ ఎన్నికలకు ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు పోటీ చేసే అభ్యర్థులు కమిషన్ మార్గదర్శకాలను పాటించాలన్నారు. జనరల్ కేటగిరీ సర్పంచ్ అభ్యర్థులు 2000, వార్డు సభ్యులు 500 రూపాయలు, ఎస్సీ ఎస్టీ బీసీ రిజర్వేషన్ కేటగిరి సర్పంచు అభ్యర్థులు 1000 రూపాయలు, వార్డు సభ్యులు 250 రూపాయలు నామినేషన్ ధరావత్ చెల్లించాలన్నారు. రిజర్వేషన్ కేటగిరి అభ్యర్థులు విధిగా తమ కుల ధృవీకరణ పత్రంతో పాటు ఎలాంటి లావాదేవీలు జరపని నూతన బ్యాంక్/ పోస్టల్ ఎకౌంటు, ఓటర్ కార్డు ఆధార్ కార్డు నాలుగు పాస్ ఫోటోలు, ఇంటి పన్ను రసీదు, నో డ్యూ స్ సర్టిఫికెట్ తో పాటు నిర్ధారిత నమూనాలో పేర్కొన్న అంశాలను నామినేషన్ పత్రాల్లో పూరించి ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 గంటలలోగా నామినేషన్లు సమర్పించాలన్నారు

## పంచాయతీ ఎన్నికల్లో సిపిఎం బలపర్చిన అభ్యర్థులను గెలిపించండి

**హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 28:**

గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడే సిపిఎం బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చినపాక లక్ష్మీనారాయణ ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం హాలియాలోని సుందరయ్య భవన్ లో పెద్దవూర,తిరుమలగిరి సాగర్ పార్టీ మండల కమిటీల సంయుక్త సమావేశం ఎస్ కె బషీర్, వి పుల్లయ్యల అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ నిజాయితీతో పనిచేసే సిపిఎం బలపరిచిన అభ్యర్థులను ఎన్నికల్లో గెలిపించాలని ప్రజలకు



పిలుపునిచ్చారు. డబ్బులు,మద్యం కులం, మతం, ప్రాంతం వివిధ ప్రలోభాలతో వచ్చే అభ్యర్థులను చిత్తుగా ఓడించాలని కోరారు. ఇప్పటికీ గ్రామాల్లో పారిశుద్ధం, మంచినీళ్లు, మురికి కాలువలు సౌకర్యాలు లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని వీటికి పరిష్కారం కావాలంటే సిపిఎం బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను మాట్లాడుతూ సిపిఎం బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే కేరళ తరహా పంచాయతీ పాలన అందించడానికి ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ గ్రామాలను అభివృద్ధి పథంలో నడపడానికి ముందుంటామని అన్నారు. వివిధ రాజకీయ పార్టీలు అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజలను మోసం చేస్తున్నాయని కాబట్టి ప్రజలు విజ్ఞతతో ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం, పెద్దవూర మండల కార్యదర్శి దుబ్బ రామచంద్రయ్య, తిరుమలగిరి సాగర్ మండల కార్యదర్శి జటావత్ రవి నాయక్, ఇరు మండలాల నాయకులు కత్తి శ్రీనివాస్ రెడ్డి, దంతాల నాగార్జున, జగదీష్, చాంద్ పాషా, బుర్రి సైదులు, దోరేపల్లి మల్లయ్య, పొదిల వెంకన్న, లచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక మాధ్యమాల్లో రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవు

**గుర్రంపోడు, ప్రభాతవార్త, నవంబర్ 28 :**

స్థానిక సంస్థలస్థానిక సంస్థల ఎన్నికలపై సామాజిక మాధ్యమాల్లో రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని గుర్రంపోడు ఎస్ఐ పసుపులేటి మధు హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని పోచంపల్లి గ్రామంలో గ్రామ పోలీసు అధికారి మరియు గుర్రంపోడు ఎస్సై పసుపులేటి మధు పంచాయతీ ఎలక్షన్స్ ను ఉద్దేశించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే సోషల్ మీడియా ద్వారా సామాజిక మాధ్యమాల్లో విద్వేషపూరిత వ్యాఖ్యలు, రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇతరుల మనో భావాలను



దెబ్బతీసే విధంగా దుష్ప్రచారం చేసే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ఏదైనా పోస్టులు, వీడియోలు, ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.వాట్సాప్, ఫేస్బుక్, ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో ఇతరులకు హాని కలిగించవద్దన్నారు.ఏదైనా వర్గాన్ని కించపరిచేలా తెలియని సమాచారాన్ని పోస్ట్ చేయడం.. షేర్ చేయడం నేరంగా పరిగణించ బడుతుందని అన్నారు. ఏ గ్రూపులోనైే ఇలాంటి పోస్టులు షేర్ అయితే, ఆ గ్రూప్ అడ్మిన్ కూడా బాధ్యుడిగా పరిగణిస్తామని తెలిపారు. ఇలాంటి చర్యలను అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసి 24/7 పర్యవేక్షణ వుంటుందని తెలిపారు. అనుచిత పోస్ట్ లు ఫార్వర్డ్ చేసిన వారిపైన కేసులు నమోదు చేయబడతాయని పెర్కొన్నారు. అందువలన సామాజిక మాధ్యమాలను సమాజానికి మంచిని చేకూర్చే విధంగా మాత్రమే ఉపయోగించుకోవాలని, నిబంధనలను అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని గుర్రంపోడు డు ఎస్ఐ మధు హెచ్చరించారు.

# భారీగా పడిపోయిన ఉష్ణోగ్రతలు

**.. రాత్రిళ్లు మరింత పెరిగిన చలి తీవ్రత ..**

**ప్రజలు ఇళ్లకే పరిమితం,రోడ్లు నిర్మానుష్యం**

**నాగార్జునసాగర్ ప్రభాతవా ర్త నవంబర్ 28**

నాగార్జునసాగర్ హిల్కాలనీ,పైలన్ కాలనీలతో పాటు పరిసర గ్రామాలలో గత కొన్ని రోజులుగా చలి తీవ్రత భారీగా పెరిగింది.బుధవారం పట్టణంలో చలి కారణంగా పట్టణ ప్రజలు,ముఖ్యంగా వృద్ధులు,చిన్నపిల్లలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు,ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోవడంతో ఉదయం,సాయంత్రం వేళల్లో చలిగాలుల ప్రభావం అధికంగా ఉంటోంది.సూర్యుడు వచ్చినప్పటికీ,చలి తీవ్రత తగ్గకపోవడం వల్ల



ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడానికి సంకోచిస్తున్నారు. ఉదయం 9 గంటల వరకు కూడా రోడ్లపై జన సంచారం కనిపించడం లేదు,నిత్యావ సరాలు చలి నుంచి ఉపశమనం కోసం ప్రజలు స్వెటర్లు,దుప్పట్లు,మరియు వెచ్చని దుస్తులను ధరిస్తున్నారు.



ముఖ్యంగా వ్యవ సాయ కూలీలు,రోజువారీ పనులు చేసుకునే వారు చలి ప్రభావం వల్ల వేకువ జామున పనులకు వెళ్లడానికి కష్టపడుతున్నారు.పలుచోట్ల,ప్రజలు చలి మంటలు వేసుకొని ఉపశమనం పొందుతున్నారు. వాతావరణ మార్పుల దృష్ట్యా,వైద్యులు శ్వాసకోశ సంబంధిత సమస్యలు,జలుబు,దగ్గు వంటి అనారోగల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని,వెచ్చని ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని సూచిస్తున్నారు.




## వచ్చే నెల 7 వరకు దరఖాస్తు చేసుకోండి.

**త్రిపురారం, నవంబర్ 28. ప్రభాసవార్త:**

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడే ఓపెన్ టెన్త్, ఇంటర్ ప్రవేశాల కొరకు వ చ్చే నెల వరకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని చెన్నాయిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు / సమన్వయకర్త ఉమ్మడి సైదిరెడ్డి, సహాయ సమన్వయకర్త మాలోతు దశరథ నాయక్ లు కోరారు. శుక్రవారం వారు ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ వివిధ కారణాలతో బడి మధ్యలో మానేసిన వారి కొరకు సార్వత్రిక విద్య ద్వారా ప్రవేశాలు కల్పించి ఆయా కోర్సు లు పూర్తి చేసే అవకాశం ఉందన్నారు. ప్రవేశాల కొరకు అవసరమైన దృవ పత్రాలతో దరఖాస్తులు సమర్పించుకోవాలన్నారు. అదనపు సమాచారం కొరకు 9849573645,8555917912 నెంబర్లను సంప్రదించవచ్చ న్నారు.

## బుద్ధ వనములో విదేశీయుల సందడి





**నాగర్జునసాగర్: ప్రభాతవార్త నవంబర్ 28**

నాగార్జునసాగర్ లోని బుద్ధ వనంలో శుక్రవారం విదేశీయుల సందడి నెలకొంది. అంతర్జాతీయ పర్యాటక కేంద్రం నాగార్జునసాగర్ సందర్శనలో భాగంగా స్విట్జర్లాండ్, ఆస్ట్రేలియా, ఫ్రాన్సిస్ దేశాలకు చెందిన బౌద్ధ విదేశీయుల బృందం సాగర్లోని తెలంగాణ టూరిజం విజయ విహార్ గెస్ట్ హౌస్ లో బస చేశారు. సాగర్ సందర్శనలో భాగంగా బుద్ధవనాన్ని విదేశీయుల బృందం సందర్శించింది. దీనిలో భాగంగా మహా మహా స్తూపం అంతర్భాగంలోని ఆచార్య నాగార్జున విగ్రహం చుట్టూ పరిక్రమలు చేశారు. అనంతరం మహా స్తూపం లోని ధ్యాన మందిరంలో బుద్ధ జ్యోతులను ను వెలిగించి ధ్యానం చేశారు.శుక్రవారం నాగర్జున కొండ మ్యూజియానికి సెలవు కావడంతో శనివారం నాడు ఈ బృందం నాగార్జునకొండ మ్యూజియాన్ని సందర్శించనుంది. కాగా శుక్రవారం బుద్ధ వనాని థాయిలాండ్ దేశానికి చెందిన వాట్ థాయ్ బోధగయ బౌద్ధ విహారానికి చెందిన బౌద్ధ మత గురువులు బుద్ధ వనాన్ని సందర్శించారు. వీరికి బుద్ధవనం అధికారులు శాస న, రవిచంద్రలు బుద్ధవనం విశేషాలను తెలియచేసి బ్రోచర్లను అందజేశారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

**నిడమనూరు ప్రభాతవార్త నవంబర్28**



గ్రామపంచాయతీ ఎన్నికలవేళ అధికార కాంగ్రెస్ పార్టీలోకి వలసలు మొదలయ్యాయి తాజాగా నిడమనూరు మండలం నారమ్మ గూడెం గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకులు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండా శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో విపక్ష పార్టీలకు చెందిన సుమారు 100 మంది కార్యకర్తలు(30 కుటుంబాలు) శుక్రవారం నాగార్జునసాగర్ లోని కుందూరు జానారెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి పార్టీలో చేరిన కార్యకర్తలకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జానారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడుతుందని స్థానిక సంస్థల బలోపేతం కాంగ్రెస్ పార్టీకి సాధ్యమని ఆయన పేర్కొన్నారు. రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా విజయం సాధిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు ఎడవల్లి వల్లబ్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, మాజీ వైస్ ఎంపీపీ బైరెడ్డి వెంకటరెడ్డి, ఒంటెద్దు వెంకటరమణారెడ్డి, మందడి నర్సి రెడ్డి, మట్టా రెడ్డి, బైరెడ్డి నారాయణరెడ్డి, పెద్దిరెడ్డి వెంకటరెడ్డి, గడ్డం సీతారాం రెడ్డి మద్దిమడుగు అబ్రార్లతో పాటు పలువురు కుటుంబాలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో రెండవ రోజు 194 నామినేషన్లు దాఖలు



**తుర్కపల్లి ,నవంబర్ 28 ప్రభాతవా ర్త**

తుర్కపల్లి మండలంలోని 33 గ్రామపంచాయతీలో శుక్రవారం రెండవ రోజు 194 నామినేషన్లు దాఖలు అయినట్లు మండల ఎన్నికల అధికారి, అడిషనల్ డిఆర్డిఓ గుర్రం సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగంధ మల్ల సర్పంచ్ 1,వార్డ్ మెంబర్ 8,ఇందిరానగర్ వార్డ్ మెంబర్ 2,వీరారెడ్డిపల్లి వార్డ్ మెంబర్ 2,గొల్లగూడెం సర్పంచ్ 3,వార్డ్ మెంబర్ 3,మో తిరాం తండా సర్పంచ్ 3,వార్డ్ మెంబర్ 7,పల్లె పహాడ్ వార్డ్ మెంబర్ 1,రామోజీ నాయక్ తండ సర్పంచు 2 ,బద్దు తండ సర్పంచ్ 1 ,భిల్యా నాయక్ తండా సర్పంచ్ 1,వార్డ్ మెంబర్ 5,మల్కాపురం సర్పంచ్ 1,వార్డ్ మెంబర్ 6,కొండాపురం సర్పంచ్ 4 ,వార్డు మెంబర్ 12,తిరుమలపూర్ సర్పంచ్ 1,వార్డు మెంబర్ 4 ,వాసలమర్రి సర్పంచ్ 2,వార్డ్ మెంబర్ 4,గుజ్జుని కుంట వార్డ్ మెంబర్ 1,ఇబ్రహీంపూర్ సర్పంచ్ 1,వార్డు మెంబర్ 8,వేలుపల్లి సర్పంచ్ 1,వార్డ్ మెంబర్ 8,వెంకటాపూర్ సర్పంచ్ 2,బాబు నాయక్ తండ సర్పంచ్ 1,వార్డు మెంబర్ 3,చొక్లా తండా సర్పంచ్ 3,వార్డ్ మెంబర్ 10,పెద్దతండ వార్డ్ మెంబర్ 3,రుస్తాపూర్ సర్పంచ్ 5,వార్డ్ మెంబర్ 9,దయ్యం బండ తండా సర్పంచ్ 1,వార్డ్ మెంబర్ 2,జేటిరామ్ తండా సర్పంచ్ 3,వార్డు మెంబర్ 7,తుర్కపల్లి వార్డ్ మెంబర్ 1 , ముల్కపల్లి సర్పంచ్ 2, రామాపురం తండా సర్పంచ్ 2, వార్డ్ మెంబర్ 13, చిన్న లక్ష్మపురం సర్పంచ్ 2, వార్డ్ మెంబర్ 12, ధర్మారం సర్పంచ్ 1 ,వార్డ్ మెంబర్ 1 ,మాదాపూర్ సర్పంచ్ 2, వార్డు మెంబర్ 8 ,నాగయ్య పల్లి సర్పంచ్ 4, వార్డు మెంబర్ 5 నామినేషన్లు వచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లెంకల గీతారెడ్డి, ఎంపీ ఓ వెంకటేశ్వర్లు, స్టేజ్ వన్ రిటర్నింగ్ ఆఫీసర్స్ మనోహర్ బాబు ,సుజాత, మంజూష,సత్యం,నాగరాజు,అనంతరెడ్డి,రవీందర్,నాయక్, శ్రీనివాస్ ,బిక్కు, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లు శ్రీనివాస్ రెడ్డి, చౌహన్, మహేష్, విజయ్ కుమార్, రాజశేఖర్,శివరాజు, రవీందర్,మధుకర్,శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు

## బి జే పి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**మోటకొండూర్, నవంబర్ 28, ప్రభాత వార్త:**

మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలలో బి జే పి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షులు యెల్లల శ్రీధర్ రెడ్డి



అన్నారు.ఆయన శుక్రవారం మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికల సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ గ్రామాలలో సర్పంచులుగా వార్డు సభ్యులుగా పోటీ చేయాలని సూచించారు.బి జే పి జిల్లా కోశాధికారి బుజ్జ సోమనర్సయ్య అన్ని గ్రామ పంచాయతీల్లో అన్ని సర్పంచులు వార్డు నెంబర్లల్లో పోటీ చేయాలని తెలిపారు. మండలం లోని అన్ని గ్రామ పంచాయతీలు కాషాయజంట ఎగరవేయాలని సూచించారు, ప్రతి కార్యకర్త పార్టీ కోసం పార్టీలో పోటీ చేసిన అభ్యర్థుల కోసం అహర్నిశలు కష్టపడి అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి సోమనర్సయ్య, తుమ్మల మురళీధర్ రెడ్డి, బందారపు లింగ స్వామి, జిల్లా ఉపాధ్యక్షుడు పన్నాల చంద్రశేఖర్ రెడ్డి ,జిల్లా కౌన్సిల్ మెంబర్ తండా కృష్ణ, సీనియర్ నాయకులు పీసరి తిరుమలరెడ్డి ,జిల్లా కార్యవర్గ సభ్యులు చిర్ర రవీందర్ ,గాజుల బాలరాజు, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు అనంతుల పాండురంగారెడ్డి ,మండల ప్రధాన కార్యదర్శి మల్గ అశోక్ ,ఉపాధ్యక్షుడు గడ్డం రమేష్ ,కార్యదర్శులు సీస సత్యనారాయణ ,పేర బోయిన నరేష్ బీసీ మోర్చా మండల అధ్యక్షులు కట్ట మోజు మహేష్, మాజీ మండల పదాధికారులు ఆలేటి నాగరాజు, బాల్ద నరసింహులు, గాజుల ప్రవీణ్, శనిగరం ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు

## యుటిఎఫ్ జిల్లా కమిటీ విస్తృత సమావేశాలను జయప్రదం చేయండి



**గట్టుప్పల్ మర్రిగూడ/ప్రభాతవార్త 28 :**

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (గిలీగేగిని) నల్లగొండ జిల్లా కమిటీ విస్తృత సమావేశాలు ఈ నెల 30వ తేదీ ఉదయం 10 గంటలకు తిప్పర్తి మండల కేంద్రంలోని అమరజీవి కామ్రేడ్ గంట నర్సిరెడ్డి ప్రాంగణం (కె.ఎస్.ఎస్. ఫంక్షన్ హాల్) లో నిర్వహించనున్నట్లు గిలీగేగిని మర్రిగూడ మండల ప్రధాన కార్యదర్శి పున్న కృష్ణయ్య తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యా అభిమానులు అధిక సంఖ్యలో హాజరై సమావేశాలను విజయవంతం చేయాలని కోరారు.పోస్టర్ ఆవిష్కర ణజిల్లా విస్తృత సమావేశాల విజయవంతం కోసం రూపొందించిన పోస్టర్‌ను మర్రిగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు జి. హైమావతి గారితో కలిసి మండల ప్రధాన కార్యదర్శి పున్న కృష్ణయ్య ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 30న జరగనున్న జిల్లా కమిటీ విస్తృత సమావేశాలు ఉదయం 10 గంటలకు ఉపాధ్యాయుల మహా ప్రదర్శనతో ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. ఈ సమావేశాలకు మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావా రవి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. జంగయ్య ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు.విద్యారంగంలోని తాజా పరిణామాలు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై సమావేశాల్లో చర్చించనున్నట్లు తెలియజేశారు.ఉపాధ్యాయులు ఏకతాటిపై చేరి అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.పాల్గొన్నారు: రమాదేవి, శోభ, నాగేంద్రమ్మ, విజయలక్ష్మి, మృణాళిని, విద్యావతి, కృష్ణారెడ్డి, నాగేశ్వర్ రావు తదితర ఉపాధ్యాయులు.

## శివన్నగూడెం-సరంపేట ఎన్నికల నామినేషన్ కేంద్రాలకు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**గట్టుప్పల్/మర్రిగూడ, ప్రభాతవార్త :**

28 నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం మర్రిగూడ మండలంలోని శివన్నగూడెం, సరంపేట గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఎన్నికల నామినేషన్ కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించారు. రోజువారీగా ఎంతమంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేస్తున్నారో, ఎలాంటి సమస్యలు లేకుండా పారదర్శకంగా ప్రక్రియ కొనసాగుతున్నదో అధికారులను అడిగి తెలుసుకున్నారు.తరువాత కలెక్టర్ మర్రిగూడ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా గణిత ఉపాధ్యాయురాలిగా మారి విద్యార్థులకు పాఠాలు బోధించారు. పూర్తయిన సిలబస్‌పై విద్యార్థులను ప్రశ్నిస్తూ వారి అధ్యయన స్థాయిని పరిశీలించారు. అధ్యాపకుల బోధన విధానం, తరగతుల్లో నేర్పుతున్న విధానం గురించి కూడా విద్యార్థుల అభిప్రాయాలను తెలుసుకున్నారు.వసతి గృహంలో



విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా, వసతులు సక్రమంగా ఉన్నాయా అని ఆరాతీశారు. విద్యార్థి దశ నుంచే కష్టపడి చదివే అలవాటు పెంచుకోవాలని, పోటీ తత్వంతో ముందుకు సాగాలని కలెక్టర్ సూచించారు. అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్న ఈ వాతావరణాన్ని పూర్తిగా ఉపయోగించుకోవాలని చెప్పారు.సందర్శన సందర్భంగా ఒక విద్యార్థి జన్మదినాన్ని కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులకు మంచి నాణ్యమైన ఆహారం అందించాలని పాఠశాల సిబ్బందికి కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీదేవి, తహసిల్దార్ జక్కర్తి శ్రీనివాసులు, ఎంపీడీవో మునయ్య తదితర అధికారులు పాల్గొన్నారు.




## బస్టాండ్ సమీపంలో ఉన్న వైన్స్‌ను ఊరి చివరకు మార్చాలని ధర్నా..



**చండూరు,28నవంబర్,ప్రభాతవార్త:**

మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆదేశాలమేరకు చండూరులో ఇండ్లమధ్యలో ఉన్న వైన్స్‌లను తీసి,ఊరి చివరకు మార్చాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం కాలనీమహిళలు,యువకులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు.ఇండ్ల సమీపంలో వివిద పాఠశాలలు ఉండటంవల్ల విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అన్నారు.మద్యం సేవించినవారు విద్యార్థులు,మహిళలని చూడకుండా మూత్ర విసర్జన చేస్తున్నారని ఆవేధన వ్యక్తం చేశారు.ఈ ఇబ్బందుల విషయంపై ఎక్సైజ్ సిఐకి,మున్సిపల్ కమీషనర్‌కు వినతి పత్రాలద్వారా తెలియజేశామని,అయినా పట్టించుకునేవారు లేరని ఆవేధన చెందారు. దీంతో వైన్స్‌ను తొలగించాలని ధర్నా చేపట్టినట్లు వారు తెలిపారు.ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి,ఇండ్లమధ్యలో ఉన్న వైన్స్‌ను ఊరి చివరకు మార్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ ధర్నా కార్యక్రమంలో మహిళలు,యువకులు,తదితరులు పాల్గొన్నారు

## దామర భీమనపల్లి పాఠశాలకు 5 స్టార్ రేటింగ్



**గట్టుప్పల్/మర్రిగూడ ప్రభాతవార్త28**

మర్రిగూడ మండలంలోని దామెర భీమనపల్లి ప్రాథమిక పాఠశాల స్వచ్ఛ ఏవం హరిత్ విద్యాలయ రేటింగ్ (ళీబీజుళి)-202526లో 5 స్టార్ రేటింగ్ సాధించింది. ఈ విషయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉదావత్ లచ్చిరాం శుక్రవారం న్యూస్టుడేకి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని పాఠశాలల్లో స్వచ్ఛత, హరిత కార్యక్రమాలు, పర్యావరణ స్థిరత్వం అమలు స్థాయిని అంచనా వేయడానికి కేంద్ర విద్యా-అక్షరాస్యత శాఖ ళీబీజుళి కార్యక్రమాన్ని చేపట్టిందని చెప్పారు. నీటి లభ్యత, మరుగుదొడ్ల పరిశుభ్రత, చేతులు శుభ్రం చేసుకునే సౌకర్యాలు, మౌలిక వసతులు, అవగాహన కార్యక్రమాలు, మిషన్ లైఫ్-పర్యావరణ కార్యక్రమాలు వంటి ఆరు ప్రధాన రంగాల ఆధారంగా పాఠశాలలకు రేటింగ్ ఇస్తారని వివరించారు.ఈ అన్ని ప్రమాణాలలోనూ దామెర భీమనపల్లి ప్రాథమిక పాఠశాల అత్యుత్తమ ఫలితాలు సాధించడం గర్వకారణమని తెలిపారు. ఈ విజయానికి సహకరించిన పాఠశాల ఉపాధ్యాయులు, ఎకోక్లబ్ కమిటీ సభ్యులు, విద్యార్థులకు ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఆయన అభినందనలు తెలియజేశారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం బలపర్చిన అభ్యర్థులను గెలిపించండి

### సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

**నకిరేకల్ ప్రభాతవార్త నవంబర్ 28** నకిరేకల్ నర్రా రాఘవరెడ్డి భవనంలో నిర్వహించిన మండల కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజా సమస్యల పట్ల అవగాహన కలిగి నిత్యం ప్రజల కోసం ప్రజా పోరాటాలు నిర్వహిస్తున్న వారికి మద్దతుగా నిలుస్తూ, సిపిఎం బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని .సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి కోరారు . పదవులు ఉన్నా లేకపోయినా ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతున్న వారికి ప్రజలు మద్దతిచ్చి గెలిపించాలని అన్నారు. ధన బలము కన్నా ప్రజాబలమే ముఖ్యమని ప్రజా పక్షాన నిలబడే వారిని గెలిపించాలని ఆయన అన్నారు అభివృద్ధి సంక్షేమం కోరే ప్రజా ప్రతినిధులలో అభివృద్ధి ప్రజా సంక్షేమ కోసం పోరాడే వారు కమ్యూనిస్టు కార్యకర్తలను ఎన్నుకొని ఆ గ్రామ అభివృద్ధికి బాటలు వేయాలని ప్రజలను కోరారు ఎన్నికలలో ఓటర్లు ప్రలోభాలకు లొంగకుండా మంచి అభ్యర్థులను



ప్రజల కోసం పనిచేసే అభ్యర్థులను ఎన్నుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ..జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల ,మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్ టౌన్ కార్యదర్శి ఒంటెపాక వెంకటేశ్వర్లు మరియు మండల కమిటీ సభ్యులు ఆకుల భాస్కర్ సా కుంట్ల నరసింహా చిన్నబోయిన నాగమణి అక్కెనపల్లి సైదులు ఒంటెపాక కృష్ణ కొప్పుల అంజయ్య లక్ష్మీ నరసయ్య జిల్లా ఉపేందర్ పాలడుగు పరమేష్ బండమీది ఎల్లయ్య వెంకట రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు




## చిట్యాల మండలంలో రెండో రోజు 77 నామినేషన్లు

### సర్పంచి 21.. వార్డు స్థానాలకు 56 నామినేషన్లు

**చిట్యాల రూరల్, నవంబర్ 28, ప్రభాతవార్త :** పంచాయతీ ఎన్నికల మొదటి విడత నామినేషన్ల ప్రక్రియ రెండో రోజు శుక్రవారం చిట్యాల మండలంలోని అన్ని గ్రామాల్లో కొనసాగింది. మండలంలోని 18 గ్రామ పంచాయతీలకు గానూ ఏర్పాటు చేసిన ఆరు క్లస్టర్లలో రెండో రోజు సర్పంచ్ స్థానాలకు 21 నామినేషన్లు, వార్డు స్థానాలకు 56 అభ్యర్థులు నామినేషన్ పత్రాలు దాఖలైనట్లు చిట్యాల ఎంపీడీవో, ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్పీ జయలక్ష్మి తెలిపారు. గుండ్రాంపల్లి గ్రామ సర్పంచ్‌కు 1, వార్డులకు 7, సుంకెనపల్లి వార్డులకు 1, ఏపూర్ సర్పంచ్‌కు 1, వార్డులకు 1, వెలిమినేడు సర్పంచ్‌కు 1, వార్డులకు 18, పేరేపల్లి వార్డులకు 1, ఉరుమడ్ల సర్పంచ్‌కు 1, వార్డులకు 3, చిన్నకాపర్తి సర్పంచ్‌కు 3, వార్డులకు 9, పెద్దకాపర్తి వార్డులకు 1, ఆరెగూడెం సర్పంచ్‌కు 1 వార్డులకు 1, పిట్టంపల్లి వార్డులకు 1, నేరడ సర్పంచ్‌కు 4, తాళ్లవెల్లంల సర్పంచ్‌కు 5, వార్డులకు 6, ఎలికట్టె సర్పంచ్‌కు 1, వార్డులకు 1, వెంబావి సర్పంచ్‌కు 1, వార్డులకు 5 నామినేషన్లను అభ్యర్థులు సమర్పించినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా బొంగోనిచెర్వు, వట్టిమర్తి, వనిపాకల, నేరడ గ్రామాల నుంచి వార్డు సభ్యుల పదవులకు, సుంకెనపల్లి, బొంగోనిచెర్వు, పేరేపల్లి, పెద్దకాపర్తి, పిట్టంపల్లి, వట్టిమర్తి, వనిపాకల గ్రామాల నుంచి సర్పంచ్ పదవికి రెండో రోజు ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదని అధికారులు తెలిపారు.

## అండాలమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించిన పందల వసంత సైదులు

### నకిరేకల్ ప్రభాతవార్త నవంబర్ 28



నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో గ లఓం నమశ్శివాయ శ్రీ మాత్రే నమః సహస్రదుర్గ మన అమ్మ మనసారే మనసారా ఒడి బియ్యం కార్యక్రమం పందల వసంత సైదులు కనకదుర్గ ఆలయం నుండి. వేణుగోపాలస్వామి ఆలయం ఆండాలమ్మ వారికి ఒడి బియ్యంతో పాటు పూలు పండ్లు గాజులు పసుపు కుంకుమలతో ఘనంగా సమర్పించడం జరిగింది. అమ్మవారికి భక్తిశ్రద్ధలతో ప్రతి నెల కూడా ఒడిబియ్యం సమర్పించడం జరుగుతుంది తదుపరి అర్చనలతో భజనలతో పూజ కార్యక్రమంలో అంగరంగ వైభవంగా జరిగినాయి తదుపరి తీర్థ ప్రసాదాల వితర గౌరవ సలహాదారు. బ్రహ్మదేవర పద్మ. అధ్యక్షురాలు రావిరాల కవిత. కార్యదర్శి చెల్ల రమ. కోశాధికారి మూడుదుడ్ల వెంకటలక్ష్మి. గర్రె ఝాన్సీ. మరియు కమిటీ సభ్యులు కాసర్ల లక్ష్మి కొండ సుజాత, మిరియాల రజిత, సూదిని మాలతి, సూదిని విజయ. గంధమల్ల నాగలక్ష్మి, అలువాల ధనమ్మ, పొనుగోటి లక్ష్మి, మిర్యాల ప్రభ. తదితరులు పాల్గొన్నారు

## బి ఆర్ ఎస్ వి దీక్ష దివస్ పోస్టరు ఆవిష్కరణ

### ఎంజీ యూనివర్శిటీ బిఆర్ఎస్వీ నాయకులు...



**నార్కట్పల్లి ప్రభాతవార్త నవంబర్ 28** ఈ నెల 29న మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ప్రధాన గేటు వద్ద జరగబోయే దీక్ష దివస్ కార్యక్రమం సందర్భంగా, ఎంజీ యూనివర్సిటీ బిఆర్ఎస్వీ నాయకులు దీక్ష దివస్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా మాట్లాడిన మహాత్మాగాంధీ యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు వాడపల్లి నవీన్ మాట్లాడుతూ“కెసిఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అన్న నినాదంతో ప్రారంభమైన ఉద్యమమే తెలంగాణ రాష్ట్రం సాధనకు దారితీసింది. కెసిఆర్ గారి నాయకత్వాన్ని మరింత బలోపేతం చేయడానికి ప్రతి విద్యార్థి కృషి చేయాలి” అని పిలుపునిచ్చారు... అలాగే రేపు 29న జరగనున్న దీక్ష దివస్ కార్యక్రమాన్ని విద్యార్థులు భారీగా విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.. ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ యూనివర్సిటీ తీళిళీజు అధ్యక్షుడు వాడపల్లి నవీన్, బిఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు గాదె శివ, పోలగోని శివ, సిద్దు, మొహమ్మద్ సాదిద్, సమీర్, నితిన్, కౌశిక్, హర్షవర్ధన్ రెడ్డి, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు...

## కొనసాగుతున్న నామినేషన్ల పర్వం

### నార్కెట్పల్లి ప్రభాతవార్త నవంబర్ 28



స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల స్వీకరణలో భాగంగా శుక్రవారం మండలంలోని 29 గ్రామపంచాయతీలలో మొదటి విడత ఎలక్షన్లకు గాని సర్పంచ్ వార్డు సభ్యుల నామినేషన్ల పర్వం కొనసాగుతూ ఉంది. మూడు రోజుల నామినేషన్ల పర్వంలో భాగంగా నేడు రెండో రోజు మండలంలోని 29 గ్రామపంచాయతీలలో సర్పంచ్ పదవికి 41 నామినేషన్లు వార్డు సభ్యులుగా 105 నామినేషన్లు దాఖలు అయినట్లు స్థానిక ఎంపీడీవో ఉమేష్



తెలిపారు. రెండు రోజులకి కలిపి 88 మంది సర్పంచ్ అభ్యర్థులుగా 148 మంది వార్డు సభ్యులుగా నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. నామినేషన్ పత్రాలు దాఖలు సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తు ఏర్పాటు చేసి ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ కొనసాగేందుకు స్థానిక ఎస్సై డీ క్రాంతి కుమార్ మరియు పోలీసు సిబ్బంది పూర్తి సహకారం అందిస్తున్నారని తాసిల్దార్ వెంకటేశ్వరరావు అన్నారు మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలలో జరుగుతున్న నామినేషన్ల ప్రక్రియను శుక్రవారం ఆయన స్వయంగా పరిశీలించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ఎన్నికల అధికారులు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## లక్ష్మీ తండా గ్రామపంచాయతీ ఏకగ్రీవ ఎన్నిక

### బొమ్మలరామారం నవంబర్ 28 ప్రభాతవార్త :

మండలంలోని లక్ష్మీ తండ గ్రామ సర్పంచ్ గా ధీరావత్ బిక్షపతి నాయక్(56) ఇండిపెండెంట్ అభ్యర్థిని ఆ గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా సర్పంచ్ గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో తండా ప్రజలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు లక్ష్మీ తండ గ్రామపంచాయితీని అన్ని రకాలుగా అభివృద్ధి పరుస్తానని ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ ను వీడుతున్న నాయకులు

### నార్కెట్పల్లి ప్రభాతవార్త నవంబర్ 28



కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై అటువంటి అభివృద్ధి గ్రామ స్థాయిలలో కూడా అమలు కావాలని ఆకాంక్షతోనే భారతీయ జనతా పార్టీలోకి వివిధ పార్టీల నాయకులు చేరుతున్నారని భాజపా నాయకులు అన్నారు. మండలంలోని అమ్మనబోలు గ్రామంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బందెల లింగయ్య బిజెపిలో చేరారు. శుక్రవారం ఆ పార్టీ జిల్లా నాయకులు మండల నాయకులు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఆయనను పార్టీ బలపరిచిన గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## పూలే కు ఘన నివాళులు

### చిట్యాల, నవంబర్ 28, ప్రభాతవార్త



మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతిని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించు కున్నారు. కనకదుర్గ సెంటర్ లోగల పూలే విగ్రహానికి మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీం, బూరుగు కృష్ణయ్య, ఏర్పుల పరమేష్, కోనేటి కృష్ణ, సిలివేరు శేఖర్, రెముడాల లింగస్వామి, గంటా శ్రీనివాసరెడ్డి, జంపాల వెంకన్న, బెల్లి సత్తయ్య తదితరులున్నారు.

# పోలీసు ఉద్యోగులకు కుటుంబ సభ్యులకు మెగా హెల్త్ క్యాంప్

సిబ్బంది ఆరోగ్యం పరిరక్షణ సంక్షేమం కొరకు జిల్లా ఎస్పి కృషి

పోలీస్ అదికారులు, సిబ్బంది ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ద వహించాలి:

జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్

**నల్గొండ. ప్రతినిధి .ప్రభాతవార్త నవంబర్ 28** శుక్రవారం రోజు పోలీస్ కార్యాలయంలో వైద్య శిబిరాన్ని ఎస్పీ ఆధ్వర్యంలో ఏర్పాటు ఏర్పాటు చేయడం జరిగింది పోలీస్ అధికారులు,సిబ్బంది వారి కుటుంబ సభ్యుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని,వారి ఆరోగ్య పరిరక్షణలో భాగంగా జిల్లా ఎస్పి సంకల్పంతో అపోలో,రినోవా, మెడికవర్, మ్యాక్స్ విజన్ , రైన్బో చిల్డ్రన్,క్లౌ డెంటల్,ఇండియన్ మెడికల్ అసోసియేషన్, జిజిహెచ్ నల్లగొండ హస్పటల్ డాక్టర్ల వారి సహకారంతో ఈ రోజు జిల్లా పోలీస్ కార్యా ల్నయలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ వైద్య శిబిరంలో అధికారులకు, సిబ్బందికి వారి కుటుంభం సభ్యులకు నిపుణులైన కార్డి యాలజిస్ట్, ఆర్థోపెడిక్, జనరల్ ఫిజీషియన్, జనరల్ సర్జరీ, గైనకాలజిస్ట్, గ్యాస్ట్రాలజీ, డెర్మటాలజీ, పీడియాట్రిషన్, ఆంకాలజీ,ఈయన్టీ, పల్మనాలజీ, దంత సంబంధిత వైద్యులతో సుమారు 2000 మంది సిబ్బందికి బిపి, షుగర్, ఈసీజీ, 2 డి.ఈకో, పి.ఎఫ్టి, బి.ఎండి డిజిటల్ ఎక్సరే లాంటి పరీక్షలు నిర్వహించి వైద్యులు తగు సూచనలు, సలహాలు అందించి కెమిస్ట్రీ అండ్ డ్రగిస్ట్ వారి సహకారం తో మందులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ....శాంతి భద్రతల పరిరక్షణలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి విది నిర్వహణలో ఒత్తిడి కారణంగా సమయానికి ఆహారం నిద్ర లేకపోవడం వలన అనేక రకాల ఆరోగ్య సమస్యల బారిన పడే అవకాశం ఉంటుందనీ అన్నారు. ముఖ్యంగా సిబ్బంది విధులతో పాటు ఆరోగ్య దృష్ట్యా పలు జాగ్రత్తలు పాటించాలనీ అన్నారు. ప్రతి రోజూ వ్యాయామం, నడక, యోగాలాంటివి రోజువారీ దిన చర్యలో బాగం చేసుకోవాలని అన్నారు. విధి నిర్వహణే కాకుండా సిబ్బంది వారి సంక్షేమం కొరకు ఉచిత హెల్త్ క్యాంపు లు నిరహిస్తున్నామని అన్నారు. గత సంవత్సరం




నిర్వహించిన మెడికల్ క్యాంపులో 8 మందికి గుండె సంబంధిత వ్యాదులు ఉన్నాయని గమనించి సరైన చికిత్స అందించి కాపాడడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని మరియు వైద్యుల సలహాలు సూచనలు పాటించాలని సూచించారు. ఈ యొక్క హెల్త్ క్యాంపుకు సహకరించిన టి. సాయి కిరణ్ ఏజియం కార్పొరేట్ సర్వీసెస్ రెనోవా హాస్పటల్స్ హైద్రాబాద్ మరియు ఐ.ఏం.ఏ ప్రెసిడెంట్ డాక్టర్ రమేష్ డాక్టర్ పుల్లారావు, డాక్టర్ రాజేష్ బొల్లం మెడికల్ అంకలాజిస్ట్ అండ్ ఎక్స్ క్యూటివ్ డైరెక్టర్,డాక్టర్ రవీంద్రనాథ్ సి.ఓ.ఓ రెనోవా హాస్పిటల్ తదితర వైద్యులను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రేపు మిర్యాలగూడ డివిజన్ పరిధిలోనీ సిబ్బందికి హెల్త్ క్యాంప్ నిర్వహించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ ఎస్పీ రమేష్,ఎస్.బి డియస్పి మల్లారెడ్డి,నల్లగొండ డీఎస్పీ శివ రాం రెడ్డి,ఏ.ఆర్ డీఎస్పీ శ్రీనివాస్, డాక్టర్ ఉదయభాస్కర్, సుదీర్, ఆర్థోపెటిక్, డాక్టర్ సాయి సందీప్ పాలమానాలాజిస్ట్, అంకలాజిస్ట్ డాక్టర్ సాయి, డాక్టర్ సుజాత గైనకాలగిస్ట్, డాక్టర్ డేవిడ్ ప్రిడియాట్రీషన్, ఐ.యం.ఎ ప్రసిడెంట్ డాక్టర్ రమేష్,డాక్టర్ పుల్లారావు,డ్రగ్ అండ్ కెమిస్ట్రీ ప్రెసిడెంట్ పరమాత్మ సిఐలు రాఘవరావు, మహా లక్ష్మయ్య,రాజశేఖర్ రెడ్డి,శ్రీను నాయక్, రఘువీరారెడ్డి, ఆర్ఐలు సంతోష్,శ్రీను, నరసింహ, ఎస్ఐలు, సైదులు, గోపాల్ రావు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# నల్గొండ ప్రీమియర్ లీగ్ 6 ను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్

నల్లగొండ ప్రీమియర్ లీగ్6 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**నల్గొండ టౌన్ నవంబర్ 28, ప్రభాతవార్త:** నల్గొండ పట్టణంలో ప్రతిక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలతో పాటు క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. గురువారం నల్గొండ పట్టణంలోని ఎన్జీ కళాశాల గ్రౌండ్లో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డితో కలిసి విశిలి6( నల్లగొండ ప్రీమియర్ లీగ్) క్రికెట్ టోర్నమెంట్ ను ఎమ్మెల్సీ ప్రారంభించారు ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత క్రీడాకారుల ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి పోటీలు ఎంతో దోహదపడతాయని అన్నారు. ఇందులో నైపుణ్యం సాధించిన క్రీడాకారులు ఐపీఎల్ లాంటి టోర్నమెంట్ లో పాల్గొనడానికి అవకాశం లభిస్తుందన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్లగొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడంతో పాటు ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. అభివృద్ధిలో నల్లగొండ మినీ హైదరాబాద్ ల ముందుకు పోతుందని తెలిపారు. ప్రతిక్ ఫౌండేషన్ ద్వారా ఇలాంటి టోర్నమెంటును నిర్వహించడం పట్ల ఆర్గనైజర్స్ ను అభినందించారు. నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా నిర్వహించే ఎన్పిఎల్ క్రికెట్ టోర్నమెంట్ కు విశేష స్పందన లభిస్తుందన్నారు. ఎన్పిఎల్6 టోర్నమెంట్ 20 రోజులపాటు క్రీడా అభిమానులకు పండగ అన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన ప్రథమ విజేతకు రూ. 2,22,222/ ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకు రూ. 1,11,111/ నగదు బహుమతిని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతులు మీదుగా అందచేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు ప్రదీప్ నాయక్, కేసాని వేణుగోపాల్ రెడ్డి, టోర్నమెంట్ ఆర్గనైజర్స్ బోనగిరి ప్రభాకర్, ముత్తినేని నాగేశ్వరరావు, పాలకూరి శ్రీధర్, సుదరగోని రమేష్, సయ్యద్ అనష్, సముద్రాల శంకర్, పోగుల సాయి, నాళ్ళ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

# గ్రామ పంచాయితీ నామినేషన్ల కేంద్రాన్ని పరిశీలన

జిల్లా యస్పి శరత్ చంద్ర పవార్

నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

**నల్గొండ( కనగల్) ప్రభాతవార్త నవంబర్ 28** మొదటి విడత సర్పంచ్ ఎన్నికల నామినేషన్ల సందర్భంగా కనగల్ మండలంలోని చర్ల గౌరారం గ్రామంలోని సర్పంచి ఎన్నికల అభ్యర్థుల నామినేషన్ కేంద్రాన్ని సందర్శించి నామినేషన్ నామినేషన్ల ప్రక్రియను అక్కడ అధికారులతో అడిగి తెలుసుకుని నామినేషన్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. నామినేషన్ కేంద్రాల వద్ద ఉన్న పోలీసు సిబ్బందికి ఎన్నికల నిబంధనల ప్రకారం 100 మీటర్ల పరిధి నిబంధనలను అమలు చేయాలని నామినేషన్ కేంద్రాల్లోకి అనుమతి లేకుండా వ్యక్తు లను పంపవద్దని, నామినేషన్ కేంద్ర అధికారి నిర్ణయాలను అమలు చేయాలని సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ డీఎస్పీ శివరాం రెడ్డి, చండూర్ సీఐ ఆదిరెడ్డి, కనగల్ ఎస్సై రాజిరెడ్డి, సిబ్బంది, తదితరులున్నారు.






# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, క్రమశిక్షణను పెంపొందిస్తాయి

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



**నల్గొండ టౌన్ నవంబర్ 28, ప్రభాతవార్త:** క్రీడలు మానసిక ఉల్లాసం,శారీరక దృఢత్వంతో పాటు క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తుందని జిల్లా ఎస్పీ అన్నారు. నల్గొండ పట్టణ కేంద్రంలోని డాన్ బోస్కో పాఠశాలలో నిర్వహించిన ఇంటర్ కాలేజ్ గేమ్స్ ప్రారంభ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. క్రీడలు క్రమశిక్షణ, టీమ్‌వర్క్, సహనాన్ని పెంపొందిస్తాయని అన్నారు. శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని ఇచ్చే క్రీడలు యువతనీ సరైన దిశగా నడిపిస్తాయన్నారు. క్రీడల్లో గెలుపోవటములు సహజం ఓటమి గెలుపుకు నాంది అన్నారు. అలాగే చెడు వ్యాసనాలకు బానిస కాకుండా ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలని అన్నారు. క్రీడలలో గెలుపు ఓటములు సహజం అని, వాటి నుండి నేర్చుకుంటూ క్రీడా నైపుణ్యం పెంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ శివరాం రెడ్డి, వన్ టౌన్ సిఐ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఎస్సై జూకూరి సైదులు, సిబ్బంది ప్రిన్సిపల్ బాల శౌరి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల సభ్యులు నూతన ఉత్పత్తుల తయారీపై దృష్టి సాధించి ఆర్థికంగా ఎదగాలి


జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ ప్రభాతవార్త నవంబర్ 28.** శుక్రవారం నల్గొండ జిల్లా నుండి సికింద్రాబాద్ బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో నిర్వహిస్తున్న "భారతీయ కళా మహోత్సవ్" కు జిల్లా నుండి వెళుతున్న స్వయం సహాయక మహిళా సంఘాల అధ్యక్ష, కార్యదర్శుల ప్రత్యేక బస్సు కు ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జండా ఊపి ప్రారంభించారు. కళా మహోత్సవ్ లో దేశంలోని వివిధ ప్రాంతాలలో తయారుచేసిన పలు రకాల ఉత్పత్తులను ప్రదర్శించడం జరుగుతుందని,అలాంటి స్టాల్స్ ను మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు సందర్శించడం వల్ల విభిన్న ఉత్పత్తుల తయారీపై అవగాహన కలుగుతుందని అన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు పొదుపు, ఆర్థిక అంశాలతో పాటు, సామాజిక అంశాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, అలాగే వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సంస్కృతి, సంప్రదాయాలు, వారి కట్టుబాట్లు, ఆచార ,వ్యవహారాలు తెలుసుకునేందుకు ఇది ఒక మంచి అవకాశం అని అన్నారు. జిల్లాలోని మహిళా స్వయం సహాయక సంఘాలు నూతన ఆలోచనలతో కొత్త ఉత్పత్తులను తయారు చేయడం పై దృష్టి సారించాలని తద్వారా మరింత ఆర్థికంగా ఎదిగే ఆకాశం ఉందని అన్నారు. డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, డిపిఎంలు, ఏపీఎంలు, తదితరులు ఉన్నారు.

## బీసీల ఆత్మగౌరవాన్ని కాపాడుదాం

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :**
జిల్లా కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకుని బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. పూలే విగ్రహానికి పుష్పమాలలు సమర్పించి ఆయన చేసి పెట్టిన పునాదులను, సమానత్వం కోసం సాగించిన పోరాటాన్ని స్మరించారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ నాయకులు మాటూరి అశోక్, కొత్త బాలరాజు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చిన 75 ఏళ్లు పూర్తైనా, బీసీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు ఇంకా పూర్తిస్థాయిలో అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ పార్టీలు బీసీలను కేవలం పార్టీ జెండాలు మోసే కార్యకర్తలుగానే ఉపయోగించుకుంటున్నారని, కానీ స్థానిక సంస్థలలో గానీ చట్టసభల్లో గానీ అధికారం దిశగా వెళ్లకుండా అడ్డుకట్ట వేస్తున్నారని పేర్కొన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీలు గ్రామాల్లో సంఘటితంగా ముందుకు వస్తేనే నిజమైన న్యాయం సాధ్యమవుతుందని, అగ్రవర్ణాల రాజకీయ ఆధిపత్యాన్ని మార్చగల సమయం వచ్చిందని చెప్పారు. జనాభాలో 90 శాతం ఉన్న ఈ వర్గాలు ఒకే తాటిపై



నడిస్తే స్థానిక సంస్థల నుండి చట్టసభల దాకా బలమైన మార్పు తీసుకురాగలమని వక్తలు పిలుపునిచ్చారు. ప్రతి ఊరు, వాడలో ప్రజలు ఒక తాటి మీదకు రావాలి, బలాన్ని బలగంగా మార్చే ఉద్యమ అవసరం అత్యవసరమైందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు డాక్టర్ మెరుగు మదన్ మోహన్, సుర్వి శ్రీనివాస్ గౌడ్, రత్నపురం బలరాం, మాయ దశరథ, చిన్నగారి బలరాం, కే. సత్య నారాయణ, కొల్లోజ్ సతీష్, రమేష్, కోటి తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

## దుర్వాసన వెదజల్లుతున్న పరిశ్రమపై చర్యలు తీసుకోవాలి

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :**



యాదాద్రి జిల్లా పోచంపల్లి మండల పరిధిలోని అజోలో లేబరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ నుంచి దుర్వాసన వెదజల్లుతోందని దానిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతూ బిజెపి జిల్లా కమిటీ అధ్యక్షులు ఊట్కూరుగా అశోక్ గౌడ్ సారథ్యంలో జిల్లా రెవిన్యూ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్ గారు మాట్లాడుతూ పోచంపల్లి మండలంలోని అంతమ్మగూడెం గ్రామం సమీపంలో ఉన్న అజోలో లేబరేటరీ ప్రైవేట్ పరిశ్రమ నుం చి తీవ్రమైన దుర్వాసన వెలువడుతూ గ్రామానికి కాలుష్య భయం, ఆరోగ్య సమస్యలు తెచ్చిపెడుతోందని తెలిపారు. గ్రామ ప్రజలు, ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ కాలుష్య సమస్యపై తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను డిమాండ్ చేశారు. పరిశ్రమల నుంచి వెలువడుతున్న హానికర వాయువులపై తగిన పరిశీలన చేయడం, అవసరమైన చర్యలు తీసుకోవడం ప్రభుత్వం , అధికారుల బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఉల్ల్ పట్నం శ్రీనివాస్, పోచంపల్లి మండల అధ్యక్షుడు మేకల రవీందర్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు మేకల చొక్కా రెడ్డి, అంతమ్మగూడెం బూత్ అధ్యక్షుడు ఆస్పరి లింగయ్య, మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు సురకంటి భూపాల్ రెడ్డి, మండల సీనియర్ నాయకుడు గుమ్మి దామోదర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఉపేందర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన పోలీస్ సిబ్బంది


**రామన్నపేట, నవంబర్ 28 ప్రభాతవా ర్త**
విధులు నిర్వహిస్తున్న హోంగార్డు ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా ఆ కుటుంబానికి పోలీసు సిబ్బంది ఆర్థిక సహాయం అందించారు. పూర్తి వివరాల ప్రకారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న సిరిపురం గ్రామానికి చెందిన హోంగార్డు గత నెల 9న వేకువజామున లారీ కంటైనర్ డ్రైవర్ నిర్లక్ష్యంతో ఉపేందర్ ను ఢీకొట్టాడు. ఈ ఘటనలో ఉపేందర్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సమాచారం తెలుసుకున్న చౌటుప్పల్ డివిజన్ పరిధిలోని పనిచేసే పోలీసు సిబ్బంది సుమారు ఒక లక్షా 47 వేల రూపాయలను పోగుచేసి పట్టణ కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ లో ఉపేందర్ కూతురు ఆద్యశ్రీ పేరుపై ఫిక్స్ డ్ డిపాజిట్ చేశారు. డిపాజిట్ కు సంబంధించిన పత్రాన్ని శుక్రవారం స్థానిక సీఐ వెంకటేశ్వర్లు ఉపేందర్ భార్య కూరెళ్ల శోభకు అందించారు. ఈ సందర్భంగా



వారు మాట్లాడుతూ ఉపేందర్ కుటుంబానికి అండగా ఉంటూ అన్ని విధాల ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సై డి. నాగరాజు, పోలీసు సిబ్బంది మల్లికార్జున్, రాంబాబు, వెంకటేశ్వర్లు, స్వామి, రమణ, హనుమంతరావు, రవి, నరసింహ, కవిత ఉపేందర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మీసాల ఉప్పలయ్య

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన మీసాల ఉప్పలయ్య నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ ఉప్పలయ్యకు నియామక పత్రం అందజేశారు. ఉద్యమం పట్ల తాను చూపిన అంకిత భావాన్ని గుర్తించి రాష్ట్ర, జిల్లా




నాయకత్వం తనపై ఉంచిన నమ్మకానికి ఉప్పలయ్య కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో ఎమ్మార్పీఎస్ బలోపేతం కోసం మరింత సమయం కేటాయించి, ఉద్యమాన్ని ఉధృతం చేయడానికి అహర్నిశలు కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మేడి రమణ మాదిగ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేదాసి మోహన్, జిల్లా అధ్యక్షులు భూషి మహేష్ మాదిగలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మంచాల యాదగిరి, రాష్ట్ర యువసేన కోఆర్డినేటర్ కాసగల్ల రమేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ రాజమాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రజా సేవ

**గుండాల, నవంబర్ 28 ప్రభాతవార్త**



మండలంలోని సుద్దాల గ్రామంలో ప్రజా క్లినిక్ కు అవసరమైన వైద్య పరికరాలను శ్రీ రాజమాత ఫౌండేషన్ , హోప్ ఫర్ హాస్పిటల్ సంయుక్తంగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రజా క్లినిక్ వైద్యులు డాక్టర్ ధనరాజు పలు మెడికల్ ఇన్స్రుమెంట్స్ ను అందించారు. బీపీ చెకప్ యంత్రం, షుగర్ చెకప్ కిట్, వెయిట్ మెషిన్, పేషెంట్ స్టోలు థర్మామీటర్ తో పాటుఇతర అత్యవసర వైద్య పరికరాలను అందజేశారు. ఈ పరికరాలు అందించినందుకు డాక్టర్ ధనరాజు ను, హోప్ ఫర్ హాస్పిటల్స్ ప్రతినిధులను స్థానికులు ప్రత్యేకంగా అభినందించారు . ఈ కార్యక్రమంలో శ్రీ రాజమాత ఫౌండేషన్ అధ్యక్షుడు ఉదయ్ కుమార్ రెడ్డి, ఉపాధ్యక్షుడు మనోజ్ కుమార్ రెడ్డి, ఫౌండేషన్ సభ్యులు డాక్టర్ ఎంకే రాజేష్, వేణుగోపాల్ రెడ్డి, భూపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# భువనగిరి వార్త

## ఎన్నికలు సజావుగా జరిగేలా అధికారులు పనిచేయాలి

**కలెక్టర్ ఎం. హనుమంతరావు**



**బీబీనగర్, నవంబర్ 28 ప్రభాతవార్త:** గ్రామపంచాయతీ ఎన్నికలలో ప్రిసైడింగ్ అధికారుల పాత్ర చాలా కీలకమైందని, ఎన్నికలు సజావుగా జరిగేలా అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం వి ఓ, ఓపిఓల శిక్షణ తరగతు లలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక ఎన్నికలు సజావుగా జరిగేలా చూసుకోవడంలో ప్రిసైడింగ్ అధికారుల బాధ్యత ఉందన్నారు. ఎన్నికల విధులకు వేసిన ప్రతి ఒక్కరు విధుల్లో చేరాలని ఎవరికీ కూడా మినహాయింపు ఉండదు అన్నారు. పోలింగ్ సామాగ్రిని ప్రతి ఒక్కటి క్షుణంగా పరిశీలించి బ్యాలెట్ పేపర్స్, పోలింగ్ బాక్సులు ఒకటికి రెండుసార్లు చెక్ చేసుకోవాలని సూచించారు. ప్రధానంగా పోలింగ్ బాక్స్ ఓపెన్ చేయడం సీల్ వేయడం చాలా ముఖ్యమైన అంశం కాబట్టి జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం నిష్పక్షంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వై శ్రీనివాస్ రెడ్డి, ఎంఈఓ గార్లపాటి సురేష్ రెడ్డి, ప్రీసైడింగ్ అధికారులు ఓపిఓలు తదితరులు పాల్గొన్నారు.

## చెక్ పోస్ట్‌ల వద్ద పటిష్ట నిఘా ఏర్పాటు

**జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు**



**బీబీనగర్, నవంబర్ 28 ప్రభాతవార్త:** గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా లో చెక్ పోస్ట్ ల వద్ద పటిష్ట నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు తెలిపారు. మండలంలోని గూడూరు టోల్ గేట్ వద్ద గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఏర్పాటుచేసిన ఎస్ ఎస్ టి టీం చెక్ పోస్ట్ ను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. చెక్ పోస్ట్ వద్ద ఎంతమంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. 24 గంటలు చెక్ పోస్ట్ వద్ద విధులు నిర్వహించాలని అన్నారు. పోలీస్, రెవిన్యూ సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ప్రతి వాహనాన్ని ఆపి వీడియో రికార్డ్ చేస్తూ క్షుణ్ణంగా తనిఖీ చేయాలి అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో విధుల్లో నిర్లక్ష్యం చేయడానికి వీలులేదని అన్నారు.

## కోటమర్తిలో అయ్యప్ప పడిపూజ

**అడ్డగూడూరు, నవంబర్ 28 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కోటమర్తి గ్రామంలో గురుస్వామి శేఖర్ ఆధ్వర్యంలో శుక్రవారం అయ్యప్ప పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వాములు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి పంచామృతాలతో అభిషేకం జరిపించారు. ఈ కార్య క్రమంలో అయ్యప్ప స్వాములు



చిత్తలూరి నరేష్ గౌడ్, లింగస్వామి, సురేందర్, శోభన్ బాబు, సతీష్ , గణేష్, సంపత్ పాల్గొన్నారు.

# 13 క్లస్టర్ కేంద్రాలలో గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ

**మిర్యాలగూడ నవంబర్ 28 ప్రభాతవార్త**

గ్రామపంచాయతీ ఎన్నికలు 2025 ఎన్నికల నిర్వహణ, నియమావళి వివరాలను అధికారులు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు విడతలవారీగా జరగనున్నాయి. మొదటి విడత నవంబర్ 27 నుంచి ఎన్నికల ప్రక్రియ ప్రారంభమై డిసెంబర్ 11న ఎన్నికలు జరగనున్నాయి. రెండో విడత నామినేషన్ల ప్రక్రియ ఈ నెల 30 (ఆదివారం) నుంచి ప్రారంభమై డిసెంబర్ 14న ఎన్నికలు జరగనున్నాయి. మూడో విడత డిసెంబర్ 3 వ తేదీ బుధవారం నుంచి ప్రారంభమై డిసెంబర్ 17న ఎన్నికలు జరగనున్నాయి. గ్రామపంచాయతీ ఎన్నికలలో మిర్యాలగూడ మండలంలో 46 గ్రామపంచాయతీలు ఉండగా నామినేషన్ దాఖలు చేసే ప్రక్రియ రెండవ విడతలో భాగంగా ఈనెల 30 (ఆదివారం) నుంచి నామినేషన్ల స్వీకరణ (దాఖలు) ప్రక్రియ ప్రారంభం కానున్నది. డిసెంబర్ 2 ( మంగళవారం) నామినేషన్ దాఖలకు చివరి తేదీ అని ఎన్నికల సంఘం ప్రకటించిన విషయం విధితమే. మిర్యాలగూడ మండలంలో 13 క్లస్టర్ కేంద్రాలలో నామినేషన్లను స్వీకరించనున్నారు. ప్రతి రోజు ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు నామినేషన్లను దాఖలు చేయవచ్చునని ఎన్నికల అధికారులు పేర్కొన్నారు. మండలంలోని 46 గ్రామపంచాయతీలలో 55,180 మంది ఓటర్లు ఉండగా 394 వార్డులుగా విభజించారు. నామినేషన్లు దాఖలు చేసే క్లస్టర్ కేంద్రాల వివరాలు ఇలా ఉన్నాయి. మిర్యాలగూడ మండలంలోని వెంకటాద్రి పాలెం క్లస్టర్ కేంద్రంలో వెంకటాద్రి పాలెం, జంకుతండా, టీక్యా తండాల గ్రామపంచాయతీ వారు తమ తమ నామినేషన్లను దాఖలు చేయవచ్చునని అధికారులు తెలిపారు. తుంగపహాడ్ క్లస్టర్ కేంద్రంలో తుంగపహాడ్, సామెగాని తండా, లావుడి తండా గ్రామ పంచాయతీలు, యాద్గార్ పల్లి క్లస్టర్ కేంద్రంలో యాద్గార్ పల్లి, కాల్వపల్లి, కాల్వపల్లి తండా గ్రామపంచాయతీ లు, ఐలాపురం క్లస్టర్ కేంద్రంలో ఐలాపురం, కుంట కింది తండా, గోగువారిగూడెం, గ్రామపంచాయతీలు, గూడూరు క్లస్టర్ కేంద్రంలో గూడూరు, బోటియ నాయక్ తండ, కిష్టాపురం, చింతపల్లి గ్రామ పంచాయతీలు, ఆలగడప క్లస్టర్ కేంద్రంలో ఆలగడప, సుబ్బారెడ్డి గూడెం, బాధలాపురం అవంతిపురం గ్రామపంచాయతీలు, జప్తి వీరప్ప గూడెం క్లస్టర్ కేంద్రంలో జప్తి వీరప్ప గూడెం, సిత్య తండా, బల్లు నాయక్ తండా, అన్నారం గ్రామపంచాయతీలు, రాయిని పాలెం క్లస్టర్ కేంద్రంలో రాయిని పాలెం, జాలు బాయి తండా, ముల్కల కాలువ గ్రామపంచాయతీలు, ఊట్లపల్లి క్లస్టర్ కేంద్రంలో ఉట్లపల్లి, తక్కెళ్ళపాడు,తక్కెల పహాడ్ తండా గ్రామపంచాయతీలు, తడకమల్ల క్లస్టర్ కేంద్రంలో తడకమళ్ళ, దొండ వారి గూడెం, జేత్య తండా గ్రామపంచాయతీలు, కొత్తగూడెం క్లస్టర్ కేంద్రంలో కొత్తగూడెం,హాట్య తండా, రుద్రారం, లక్ష్మీపురం, కొత్తపేట గ్రామ పంచాయతీలు, వాటర్ ట్యాంక్ తండా క్లస్టర్ కేంద్రంలో వాటర్ ట్యాంక్ తండా, కురియ తండా, భోగ్యగోప సముద్రం తండా, చిల్లాపురం గ్రామపంచాయతీలు, శ్రీనివాస్ నగర్ కలెక్టర్ కేంద్రంలో శ్రీనివాస్ నగర్, దుబ్బ తండా ధీరావత్ తండా జటావ తండా గ్రామపంచాయతీలకు చెందిన వారు నామినేషన్లను దాఖలు చేసేందుకు తమ కేటాయించిన క్లస్టర్ కేంద్రానికి వెళ్లాల్సి ఉంది ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. మిర్యాలగూడ మండలంలోని నామినేషన్ల స్వీకరణ కస్టర్ కేంద్రాల వద్ద పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు.

## నాకు న్యాయం చేయండి ..
## అత్తగారింటి ఇంటి ఎదుట కోడలు ధర్నా

**మిర్యాలగూడ నవంబర్ 28 ప్రభాతవార్త**

నాకు న్యాయం చేయాలని కోడలు అతని నాలుగేళ్ల కుమారుడితో కలిసి అత్తగారింటి ముందు ధర్నా చేసిన సంఘటన మిర్యాలగూడ లో చోటు చేసుకుంది... వివరాలకు వెళితే....పట్టణంలోని బంగారిగడ్డకు చెందిన భాస్కర శ్రీనివాస్ మంజుల దంపతుల ఏకైక కుమారుడు భాస్కర సాయి దీప్ నల్గొండలోని చర్లపల్లి కు చెందిన సౌందర్య అలియాస్ పల్లవి ప్రేమించుకొని 5 ఏళ్ల క్రితం పెళ్లి చేసుకున్నారు. వీరికి నాలుగేళ్ల మోక్షిత్ బాబు ఉన్నాడు. వీరు పట్టణంలోని చింతపల్లి ఇందిరమ్మ కాలనీలో నివాసం ఉంటున్నారు. ఇటీవల వీరు మధ్య కుటుంబ తగాదాలు రావడంతో భార్య సౌందర్య, కుమారుడిని తన అమ్మగారి ఇంటికి బంగారిగడ్డలో వదిలేసి వెళ్లిపోయాడు. అప్పటి నుంచి ఇంటికి తిరిగి రాకపోవడంతో 51 రోజులుగా అన్ని చోట్ల వెతికారు. అతని ఆచూకీ ఇప్పటి వరకు దొరకలేదు. కాగా తన ఇంట్లో ఉన్న కోడలు, మనవడిని ఇంటి నుంచి గెంటివేయడంతో కోడలు తన కుమారుడు తో కలిసి గురువారం రాత్రంత్ర ఇంటి ముందే నిరసన తెలిపింది.చలిలో ఇంటి ముందే నిద్రించింది. విషయం తెలుసుకున్న ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి ఆ మహిళ సౌందర్య కు మద్దతు తెలిపింది. సౌందర్య కు న్యాయం చేయాలని ధర్నా చేశారు. ఆ మహిళకు ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి పాదూరి గోవర్ధన, జిల్లా కమిటి సభ్యులు అరుణ, కౌసల్య మద్దతు నిలిచారు. సౌందర్య కు న్యాయం చేసే విధంగా పోలీసులు, అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

## సౌందర్య నుంచి ప్రాణహాని ఉంది ..
## వృద్ధ దంపతులు సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు




తన మనవడి భార్య సౌందర్య నుంచి తమకు ప్రాణహాని ఉందని ఆమె నుంచి తమకు రక్షణ కల్పించాలని వృద్ధ దంపతులు భాస్కర సోమయ్య, అతని భార్య అనసూర్య శుక్రవారం సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ కు ఫిర్యాదు చేశారు. తన మనవడు భాస్కర సాయిదీప్ ప్రేమించి సౌందర్య ను పెళ్లి చేసుకున్నాడని ఇప్పుడు సాయి దీప్ ఇంట్లో నుంచి వెళ్లిపోయి రెండు నెలలు దాటాయని అయిన అతని ఆచూకీ లభించలేదన్నారు. మనవడి భార్య సౌందర్య ఇప్పుడు ఇంటి ముందు ధర్నా చేస్తూ తమను ఇంటి నుంచి బయటకు రానివ్వకుండా దుర్భాషలాడుతుంద ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆమె నుంచి ప్రాణ హాని ఉందని ఆమె మా ఇంటి ముందు రాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

### ఎస్ఐ పసుపులేటి మధు..

**గుర్రంపోడు(పెద్ద అడిశర్లపల్లి)28నవంబర్ ప్రభాతవార్త:** ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించాలని, సామాజిక మాధ్యమాలలో అనవసరమైన పోస్ట్ పెట్టిన, కోడ్ ఉల్లంఘించిన కఠిన చర్యలు తప్పవని గుర్రంపొడు ఎస్ఐ పసుపులేటి మధు అన్నారు, శుక్రవారం నాడు మండలంలోని పోచంపల్లి , కొప్పోల్ గ్రామాలలో ఆ గ్రామ పోలీసు అధికారి పంచాయతీ ఎలక్షన్స్ ను ఉద్దేశించి ప్రజలకు అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై మధు మాట్లాడుతూ ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే సోషల్ మీడియా ద్వారా సామాజిక మాధ్యమాల్లో విద్వేషపూరిత వ్యాఖ్యలు, రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇతరుల మనో భావాలను దెబ్బతీసే విధంగా దుష్ప్రచారం చేసే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ఏదైనా పోస్టులు, వీడియోలు, ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.వాట్సాప్, ఫేస్బుక్, ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో ఇతరులకు హాని కలిగించవద్దన్నారు.ఏదైనా వర్గాన్ని కించపరిచేలా తెలియని సమాచారాన్ని పోస్ట్ చేయడం.. షేర్ చేయడం నేరంగా పరిగణించబడుతుందని అన్నారు. ఏ గ్రూపులోనైనా ఇలాంటి పోస్టులు షేర్ అయితే, ఆ గ్రూప్ అడ్మిన్ కూడా బాధ్యుడిగా పరిగణిస్తామని తెలిపారు.ఇటిని అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసి 24 గంటలు పర్యవేక్షణ వుంటుందని తెలిపారు. అనుచిత పోస్ట్ లు ఫార్వర్డ్ చేసిన వారిపైన కేసులు నమోదు చేయబడతాయని పెర్కొన్నారు. అందువలన సామాజిక మాధ్యమాలను సమాజానికి మంచిని చేకూర్చే విధంగా మాత్రమే ఉపయోగించుకోవాలని, నిబంధనలను అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.






## 21 ఏళ్లు నిండిన వారే నామినేషన్ వేసేందుకు అర్హులు

### ఎంపీడీవో శేషగిరి శర్మ

**మిర్యాలగూడ నవంబర్ 28 ప్రభాతవార్త** గ్రామపంచాయతీ ఎన్నికలలో పోటీ చేసే వారి వయసు 21 సంవత్సరాలు నిండి ఉండాలని, సంబంధిత ఓటర్ లిస్టులో ఓటరుగా నమోదయి ఉండాలని సహాయ ఎన్నికల అధికారి, ఎంపీడీవో శేషగిరి శర్మ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ వారైతే కుల ధ్రువీకరణ పత్రం జిరాక్స్ నామినేషన్ తో పాటు జతపరచాలని, ఓటర్ గుర్తింపు కార్డు (పోటీ చేసే అభ్యర్థి) జిరాక్స్ కాపీ, ప్రతిపాదించే అభ్యర్థి జిరాక్స్ కాపీ, నూతన బ్యాంకు ఖాతాను తెరిచి జిరాక్స్, ఇంటి పన్ను రసీదు జిరాక్స్ కాపీ, పాస్ పోర్ట్ సైజు ఫోటోలు (4) నాలుగు, నామినేషన్‌కి పత్రాలు జతపర చాలన్నారు. నామినేషన్ డిపాజిట్ వివరాలు జనరల్ అభ్యర్థులకు సర్పంచ్ రూ 2,000 వేలు, ఎస్సీ,ఎస్టీ, బీసీ అభ్యర్థులకు రూ 1,000 వెయ్యి రూపా యలు, వార్డు మెంబర్ జనరల్ అభ్యర్థులకు రూ 1,000 వెయ్యి రూపాయలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, అభ్యర్థులకు రూ 500 రూపాయలు డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందన్నారు. అదే విధంగా పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల వ్యయ గరిష్ట పరిమితి సర్పంచ్ కు 1 లక్ష 50 వేల రూపాయలు, వార్డు మెంబర్ కు రూ 30,000 వేల రూపాయలు పరిమితి నిర్ణయించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీ ఓ మాతంగి రమేష్, కార్యాలయ సూపర్డెంట్ పీ. కరుణాకర్ రావులు ఉన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**మిర్యాలగూడ నవంబర్ 28 ప్రభాతవార్త**

ఈనెల 29 న 33/11 కె.వి దామరచర్ల సబ్ స్టేషన్ లో కొత్త శిగిళి లోడ్ బ్యాలెన్సింగ్ లో భాగంగా లైన్ షిఫ్టింగ్ మరమ్మతుల కారణంగా దామరచర్ల సబ్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రాంతాలకు ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 3:30గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేసినట్టు దామరచర్ల ఏఈ అబ్దుల్లా హబీబ్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గృహ , వాణిజ్య, పరిశ్రమల వినియోగదారులు, విద్యుత్ సిబ్బందికి, అధికారులకు సహకరించాలని కోరారు.

## జ్యోతిబాపూలే స్ఫూర్తితో పని చేయాలి

**మిర్యాలగూడ, నవంబర్ 28. ప్రభాతవార్త:.**



ప్రముఖ సామాజికవేత్త మహాత్మ జ్యోతిబాపూలే స్ఫూర్తితో అందరూ పనిచేయాలని సామాజిక వేత్త డాక్టర్ జాడీ రాజు, ఉమ్మడి న ల్గొండ జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం అధ్యక్షులు మాడుగుల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం జ్యోతిబాపూలే 135 వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి, సంఘం జిల్లా అధ్యక్షులు బొప్పని నగేష్, రాజారత్నం తదితరులున్నారు

# విద్యాభివృద్ధికి స్ఫూర్తి ప్రదాత జ్యోతిరావు పూలే

**నేరేడుచర్ల నవంబర్ 28 ప్రభాతవార్త**

విద్యాభివృద్ధికి స్ఫూర్తి ప్రదాత జ్యోతిరావు పూలే అని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయ నాయుడు అన్నారు, ఆయన శుక్రవారం జ్యోతిరావు పూలే 136వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి న అనంతరం మాట్లాడుతూబడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు, సమాజంలో సగభాగమైన మహిళలకు విద్య అందించకపోతే దేశాభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని భావించిన పూలే తన భార్య అయిన సావిత్రిబాయి పూలేకు ముందుగా



విద్యను అందించి భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయులుగా తీర్చిదిద్ది అట్లడుగు వర్గాల్లోని ఆడపిల్లలకు చదువు చెప్పేందుకు ముందుకు వచ్చిన మహనీయుడని పేర్కొన్నారు, పూలే సామాజిక తత్వవేత్త అని, సమాజంలో కులపరమైన వివక్షతకు అన్యాయాన్ని రూపుమాపడానికి తన జీవితాన్ని త్యాగం చేసిన ధీరుడు అని సామాజిక అసమానతల మీద అలుపెరిగిన పోరాటం చేసి అణ గారిన వర్గాల విద్యాభివృద్ధికై కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త అని కొనియాడారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి ఆకారపు వెంకటేశ్వర్లు బీసీ జేఏసీ కన్వీనర్ బొడ్డుపల్లి సుందరయ్య , బీసీ జేఏసీ నాయకులు గుర్రం మార్కండేయ పిల్లలమర్రి పుల్లారావు బుడిగే చంద్రయ్య కాపర్తి శ్రీనివాస్ బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్ మండల అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ చిట్టిపోలు శ్రీను ఎర్రమాద చంద్రమోళి కొండ బాలకృష్ణ శ్రీనివాసచారి నామ రవి సట్టు వీరయ్య చింతకుంట్ల సైదులు పాల్గొన్నారు

## విద్యార్థులు క్రీడలలో రాణించాలి

**మేళ్ళచెరువు నవంబర్28ప్రభాతవా ర్త**

మండలంలోని రామాపురం గ్రామములో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పి.యం.శ్రీ. క్రీడోత్స వాల ప్రారంభకార్యక్రమములో ప్రధానోపాధ్యాయులు భూక్యా రాములునాయక్ మాట్లాడుతూ విద్యార్థులంతా విద్యారంగంతోపాటు క్రీడారంగంలో కూడా రాణించాలని రామాపురం విద్యార్థులు క్రీడారంగంలో జిల్లాస్థాయి లో అగ్రస్థానంలో ఉండాలని కోరారు. ఈక్రీడాపోటీలలో ఎంపికైన విద్యార్థులు జిల్లాస్థాయి క్రీడాపోటీలలో పాల్గొంటారని తెలిపారు. కబడ్డీ, వాలీబాల్, ఫుట్బాల్, ఖోఖో, రన్నింగ్, లాంగ్జంప్, హైజంప్, షాట్పుట్ మొదలైన ఆటలు ఉత్సా హ భరితంగా కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమములో గంధం



రంగారావు, కొట్టె రవీంధ్రరావు, పిన్ని మధు, అర్వపల్లి హనుమంతరావు, రహీనాబేగం, నాగేశ్వరరావు, భాస్కర్రావు, బాలాజీ, మధన్మోహనుప్తా, చంద్రశేఖర్, ఉపేంధర్లతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# మేళ్ళచెరువు మండలంలో 5 నామినేషన్ల కేంద్రాలు ఏర్పాటు

**మేళ్ళచెరువు నవంబర్28ప్రభాతవార్త:**

మండలంలోని 16 గ్రామపంచాయితీల ఎన్నికలకు సర్పంచ్, వార్డుసభ్యులకు అభ్యర్థులు నామినేషన్ వేసేందుకు మండలంలో 5 నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేసామని శుక్రవారం మండల అభివృద్ధి అధికారిఖాజాఅజ్గర్అలీ తెలిపారు. (1) మేళ్ళచెరువు గ్రామపంచాయితీ కార్యాలయము (2) కందిబండ గ్రామపంచాయితీ కార్యాలయము (3) హేమ్లాతండ గ్రామపంచాయితీ కార్యాలయము, (4) పేపల మాధారం గ్రామపంచాయితీ కార్యాలయము (5) రామాపురం గ్రామపంచాయితీ కార్యాలయము లో నామినేషన్లను స్వీకరిస్తారు. (1) మేళ్ళచెరువు గ్రామపంచాయితీ కార్యాలయములో మేళ్ళచెరువు, వెంకట్రామాపురం, ఎర్రగట్టుతండ, వెల్లటూరు గ్రామాలకు చెందిన అభ్యర్థులు నామినేషన్లు వేయవలెను. (2) కందిబండ గ్రామ పంచాయితీ కార్యాలయములో కందిబండ, నల్లబండగూడెం, మంగళికుంటతండ గ్రామాలకు చెందిన అభ్యర్థులు నామినేషన్లు వేయవలెను. (3) హేమ్లా తండ గ్రామ పంచాయితీ కార్యాలయములో హేమ్లాతండ, జగ్గుతండ, కప్పలకుంటతండ, దుబ్బతండ గ్రామాలకు చెందిన అభ్యర్థులు నామినేషన్లు వేయవలెను. (4) వేపల మాధారం గ్రామపంచాయితీ కార్యాలయములో వేపలమాధారంకు చెందిన అభర్థులు మాత్రమే నామినేషన్లు వేయవలెను. (5)రామాపురం గ్రామపంచాయితీ కార్యాలయములో రామాపురం, రేవూరు, యతిరాజాపురంతండ, రామాంజనేయతండ గ్రామాలకు చెందిన అభ్యర్థులు నామినేషన్లు వేయవలెను. నామినేషన్ల కార్యక్రమాలు ప్రశాంత జరిగేందుకు అన్ని గ్రామాల అభ్యర్థులు, ప్రజలు సహకరించాలని చట్టపరంగా వ్యవహరించాలని కోరారు.

# నామినేషన్ల నిబంధనలు, అర్హతలు

**మేళ్ళచెరువు నవంబర్28ప్రభాతవార్త:**

మండలంలోనిఅన్నిగ్రామపంచాయితీల ఎన్నికల కార్యక్రమము సంధర్భముగా సర్పంచ్, వార్డుసభ్యుల స్థానాలకు నామినేషన్లను సమర్పించే అభ్యర్థులు అర్హతలను, నిబంధనలను సక్రమముగా తెలుసుకొని వ్యవహరించాలని శుక్రవారం మండల అధికారులు కోరారు. పోటీచేసే అభ్యర్థులకు 21 సంవత్సరముల వయస్సు నిండి ఉండాలి. గ్రామ ఓటర్ల జాబితాలో ఓటరై ఉండాలి. వార్డు సభ్యులకు ఆ వార్డులో ఉండే ఓటరే ప్రతిపాధించాలి, బలపరచాలి, షెడ్యూల్ కులాలు, తెగలు, వెనుకబడిన తరగతులవారు కులధృవీకరణపత్రాలను జతపరచాలి. బ్యాంకు ఎక్కౌంట్ వివరాలను నామినేషన్ వేసేరోజు తీసుకొని అట్టి ఎక్కౌంట్ జిరాక్స్ కాపీని జతపరచాలి. ఎన్నికల సంధర్భంగా రోజువారీఖర్చులు, లెక్కలు, ఈ బ్యాంకు ఎక్కౌంట్ ద్వారానే నిర్వహించాలి. ఎన్నికల సంఘం సూచించిన మేరకే ఎన్నికలలో ఖర్చు చేస్తామని డిక్లరేషన్ ఇవ్వాలి. గ్రామపంచాయితీ నుండి నోడ్యూస్ సర్టిఫికేట్ను తీసుకోని సమర్పించాలి. పాస్పోర్ట్ సైజ్ ఫోటో అతికించాలి. యస్.సి., యస్.టి., బి.సి., సర్పంచ్ అభ్యర్థులు రూ.1,000 లు డిపాజిట్, వార్డుసభ్యుల అభ్యర్థులు రూ.250 డిపాజిట్, ఇతర కులాలకు చెందిన సర్పంచ్ అభ్యర్థులు రూ.2,000 డిపాజిట్, వార్డు సభ్యుల అభ్యర్థులు రూ.500 డిపాజిట్ చెల్లించి డిపాజిట్ రశీదును నామినేషన్ పత్రానికి జతపరచాలి. నామినేషన్ పత్రం పార్ట్1లో ప్రతిపాధకుడు సంతకం చేయాలి. పార్ట్2, 3లో అభ్యర్థి సంతకం చేయాలి. పార్ట్4లో రిటర్నింగ్ అధికారి సంతకంచేయాలి. పార్ట్5 లో తిరస్కరించిన నామినేషన్ కారణాలతో ఆర్.ఓ. సంతకం ఉండాలి. పార్ట్6లో (రిసిప్ట్) ఆర్.ఓ. సంతకం ఉండాలి. అఫిడవిట్లో ఇద్దరు సాక్షుల సంతకం ఉండాలి. ఎన్నికల ఖర్చు డిక్లరేషన్పై అభ్యర్థిసంతకం చేయాలి. ఈవిధంగా నిబంధనలను పాటించి నామినేషన్ల కార్యక్రమానికి సహకరించాలని అధికారులు కోరారు.

## వికలాంగుడికి త్రి వీలర్ వాహనం పంపిణీ

***నేరేడుచర్ల నవంబర్ 28 ప్రభాతవార్త***

జనాల్ దిన్న గ్రామానికి చెందిన నిరుపేద కార్పెంటర్ కేశవరపు శ్రీనివాస చారి మోటార్ సైకిల్ ప్రమాదం లో ఒక కాలు విరిగిపోయివికలాంగుడై మంచానికే పరిమితమై జీవనం కొనసాగించలేక పోవడంతో తన వృత్తి కొనసాగించడానికి మోటార్ సైకిల్ కావాలని అడగ డంతో శుక్రవారం త్రీ వీలర్ వాహనాన్ని బి ఆర్ఎస్ నాయకుడు రాపోలు నవీన్ కుమార్ దాతల సహకారంతో అందజేశారు, నవీన్ కుమార్ మాట్లాడుతూ వ్యక్తిగతంగా ఎన్ని కష్టాల్లో ఉన్నా సరే పక్కవారికి సాయం చేసేందుకు సమయం కేటాయించిన వారే నిజమైన శక్తివంతులు అని సహాయం చెయ్యడం లో ఎప్పుడు అందరు ముందు వరుసలో ఉండాలి అని కోరారు ఈ కార్యక్రమం లో పెన్షనర్ సంఘం అధ్యక్షులు పూర్ణ చంద్రా రెడ్డి,లయన్స్ క్లబ్ మాజీ మండల అధ్యక్షులు జీలకర్ర రామస్వామి, మడూరి కార్తీక్, కర్రీ సతీష్ రెడ్డి, కర్రీ సూర్యనారాయణ రెడ్డి,యాడవెల్లి చంద్రయ్య,పల్లెపంగ నాగరాజు, ఆర్ ఎంపీ అరె శ్రీకాంత్,జుజ్జురి బుచ్చి బాబు, దారం వెంకన్న, పిలిప్, ఇంజమూరి శంకర్, షేక్ నాగుల్ మీరా, నాగరాజు తదితరులు పాల్గొన్నారు




## 6 నామినేషన్ స్వీకరణ కేంద్రాల ఏర్పాటు.

**నేరేడుచర్ల నవంబర్ 28 ప్రభాతవార్త**



గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా నేరేడుచర్ల మండలంలోమూడవవిడత జరగనున్న పంచాయతీ ఎన్నికలకు ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను శుక్రవారం ఎండిఓ సోమ సుందర్ రెడ్డి పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 19 గ్రామ పంచాయతీలకు గాను 6 నామినేషన్ స్వీకరణ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు, దిర్శించర్ల గ్రామపంచాయతీలో దిర్శించర్ల, రోళ్లవారిగూడెం, కందుల వారి గూడెం, చిల్లేపల్లిలో చిల్లేపల్లి, బోడలు దిన్న, బూర్గుల తండా, పులగం బండ తండా, పెంచికలదిన్నెలో పెంచికల్ దిన్న, వైకుంఠాపురం, జానలదిన్న, ఫతేపురంలో బక్కయ్య గూడెం, పత్తేపురం, లాల్ లక్ష్మీపురం, మేడారం ముకుందాపురం లో ముకుందాపురం, దాచారం,ఎల్లారం, సోమవరంలో సోమవరం, కల్లూరు గ్రామ పంచాయతీల నామినేషన్లను స్వీకరించనున్నట్లు వెల్లడించారు, పోటీ చేసే అభ్యర్థులు గుర్తింపు పొందిన బ్యాంకులలో సేవింగ్స్ ఖాతా గాని కరెంట్ ఖాతా గాని పోస్ట్ ఆఫీస్ లో గాని ప్రత్యేక ఖాతాను ఏర్పాటు చేసుకోవాలని కోరారు

## సమూహిక సహస్రనామ కుంకుమార్చనలు

**మేళ్ళచెర్వు నవంబర్ 28 ప్రభాత వా ర్త**



స్థానిక శ్రీ దుర్గాదేవి, శ్రీగోదా భూనీల సమేత శ్రీవేంకటేశ్వరస్వామి శ్రీనగర్ కాలని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి ప్రియానగర్ శ్రీకోదండరామ స్వామి ఆలయాలలో శుక్రవారం అమ్మవార్లకు సామూహిక సహస్రనామ కుంకుమార్చనలు, అభిషేకములు, మంగళహారతులు, దైవనామ స్మరణ భజనలు, గుడిసేవలు, అనేక ఆరాధనలు, విశేష పూజలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కార్య నిర్వహణాధికారి కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ, యాతవాకిళ్ళ భానుకిర ణ్ శర్మ, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, భట్టర్ శేషు, స్వర్ణయాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్య, మారేపల్లి పవన్ కుమారాచార్యులుతో పాటు అధిక సంఖ్యలు భక్తులు పాల్గొన్నారు.

## వైభవంగా పవళింపుసేవా మహోత్సవం

**మేళ్ళచెరువు నవంబర్28ప్రభాతవార్త:**

మండలంలోని వెల్లటూరు గ్రామములో నూతనంగా నిర్మించిన శ్రీలక్ష్మీ తిరుపతమ్మ సమేత గోపయ్యస్వామి ఆలయంలో శుక్రవారం విగ్రహప్రతిష్ట, కళ్యాణమహోత్స వ కార్యక్రమాలలోభాగంగా పవళింపుసేవామహోత్స వం, అభిషేకములు, అర్చనలు, హారతులు, దైవనామస్మరణ భజనలు, అన్నప్రసాద వితరణ, గ్రామోత్స వ కార్యక్రమాలు, అంకమ్మ, పోతురాజు, జంటనాగుల నూతన విగ్రహాలకు ప్రత్యేక పూజలు అంగరంగవైభోగంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## ప్రొసెటింగ్ ఆఫీసర్లకు శిక్షణ కార్యక్రమం



తుర్కపల్లి, నవంబర్ 28 ప్రభాతవా ర్త

గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి ప్రొజెటింగ్ ఆఫీసర్లకు తుర్కపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఎన్నికల అధికారి , అడిషనల్ డిఆర్డిఓ గుర్రం సురేష్ మాట్లాడుతూ ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లెంకల గీతారెడ్డి, ఎంపీఓ వెంకటేశ్వర్లు, మాస్టర్ ట్రైనర్స్ అశోక్, నాగిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు

## రేణికుంట నుండి జీరో నామినేషన్లు.

రాజాపేట, నవంబర్ 28, ప్రభాతవార్త :

రాజాపేట మండలంలోని 23 గ్రామపంచాయతీలకు రెండవ రోజు శుక్రవారం గ్రామపంచాయతీలకు 56 నామినేషన్లు సర్పంచ్ పదవులకు దాఖలు కాగా 206 వార్డులకు కాను 95 నామినేషన్లు వచ్చినట్టు ఎంపీడీవో నాగవేణి తెలిపారు. కాగా రేణిగుంట గ్రామము నుండి సర్పంచి పదవికి ఒక్క నామినేషన్ కూడా రాకపోగా, 10 వార్డులకు కూడా ఒక నామినేషన్ కూడా రాలేదని అధికారి తడక రమేష్ చెప్పారు. అంతేకాకుండా మల్ల గూడెం గ్రామంలోని ఆరు వార్డులకు, బేగంపేట గ్రామంలోని 10 వార్డులకు, పారుపల్లి గ్రామంలోని 10 వార్డులకు, లక్ష్మక్క పల్లి గ్రామంలోని ఆరు వార్డులకు కూడా ఒక్క నామినేషన్ కూడా రాలేదని ఆయా క్లస్టర్లలోని అధికారులు చెప్పారు. దీంతో చివరిరోజైన శనివారం అధిక సంఖ్యలో నామినేషన్లు దాఖలు అయ్యే అవకాశాలు ఉన్నాయి.

## ప్రభుత్వం గ్రామపంచాయతీలకు నిధులు ఇవ్వకపోవడం దురదృష్టకరం



తుర్కపల్లి, నవంబర్ 28 ప్రభాతవా ర్త

కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచాయతీలకు నిధులు ఇవ్వకపోవడం దురదృష్టకరమైన విషయమని బిజెపి జిల్లా అధ్యక్షుడు ఉట్కూరు అశోక్ గౌడ్ అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుర్కపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచులు వార్డు సభ్యులుగా బిజెపి అభ్యర్థులు పోటీ చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్ ,రాష్ట్ర నాయకులు యాట పెంటయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల సైదులు, ఆకుల రమేష్, చాంద్ పాషా ,కందుకూరి చిన్న చలమయ్య, దొంకెన రాజు గౌడ్, గుండెబోయిన మల్లేశం, ఆకుల భాస్కర్ ,కందుకూరి వేణు, పర్వతాలు, నాయకులు పాల్గొన్నారు

## ముగిసిన పాఠశాల క్రీడా పోటీలు

కోదాడ టౌన్ నవంబర్ 28 ప్రభాతవార్త

స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పీఎం శ్రీ పాఠశాల క్రీడా పోటీలు శుక్రవారం ముగిశాయి. ఈ సందర్భంగా వివిధ క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులను ఉద్దేశించి ఎంఈఓ సలీం షరీఫ్ మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కల్పిస్తాయని తెలిపారు. విద్యార్థులు విద్యతో పాటు తమకు ఆసక్తి కలిగిన క్రీడలలో నైపుణ్యామ్ సాధించి జాతీయస్థాయి క్రీడాకారులుగా ఎదగాలని సూచించారు. ఈ సందర్భంగా కింద క్రీడా పోటీలలో విజేతలైన విద్యార్థులను అభినందిస్తూ క్రీడా స్ఫూర్తితో విద్యార్థులు ముందు కొనసాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను పరిశీలించిన డిసిపి

రాజాపేట, నవంబర్ 28, ప్రభాతవార్త

రాజపేట మండలంలోని పలు నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను డిసిపి ఆకాంక్ష యాదవ్ శుక్రవారం ఆకస్మికంగా పరిశీలించారు. మండల కేంద్రమైన రాజపేటలోని నామినేషన్ల కేంద్రాన్ని పరిశీలించి వివరాలను అధికారి తడక రాజు ద్వారా అడిగి తెలుసుకున్నారు. వెంట మోటకొండూరు ఎస్సై అశోక్ రాజపేట ఎస్సై మైసయ్య ఇతర పోలీసు అధికారులు ఉన్నారు

## యాదగిరిగుట్ట దేవస్థానంలో అమ్మవారి కి ఉంజల్ సేవ.



యాదగిరిగుట్ట, నవంబర్ 28,ప్రభాతవార్త:

యాదగిరి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయంలో శుక్రవారం అండాళ్ అమ్మ వారికి ఊంజలి సేవోత్సవం పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం ఆలయ అర్చకులు నిర్వహించారు. సాయంత్రం వేళ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ఊరేగించారు. అమ్మవారికి మహిళలు మంగళహార తులతో స్వాగతం పలికారు. అమ్మవారిని ప్రధాన ఆలయం నందు అద్దాల మండపంలో అధిష్టింపజేసి ఊంజల్ సేవోత్సవం నిర్వహించారు.

## దీక్ష దివస్ కార్యక్రమాన్ని జయప్రదం చేద్దాం

యాదగిరిగుట్ట, నవంబర్ 28,ప్రభాతవార్త:

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం నవంబర్ 29న తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు దిగారు దానికి నిదర్శనంగా దీక్ష దివస్ కార్యక్రమం నిర్వహిచబడుతుంది. యాదగిరిగుట్ట, నవంబర్ 28,ప్రభాతవార్త:మాజీ ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్ర సాధకుడు తెలంగాణ జాతిపిత కెసిఆర్ ప్రత్యేక తెలంగాణ కోసం ఆమరణ నిరాహార దీక్షకు దిగిన రోజు నవంబర్ 29, ఈ సందర్భంగా ఈనెల 29 శనివారం రోజున దీక్ష దివస్ కార్యక్రమాన్ని భారీ ఎత్తున బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నాం. ఉదయం 9 గంటల వరకు యాదగిరిగుట్ట పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్దకు తెలంగాణ శ్రేణులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకోవాలి. అక్కడ తెలంగాణ తల్లికి పూలమాలవేసి నివాళులు అర్పించి కెసిఆర్ చేసిన త్యాగాలను గుర్తు చేసుకోవడం జరుగుతుంది. ఆ తర్వాత అక్కడి నుండి భువనగిరి పట్టణంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం, రైతు బజార్ వద్ద జరిగే దీక్ష దివస్ కార్యక్రమానికి ఉదయం 10 గంటల వరకు తరలి వెల్లి అక్కడ, తెలంగాణ వచ్చుడో ..కేసీఆర్ సచ్చుడో...అంటూ తెలంగాణ జాతిపిత కెసిఆర్ చావు నోట్లో తలపెట్టి మృత్యువుకు ఎదురొడ్డి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన త్యాగాలను తెలంగాణ రాష్ట్ర సాధనకు ఆయన చేసిన కృషిని నెమరు వేసుకుంటూ ఆయన ఆమరణ నిరాహార దీక్షకు దిగిన రోజైన నవంబర్ 29న దీక్ష దివస్ కార్యక్రమాన్ని భారీ ఎత్తున విజయవంతం చేసేందుకు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు యాదగిరిగుట్ట మున్సిపల్ పరిధిలోని పార్టీ వార్డు అధ్యక్షులు, యువజన విద్యార్థి, మహిళా విభాగాల నాయకులు, కార్యకర్తలు,పార్టీకి చెందిన తాజా మాజీ, మాజీ ప్రజాప్రతినిధులు మాజీ వైస్ చైర్మన్ కౌన్సిలర్లు , కో ఆప్షన్ మెంబర్లు , యువజన మహిళ రైతు విభాగాల ప్రతిని ధులు ప్రతి ఒక్కరు ఉదయం 9 గంటల వరకు తెలంగాణ తల్లి విగ్రహం వద్దకు పెద్ద ఎత్తున చేరుకోగలరని కోరుచున్నాము .బిఆర్ఎస్ పార్టీ నాయ కులు కార్యకర్తలు సానుభూతిపరులు అభిమానులు పెద్ద ఎత్తున తరలిరా వాలని యాదగిరిగు ట్టబిఆర్ఎస్ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి కోరారు.

## సర్పంచ్ అభ్యర్థిగా నవీన్ నామినేషన్

ఆలేరు, నవంబర్ 28,ప్రభాతవార్త




ఆలేరు మండలం శర్బనపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన నాయకులు బుగ్గ నవీన్ శారజీపేట క్లస్టర్ నామినేషన్ కేంద్రంలో సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గ్రామ ప్రజలు నన్ను ఆశీర్వదిస్తే అభివృద్ధి పనుల తో పాటు నిరుద్యోగులకు ఉపాధి హామీ కల్పిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం లో బుగ్గ స్వామి,నరేష్ తదితరులు పాల్గొన్నారు




## వరి కొయ్యలు కాల్చొద్దని రైతులకు అవగాహ న

ఆలేరు, నవంబర్ 28,ప్రభాతవా ర్త



ఆలేరు మండలం మందనపల్లి గ్రామంలో ఎఫ్ పి ఓ ఆధ్వర్యంలో రైతులకు వరికొయ్యలను కాల్చడం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ వరి కొయ్యలకు నిప్పుపెడితే భూమి సారం తగ్గిపోతుందని, ప్రకృతి సమతుల్యం దెబ్బతింటుందని తెలిపారు. భూమిలో ఉన్న కోట్లాది సూక్ష్మజీవులు నశించి భూములు నిస్సారమవుతాయన్నారు. పైగా పొగవలన వాయు కాలుష్యం పెరిగి శ్వాసకోశ సంబంధిత వ్యాధులు రావచ్చని హెచ్చరించారు. రైతు సోదరులు వరికొయ్యలను కాల్చకుండా దుక్కిలో కలిపి దున్ని, సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ వాడితే కొయ్యలు త్వరగా కుళ్లి భూమిలో కార్బన్ పదార్థం పెరిగి సారవంతమవుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, ఏ ఈ ఓ సాకేరా, ఎఫ్ పి ఓ చైర్మన్ స్వామి, మహేష్, మంజులతో పాటు మహిళా రైతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుండి బీ ఆర్ స్ లోకి చేరికలు

రాజాపేట, నవంబర్ 28, ప్రభాతవా



రఘునాథపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ పాల సంఘం చైర్మన్ గొౖరెంకల సత్యనారాయణ, బత్తేమ్ సిద్దులు, గొౖరెంకల కిషన్ లు ఇతరులు గుర్రం సత్యనారాయణ, కలకుంట్ల యాదగిరి తదితరులు గ్రామ శాఖ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీలో శుక్రవారం చేరారు. వారిని టిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్, మాజీ సర్పంచులు గుర్రం సిద్ధిరాములు, రామిండ్ల నరేందర్, గ్రామ శాఖ అధ్యక్షులు కొండం రాజు, కటకం వెంకటేశం, పల్లె ప్రవీణ్, గౌడ్, భోగరాజు, పొట్ట బత్తిని మల్లికార్జున్, బొద్దుల వెంకటేశం, కలకుంట్ల పోచయ్య, కొమురయ్య, బత్తం కనకరాజు, బత్తెం సిద్ధి రాములు, పార్టీ సీనియర్ నాయకులు పార్టీ యువజన నాయకులు పాల్గొన్నారు... బొందుగుల గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, పాల సెంటర్ చైర్మన్ పయ్యావుల ఎల్లయ్య, బొచ్చు కనకయ్య లు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు గోపగాని యాదగిరి గౌడ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు కొమ్ము పాండు, ఇప్పసిద్ధులు. కట్ట శంకర్, ఎండీ అబిద్, గొల్లూరి శ్రీకాంత్, భగవాన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధులు సమర్ధవంతంగా నిర్వహించాలి

రాజాపేట, నవంబర్ 28, ప్రభాతవార్త :

గ్రామ పంచాయతీ ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి సిబ్బందికి పిలుపునిచ్చారు. శుక్రవారం మండలం లోని వి ఎస్ జి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఉపాధ్యాయులకు పిఓ ట్రైనింగ్ 110 మంది ఉపాధ్యాయులుకు సూచనలు సలహాలు ఇచ్చారు. కార్యక్ర మంలో మాస్టర్ ట్రైనర్స్ సత్తిరెడ్డి, ఉదయ్ కుమార్, మండల అభివృద్ధి అధికారి కె. నాగవేణి, మండల విద్యాధికారి చందా రమేష్, పంచా యతీ అధికారి కిషన్కార్యాలయ సిబ్బంది పర్యవేక్షకులు ఇన్నారెడ్డి పాల్గొన్నారు.

## చెక్ పోస్ట్ ను పరిశీలించిన. ఆర్ డి ఓ

ఆలేరు, నవంబర్ 28,ప్రభాతవా ం

రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కందిగడ్డ గ్రామపంచాయతీ శివారులోని జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన బోర్డర్ చెక్పోస్టను భువనగిరి ఆర్ డి ఓ కృష్ణ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగాఎన్నికల నిబంధనల అమలు, పర్యవేక్షణ చర్యలను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆలేరు ఎస్ హెచ్ ఓ యాలాద్రి, తహసీల్దార్ వి. ఆంజనేయులు, ఎంపీడీఓ సత్య ఆంజనేయ ప్రసాద్, మున్సిపల్ మేనేజర్ జగన్, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి.

## మారసాని చంద్రకళ ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యు) జిల్లా అధ్యక్షురాలు

*తిరుమలగిరి నవంబర్ 28 ప్రభాతవా*

తిరుమలగిరి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రగతిశీల మహిళా సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు మారసాని చంద్రకళ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు శుక్రవారం నాడు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, ప్రగతిశీల మహిళా సంఘం సభ్యులు సందర్శించారు . ఆరోగ్య కేంద్రంలో నెలకొన్న సమస్యలను మండల తాసిల్దార్ ఆఫీసులో డిప్యూటీ తహసిల్దార్ జానీ మొహమ్మద్ దృష్టికి తీసుకు వెళ్లి వినతి పత్రం ఇచ్చారు .ఈ సందర్భంగా పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ మారసాని చంద్రకళ మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రంలో అనేక సమస్యలు తమ దృష్టికి వచ్చాయని ఆమె అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు మంచినీటి సౌకర్యం లేదు, అలాగే వాడకం నీరు కూడా కొరత ఉంది అన్నారు. టాయిలెట్స్ బాత్రూమ్స్ నిరుపయోగంగా పడి ఉన్నాయి. రోగులకు స్టాఫ్ కు అందరికీ కలిపి ఒకటే బాత్ రూమ్ ఉంది. దీనితో మహిళలు అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారని ఆమె ఆవేదన చెందారు. రోగులకు సరిపడా పడకలు లేవు, ఉన్న పడకలు కూడా శుభ్రంగా లేవు. అలాగే మహిళలకు ఇంజక్షన్స్కు ప్రత్యేక గది ఏర్పాట్లు లేదని ఆమె అన్నారు. ఇన్ వార్డు, కట్లు కట్టే గది మహిళలకు ఇంజక్షన్లు చేయడం అన్నీ ఒకే గదిలో జరుగుతున్నాయని ఆమె ఆవేదన చెందారు. అదే విధంగా ఎంతో పరిశుభ్రంగా ఉండాల్సిన స్టెరిలైజేషన్ రూము అపరిశుభ్రంగా ఉండటమే కాక నిరూపయోగంగా పడి ఉందని ఆమె ఆవేదన చెందారు. మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ పోస్టు ఖాళీగా ఉండటంతో పేషెంట్లు అనేక రకాల ఇబ్బందులకు గురి అవుతున్నారు. అదేవిధంగా మందుల కొరత తీవ్రంగా ఉందని అన్నారు. కనీసం బీపీ టాబ్లెట్ ఇవ్వమంటే ఇవ్వకుండా కేవలం కాల్షియం టాబ్లెట్ ఇచ్చి పంపడం జరుగుతుంది. అంతేకాకుండా ఎంపిహెచ్ఏ లను గత 18 సంవత్సరాల నుంచి ఉపయోగించుకుంటూ కూడా వారిని పర్మినెంట్ చేయకపోవడంతో వాళ్లంతా మానసిక ఆందోళనలో ఉన్నారని ఆమె అన్నారు. నాలుగవ తరగతి ఉద్యోగస్తులు లేకపోవడం వలన హాస్పిటల్ వాతావరణం మొత్తం అపరిశుభ్రంగా ఉండటంతో, రోగాలతో వచ్చిన జనానికి, సరికొత్త రోగాలు అంటుకునే పరిస్థితి ఉందని ఆమె తెలియజేసినారు. కావున ప్రభుత్వం వెంటనే స్పందించి హాస్పటల్లో సౌకర్యాలు కల్పించి, పేద ప్రజలకు ప్రభుత్వ వైద్యాన్ని అందుబాటులోకి తీసుకురావాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. లేదు ఎడల, ముున్ముందు మా సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆమె హెచ్చరించినారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షురాలు సూరం రేణుక, జిల్లా కమిటీ సభ్యులు ఐతరాజు పద్మ, నాయకులు జానీ బేగం, చాగంటి నర్సమ్మ, దాసరి లక్ష్మి ్ర, షేక్ రహిమతి తదితరులు పాల్గొన్నారు.



## పార్టీలు కాదు.. ప్రజలే నా బలం" - చిల్లంచెర్ల విద్యసాగర్

*జాజిరెడ్డిగూడెం నవంబర్ 28(ప్రభాత వార్త)*



అర్వపల్లి గ్రామానికి చెందిన చిల్లంచెర్ల విద్య సాగర్ పార్టీ రాజకీయాలకు అతీతంగా గ్రామ అభివృద్ధి కోసం పనిచేస్తానని ప్రకటించారు. గత 30 ఏళ్లుగా గ్రామంలో పేదలకు, అవసరమైన వారికి ఎలాంటి స్వార్థం లేకుండా సహాయం చేస్తూ ప్రజల్లో మంచి పేరు సంపాదించుకున్న విద్య సాగర్‌ను గ్రామస్తులు ప్రేమగా "విజ్జన్న" అని పిలుస్తారు. ఈ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు ప్రకటించిన ఆయన మాట్లాడుతూ పార్టీలు కాదు ప్రజలే తన బలం, నేను మీ ఇంటి బిడ్డను, మీ ఆశీర్వాదం ఉంటే ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి అర్వపల్లిలో ఉన్న తాగునీటి సమస్య, డ్రైనేజీ సమస్యలు, యువతకు ఉపాధి అవకాశాలు, ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు సమయానికి చేరేటట్లు కృషి చేస్తానని తెలిపారు .లక్ష్మి ్రనర్సింహస్వామి దేవాలయ చైర్మన్‌గా ఐదు సంవత్సరాల పాటు సేవలు అందించానని, అప్పుడూ ఇప్పుడు కూడా సేవనే తనకు ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు. మన ఊరు మన గుడి, మన అభివృద్ధి మన చేతుల్లోనే ఉందని వివరించారు. అదే సందర్భంగా హమాలీలతో మాట్లాడుతూ !! "మీ కుటుంబంలో ఒకరిగా, మీ అన్నగా ఎప్పుడూ మీ సమస్యల సమయంలో ముందుండి తోడుగా నిలిచాను. ఎప్పుడైనా మీరు ఎదుర్కొన్న ఇబ్బంది నాది అన్న భావంతో చూసుకున్నాను. ఈ ప్రేమ, విశ్వాసం అదే విధంగా కొనసాగించేందుకు మీ ఆశీర్వాదం అవసరం. నాకు విజయం కాదు, మీ అభిమానం గొప్పది. అందుకే భారీ మెజారిటీతో నన్ను గెలిపించాలని కోరుకుంటున్నాను" అని విజ్జన్న అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, అభిమానులు, స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన తహసిల్దార్ దయానందం

*తుంగతుర్తి. నవంబర్ 28. ప్రభాతవా*

గ్రామపంచాయతీ సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికల్లో భాగంగా శుక్రవారం తుంగతుర్తి మండల వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఎన్నికల నామినేషన్ ప్రక్రియను మండల తహసిల్దార్ దయానందం మండల పరిధిలోని వెంపటి ,అన్నారం గ్రామాలలో ఏర్పాటు చేసిన క్లస్టర్ నామినేషన్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్ కేంద్రాలను పరిశీలించి ఎన్నికల రిటర్నింగ్ అధికారులను పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ల ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని రిటర్నింగ్ అధికారులకు ఆదేశించారు. అనంతరం తాహసిల్దార్ మాట్లాడుతూ... గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రజాస్వామ్య పండుగ అని, ప్రతి అభ్యర్థి నిబంధనలను పాటిస్తూ సమయానికి నామినేషన్లు దాఖలు చేయాలని సూచించారు. నామినేషన్ ప్రక్రియలో అర్హత పత్రాలు కౌంటింగ్ సంతకాలు, డిపాజిట్ మొత్తం వంటి అంశాలలో ఎలాంటి తప్పులు జరగకుండా అధికారులు పూర్తిస్థాయిలో జాగ్రత్తలు తీసుకుంటున్నారని తెలిపారు. ఏ పార్టీ అభ్యర్థి అయిన లేదా కార్యకర్తలు శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,రిటర్నింగ్ అధికారులు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.



## ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ సజావుగా జరిగేలా అధికారులు చూడాలి.

*తుంగతుర్తి. నవంబర్ 28. ప్రభాతవా*

గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్ల ప్రక్రియ సజావుగా జరిగేలా అధికారులు చూడాలని ఆర్డీవో వేణుమాధవరావు సూచించారు. శుక్రవారం తుంగతుర్తిలోని గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన ఎన్నికల నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడుతూ ఎన్నికల బరిలో నిలబడే అభ్యర్థుల నుంచి ఇంటి పన్ను, బ్యాంకు అకౌంట్ తదితర వివరాలను ఏ విధంగా తీసుకుంటున్నారని అడిగి తెలుసుకున్నారు. వారి వెంట తహశీల్దార్ దయానందం ఉన్నారు.



# సూర్యాపేట వార్త



## రెండవ రోజు మందకోడిగా నామినేషన్లు.

*తిరుమలగిరి నవంబర్ 28 ప్రభాతవార్త*

గ్రామపంచాయతీ ఎన్నికలు సందర్భంగా శుక్రవారం రెండవ రోజు గ్రామపంచాయతీ సర్పంచ్ ల పదవి నామినేషన్ల ప్రక్రియ మందకోడిగా కొనసాగింది. సాగింది ఉదయం నుండి నుండి మధ్యాహ్నం సమయం



దాకా ఎవరూ రాకపోవడంతో నామినేషన్ల స్వీకరణకు ఏర్పాటు చేసిన క్లస్టర్లన్నీ నిర్మాణుష్యంగా కనిపించాయి. మధ్యాహ్నం మూడు గంటల తరువాత కొంత సందడి వాతావరణం నెలకొన్నాయి. నామినేషన్ల స్వీకరణలో మొండి చింత తండా రెండు జలాల్పురం ఒకటి కోటియా తండా ఒకటి తాటిపాముల ఒకటి తొండ ఒకటి మామిడాల ఒకటి సర్పంచ్ నామినేషన్లు స్వీకరించడం జరిగిందని, వార్డు సభ్యులకు ఎలాంటి నామినేషన్లు దాఖలు కాలేదని ఎన్నికల రిటర్నింగ్ మండల స్పెషల్ ఆఫీసర్ రమేష్ బాబు తెలిపారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు వారు బందోబస్తు ఏర్పాటు.

## అర్వపల్లి గ్రామ సర్పంచ్‌గా మొదటి నామినేషన్ దాఖలు చేసిన సాయిని మనోహర్

*జాజిరెడ్డి గూడెం నవంబర్ 28 (ప్రభాత వార్త)*

జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లి గ్రామ పంచాయతీకి సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయిని మనోహర్ ముదిరాజ్ తొలి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ "గత పది సంవత్సరాలుగా తుంగతుర్తి నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా పార్టీ కోసం కష్టాలు, వ్యయ ప్రయాసలు, అవమానాలు ఎదుర్కొంటూ పార్టీని బలపరిచేందుకు పనిచేశాను. కానీ ఇప్పుడు కొత్తగా వచ్చే వారికి ప్రాధాన్యం ఇవ్వడం సరికాదు. నిజంగా కష్టపడి పార్టీ కోసం పనిచేసిన మాకు అవకాశాలు ఇవ్వాలని కోరుతున్నాను" అన్నారు. అలాగే, రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని వాగ్దానం చేసినందున, ఈసారి జనరల్ స్థానంలో బీసీ వర్గానికి న్యాయం చేయాలని యువజన కాంగ్రెస్, పార్టీ కార్యకర్తలు మరియు బీసీ సంఘాలు కోరుతున్నాయని తెలిపారు. "పార్టీ మద్దతు ఉంటుందనే నమ్మకంతో నామినేషన్ వేశాను. అర్వపల్లి గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాల కల్పన, మహిళల సాధికారత కోసం కృషి చేస్తాను" అని మనోహర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, బీసీ సంఘాలు, గ్రామ పెద్దలు, అభిమానులు పాల్గొన్నారు.






# సీపీఎం, బీఆర్ఎస్ మైత్రి

## పంచాయతీ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుస్తాం

### పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల,సీపీఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్

ఏదులాపురం మున్సిపాలిటీ, ప్రభాతవార్త

పాలేరు నియోజకవర్గంలో సీపీఎం,బీఆర్ఎస్ పొత్తులో ఎన్నికలకు వెళుతుందని పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి,సీపీఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ అన్నారు. మండలంలోని పోలేపల్లి గ్రామం వద్ద గల సీఎంఆర్ ఫంక్షన్ హాల్ లో సీపీఎం,బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ...ఎన్నికల్లో సమిష్టిగా పనిచేసి అధికార పార్టీకి ధీటుగా సమాధానం చెప్పాలని



కార్యకర్తలకు సూచించారు.కార్యకర్తలు ఎటువంటి భేషజాలకు పోకుండా సోదర భావంతో మెలిగి ఓట్లు క్రాస్ అవ్వకుండా అభ్యర్థులను



గెలిపించాలని కోరారు. ఖమ్మం రూరల్ మండలంలోని 21 పంచాయతీల్లో 17 పంచాయతీల్లో బీఆర్ఎస్,నాలుగు పంచాయతీల్లో సీపీఎం పోటీ చేస్తుందని తెలిపారు. మండలంలోని ఎం.వెంకటాయపాలెం,కాచిరాజు గూడెం,పొన్నెకల్లు, ఆరెకోడు గ్రామ పంచాయతీలల్లో సీపీఎం పోటీ చేస్తుందని,మిగిలిన 17 పంచాయతీల్లో బీఆర్ఎస్ పోటీ చేస్తుందని తెలిపారు.గ్రామాల్లో కార్యకర్తలు సమన్వయం చేసుకొని అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ అనేక హామీలతో అధికారం చేపట్టి ప్రజలను నట్టేట్ట ముంచిందని విమర్శించారు.ఆరు గ్యారెంటీలని చెప్పి ఒక గ్యారెంటీ మాత్రమే ఫ్రీ బస్ అమలు చేశారని,మిగతా ఐదు గ్యారంటీల ఊసే లేదన్నారు.కార్యకర్తలంతా కాంగ్రెస్ వైఫల్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి సీపీఎం,బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపులకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఎం ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి ఉరడీ సుదర్శన్ రెడ్డి,బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్,మాజీ జడ్పీటీసీ యండపల్లి వరప్రసాద్,మాజీ వైస్ ఎంపీపీ గుడిబోయిన దర్గయ్య,సీపీఎం నాయకులు నంద్ర ప్రసాద్, పీ.మోహన్ రావు,ప్రతాపనేని వెంకటేశ్వర్లు, వడ్లమూడి నాగేశ్వరరావు, పీ.సంగయ్య పాల్గొన్నారు.

## హోమ్ గార్డ్ కిషన్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన పోలీసులు



నాగార్జునసాగర్ ప్రభాతవా ర్త నవంబర్ 28:

నాగార్జునసాగర్ పట్టణ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తు హోంగార్డు కిషన్ నాయక్ గతంలో మరణించిన విషయం తెలిసిందే,శుక్రవారం పట్టణ పోలీసుల విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అందరూ కలిసి 91,500, రూపాయల ఆర్థిక సహాయాన్ని కిషన్ నాయక్ కుటుంబ సభ్యులకు సర్కిల్ సీఐ,శ్రీను నాయక్,ఎస్ఐ ముత్తయ్య సమక్షంలో కిషన్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేసి సాటి ఉద్యోగిపై మానవత్వం చాటుకున్నారు,ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ,పోలీస్ డిపార్ట్మెంట్ ఒక కుటుంబంలా ఉంటుందని,కష్టకాలంలో ప్రతి ఒక్కరికీ అండగా నిలవడం తమ బాధ్యత అని పేర్కొన్నారు.విధి నిర్వహణలో కిషన్ నాయక్ అందించిన సేవలను ఆయన గుర్తు చేసుకున్నారు,సహోద్యోగి పట్ల పోలీస్ సిబ్బంది చూపిన అభిమానం ఆదర్శనీయంగా పట్టణంలో నిలిచింది ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

గరిడేపల్లి, నవంబర్ 28, ప్రభాతవార్త :



మండల పరిధిలోని పొనుగోడు గ్రామ శివారులో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు అందించిన వివరాల ప్రకారం పెన్ పహాడ్ మండలం దూపాడు గ్రామానికి చెందిన పిన్నాని అనిల్ (33) గరిడేపల్లి నుంచి మోటార్ సైకిల్ పై దూపాడు వెళుతుండగా పొనుగోడు గ్రామ శివారులోని హెచ్ పి పెట్రోల్ బంకు సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అనిల్ అక్కడికక్కడే మృతి చెందాడు. అనిల్ కు ఏడాది క్రితం వివాహమైందని భార్య ఎనిమిది నెలల కూతురు ఉందని తెలిపారు. మృతుడు అనిల్ తండ్రి కృష్ణయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఏ ఎస్ ఐ జగన్నాథం తెలిపారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో అష్టోత్తర శతఘటభిషేకం

రాజాపేట, నవంబర్ 28, ప్రభాతవార్త :

రాజాపేట లోని సుమారు 400 సంవత్సరాల చరిత్ర గల మహిమాన్విత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం మఠం లో శుక్రవారం అష్టోత్తర శతకటాభిషేక కార్యక్రమం పూజలు జరిగాయి. కార్యనిర్వహకులు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ పూజలు నిర్వహించగా, ఆలయ వంశపారంపర్య అర్చక స్వాములు మహంతు సత్యనారాయణ దాస్ వైష్ణవ్ మహంతు రామేశ్వర్ దాస్, వైభవ్ లు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. జీర్ణోద్ధరణ అష్టబంధ మహా కుంభాభిషేకం పూజా కార్యక్రమాల సందర్భంగా పూజలు నిర్వహిస్తున్నారు. రేపే జీర్ణోద్ధరణ మహా సంప్రోక్షణ పూర్వక తిరు కళ్యాణ మహోత్సవం: రాజాపేట లోని అతి పురాతన మహిమాన్విత శ్రీ వెంకటేశ్వర స్వామి మఠం దేవాలయం జీర్ణోద్ధరణ మహా సంప్రోక్షణ పూర్వక తిరు కళ్యాణ మహోత్సవ కార్యక్రమం ఈనెల 30వ, తేదీన ఆదివారం జరగనుంది. అందుకోసం ఆలయ వంశపారంపర్య అర్చక స్వాములు మొహంత్ సత్యనారాయణ దాస్ వైష్ణవ్, రామేశ్వర్ దాస్ వైష్ణవ్, గౌరవ్ లు పూర్తి ఏర్పాట్లు చేశారు. కార్యనిర్వహకులు చలివేదుల వెంకట రామకృష్ణ



ప్రసాద్ శర్మ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఆలయ వంశపారంపర్యంగా అర్చక స్వాములు మహంతు రామేశ్వర్ దాస్ పూర్తిగా బాధ్యతలు తీసుకొని జీర్ణమైన ఆలయ పునరుద్ధరణ చేపట్టారు. దాదాపు పూర్తిస్థాయిలో హైదరాబాదులో తమకు తెలిసిన వారి నుండి విరాళాలు సేకరించి సుమారు 50 లక్షల రూపాయలతో ఆలయ పునర్నిర్మానం చేపట్టారు. 30వ, తేదీన ఆదివారం జీర్ణోద్ధరణ మహా సంప్రోక్షణ పూర్వక శ్రీ శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవం జరుగుతుందని చెప్పారు. ఉదయం 9:30కు ఎదురుకోలు మహోత్సవము



11:30 నిమిషములకు శ్రీ స్వామివారి తెలుగు కళ్యాణ మహోత్సవము, మధ్యాహ్నం 1:30 కు మహదాశీర్వచనం తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు ఉంటాయని కార్యనిర్వాహకులు ఆలయ వంశపారం పర్య అర్చకులు వివరించారు. లోక కళ్యాణార్థం అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా జరిగే శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవమునకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తిలకించి స్వామి కృపకు పాత్రులు కావాలని ఈ సందర్భంగా వారు కోరారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక.

మఠంపల్లి. నవంబర్ 28 ప్రభాతవార్త.



మఠంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెందిన జానపాటి నరేష్ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక కావడం పట్ల శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ షేక్ మోలానా మాట్లాడుతూ ఈనెల 26న సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన వాలీబాల్ పోటీలలో గెలుపొంది రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల ఆయన సంతోషంగా ఉందన్నారు. పాఠశాల పిడి వెంకటేశ్వరరావు ఉత్తమ శిక్షణ అందించి విద్యార్థులను క్రీడలలో రాణించే విధంగా కృషి చేస్తున్నందుకు ఆయనను అభినందించారు అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు నరేష్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో సివి రామకృష్ణ సిహెచ్ గురవయ్య నాగమణి రమేష్ మంజునాథ్ కోటిరెడ్డి సూర్యనారాయణ మూర్తి విజయ మేరీ తదితరులు పాల్గొన్నారు

## నామినేషన్ కేంద్రాల ను పరిశీలించిన ప్రత్యేక అధికారి శిరీష

మునగాల, నవంబర్ 28, ప్రభాతవార్త :

గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ లో భాగంగా రెండవ విడత ఎన్నికలు జరగనున్న మునగాల పరిధిలో ని నామినేషన్ కేంద్రాలను మండల ప్రత్యేక అధికారి డి. శిరీష పరిశీలించారు. ఈ నెల 30 వ తేదీ నుండి నామినేషన్లు ప్రారంభం కానున్న నేపథ్యంలో మండల పరిధిలోని ఆరు గ్రామాల్లో క్లస్టర్లు ఏర్పాటు చేసి 22 గ్రామపంచాయతీల నామినేషన్లు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. నామినేషన్ల ను దాఖలు చేయడానికి కావలసిన ఏర్పాట్లను నిబంధనల మేరకు చేయాలని అధికారులకు సూచించారు. నామినేషన్ లు దాఖలు పూర్తయ్యేంతవరకు సంబంధిత గ్రామాల ప్రజలు సంయమనం పాటిస్తూ సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ , ఎస్సై ప్రవీణ్ కుమార్, కార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధ్యాయులు సత్తార్, వీరబాబు ఆయా గ్రామాల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# దీక్ష దివాస్ ను విజయవంతం చేయాలి.:ఒంటెద్దు

పాలకవీడు,నవంబర్,28, ప్రభాతవర్త

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడిస్తేనే ప్రజలకి అన్ని పథకాలు అద్దుతాయని బిఆర్ఎస్ పార్టీ హుజూర్ నగర్ నియోజకవర్గం సమన్వయకర్త ఒంటెద్దు, నర్సింహారెడ్డి,అన్నారు.పాలకవీడు మండలంలో గుడుగుంట్లపాలెం గ్రామంలో పాలకవీడు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కిష్టిపాటి అంజిరెడ్డి అధ్యక్షతన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమీక్షా సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరు అయిన నియోజకవర్గం సమన్వయకర్త ఒంటెద్దు, నరసింహారెడ్డి, మాట్లాడుతూ వడ్లకి బోనస్ కావాలన్నా ఆరు గ్యారెంటీలు అమలు కావాలన్నా, కాంగ్రెస్ పార్టీని ఓడిస్తేనే అన్ని పథకాలు అమలు అవుతాయని, వంద రోజుల్లో హామీలన్నీ అమలు చేస్తామని ప్రజలని మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వచ్చిన తర్వాత కనీసం ఒక్క పథకాన్ని కూడా సరైన పద్ధతిలో అమలు చేయకుండా ప్రజలని తీవ్ర స్థాయిలో ఇబ్బంది పెడుతుందని



అన్నారు.కెసిఆర్ చచ్చుడు తెలంగాణ ఒచ్చుడో అని రాష్ట్రం కోసం పోరాటం చేసిన ఏకైక మహనీయుడు మాజీ సీఎం కేసీఆర్ అని అన్నారు..ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రాన్ని ఏలుతున్న వ్యక్తి తెలంగాణ రాష్ట్రానికి పూర్తి వ్యతిరేకి అని ఆరోపించారు. నాడు జై తెలంగాణ అనని వ్యక్తి నేడు సీఎంగా ఉన్నాడని..తెలంగాణ నీటి వాటాన్ని అడ్డుకున్న వ్యక్తి ప్రస్తుతం రేవంత్ రెడ్డికి అడ్వైజర్ గా ఉన్నారని,అధికార మదంతో అక్రమ కేసులు పెట్టిస్తూ అమాయకులని ఇబ్బంది పెడుతున్న కాంగ్రెస్ పార్టీకి గ్రామస్థాయిలో కర్రు కాల్చి వాత పెట్టాలని కాంగ్రెస్ పార్టీ ఓటు అడిగేటప్పుడు, యూరియా కొరతని గుర్తుచేయాలని అన్నారు పోయినసారి వడ్ల కొనుగోలు బోనస్ ని గుర్తు చేయాలని అన్నారు. ఏది ఏమైనా కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో పూర్తిస్థాయిలో వ్యతిరేకత ఎదురవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికార ప్రతినిధి పసుపులేటి సైదులు, ఉపాధ్యక్షులు తాటికొండ వెంకట్ రెడ్డి,ఉపాధ్యక్షులు మంద నాగయ్య, ఎస్టి సెల్ అధ్యక్షులు బండవత్ రామారావు, మహిళా అధ్యక్షురాలు ఉబ్బపల్లి మమత, సోషల్ మీడియా అధ్యక్షులు షేక్ మహబూబ్ అలీ, మాజీ మార్కెట్ డైరెక్టర్ రామావత్ అశోక్, మండల నాయకులు. దైద సైదులు, బోగాలా వెంకట్ రెడ్డి, షేక్ నాగుల్ మీరా, పెరుమాళ్ళ సతీష్,లక్ష్మినారాయణ,మునగల సైదిరెడ్డి, రూపావత్, రమేష్ ,సత్యనారాయణ రెడ్డి, కృష్ణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వ వైఫల్యం

హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 28, ప్రభాతవార్త :

రాష్ట్రంలో పదవి విరమణ చేసిన ప్రభుత్వ పెన్షనర్ల సమ స్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని మండల ప్రభుత్వ పెన్షనర్ల సంఘం గౌరవ అధ్యక్షు డు అంకతి అప్పయ్య అన్నారు. శుక్రవారం రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యో గ పెన్షనర్ల కార్యాలయం లో పెన్షనర్ల సామూహిక జన్మదిన వేడుకల సమావేశం సంఘం అసోసియేట్ అధ్యక్షులు ఎం. ఎస్.ఎన్ రాజు అధ్యక్షతన నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ ఉద్యోగు ల ఐదు డిఏలు పెండింగ్ లో పెట్టిన ఘనత తెలంగాణ ప్రభు త్వానికే దక్కిందని అన్నారు. ప్రభు త్వ ఉద్యోగుల పట్ల పాలక ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మానుకొని ప్రభుత్వ పరిపాలన సక్రమంగా నిర్వహించేలా చర్య లు తీసుకోవాలన్నారు. వెంటనే పిఆర్సి అమలు చేయాలని కోరారు. పెన్షనర్లకు ప్రభుత్వ ఇచ్చిన హామీల గడువు పూర్తయి న ఇంతవరకు వాటిని అమలు చేసే పరిస్థితి లేకుండా పోయింద న్నారు. ఈ సమావేశం లో పెన్షనర్లు పారేపల్లి గురవయ్య,, ఎం బాబురావు, అల్వాల చంద్ర య్య, ఎం జగన్నాథచార్యులు జన్మదిన సందర్భంగా శాలువా లు మెమోంటోలతో సత్కరించా రు. ఈ కార్యక్రమంలో పెన్షనర్లు ఎంపీ దేవదానం, నారపరాజు వెంకటేశ్వరరావు, కెవిఎన్ మూ ర్తి, తాటి ప్రభాకర్ రెడ్డి, ఎస్ లలి త, లక్ష్మయ్య, ముక్క మధు, రామలక్ష్మి తదితరులు పాల్గొ న్నారు

# రజక వృత్తిదారుల సమస్యలు పరిష్కరించాలి

హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 28, ప్రభాతవార్త :

దశాబ్దాలుగా రజక వృత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి వారికి సామాజిక భద్రత కల్పించాలని రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య కోరారు. హుజూర్నగర్హుజూర్ నగర్ పట్టణంలోని ప్రజా సంఘా ల కార్యాలయంలో సూర్యా పేట జిల్లా రజక వృత్తిదారు ల సంఘం జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన రజక వృత్తిదారులు గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ఆర్థికంగా సామాజికంగా వెనుకబాడుతనంతో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జనాభా ప్రకారం స్థానిక ఎన్నికల్లో సర్పంచ్ వార్డు సభ్యులలో రిజర్వేషన్



పూర్తిస్థాయిలో కనిపించాలని కోరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం వెంటనే చట్టం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కామారెడ్డి ఎన్నిక రాష్ట్ర ప్రభుత్వం కామారెడ్డి ఎన్ని కల్లో ఇచ్చిన హామీ మేరకు వృత్తిదారులకు రూ 10 లక్షల రుణం అందించా లని డిమాండ్ చేశారు. 102 జీవో ప్రకారం వృత్తి కాంట్రాక్టును రజక మృతిదారులకే కల్పించా లని కోరారు. రజక ఫెడరేషన్ కు పాలకవర్గం ఏర్పాటు చేసి ఉచిత విద్యుత్ పథకం కల్పించి నిధులు విడుదల చేయాలన్నారు. సీని యర్ ప్రజా సంఘాల నాయకు లు నాగారపు పాండు మాట్లా డుతూ అసంఘటిత సంఘటిత కార్మికుల మాది రిగా రజక వృత్తి దారులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా లు గుర్తించి కనీస వేతన చట్టం అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు శీలం శ్రీను పల్లె వెంక ట రెడ్డి, పోసనబోయిన హుస్సే న్, దుగ్గి బ్రహ్మం, ఇందిరాల మురళి, బండి గోపి, దుగ్గి నరసింహ, పి అంజి, పాలేల్లి ముత్తయ్య, అలాగే ఈ సందర్భం గా జిల్లా రజక వృత్తిదారుల కమిటీ కన్వీనర్ గా కోరుట్ల శ్రీని వాస్, కో కన్వీనర్లు గా ఇందిరా ల నరసయ్య రాచకొండ హుస్సే న్, వడ్లానపు శ్రీను, మునుగు వీరస్వామి, అల్వాల ఉపేందర్ ల ను ఎన్నుకున్నారు.

## రావిపహహాడ్ గ్రామపంచాయతీ

# రిజర్వేషన్ పై హైకోర్టులో పిటిషన్ దాఖలు

పాలకవీడు, నవంబర్,28, ప్రభాతవర్త

మండలంలోని రావిపహాడ్ కు చెందిన గడ్డం సునీత రావిపహాడ్ గ్రామపంచాయతీ రిజర్వేషన్ పై హైకోర్టులో పిటిషన్ వేశారు పిటీషనర్ తరపున కోర్టులో బలమైన వాదనలు వినిపించిన హైకోర్టు సీనియర్ న్యాయవాది జీ కరుణాకర్ రెడ్డి హైకోర్టు ఉత్తర్వులు అందిన మూడు రోజుల్లో రిజర్వేషన్ ని మార్చాలంటూ మధ్యంతర ఉత్తర్వులు జారీచేసిన హైకోర్టు. ఈ సందర్భంగా హైకోర్టు సీనియర్ న్యాయవాది జి కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ పిటిషనర్ గడ్డం సునీత తరపున వాదనలు వినిపించిన 121 ఓసి పాపులేషన్ ఉండగా 323 ఎస్సీ పాపులేషన్ ఉన్నట్లుగా రిజర్వేషన్ల తప్పుడు రిజర్వేషన్లను కేటాయించినట్లు కోర్టు దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది ప్రభుత్వం తరపున మరియు పిటిషనర్ తరపున వాదనలు విన్నానంతరం గౌరవ హైకోర్టు న్యాయమూర్తి గారు మూడు రోజులలో తప్పుడు డేటాను కరప్షన్ చేయాలని రిజర్వేషన్లు కూడా మార్చాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

# రామన్న అన్ని ఎన్నికలలో బి ఆర్ఎస్ దే విజయం



నేరేడుచర్ల నవంబర్ 28 ప్రభాతవార్త

తెలంగాణలోరానున్నఅన్నిఎన్నికల లో విజయం బిఆర్ ఎస్ దే నని భారత రాష్ట్ర సమితి హుజూర్ నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి అన్నారు. ఆయనశుక్రవారంనేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్నె గ్రామంలో మండల బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అరబండి సురేష్ బాబు అధ్యక్షతన జరిగిన మండల ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొనిమాట్లాడుతూగ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులందరిని గెలిపించేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి పరాభవం తప్పదన్నారు. ఇకపై అన్ని ఎన్నికల్లోను గెలుపు మనదేనని ఆపై తెలంగాణ కూడా మనదేనన్నారు.యావత్ తెలంగాణ ఏకమైన రోజుఈ నెల 29 న సూర్యాపేటలో నిర్వహించే దీక్షా దివస్ ను విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు , మాజీ జడ్ పి టిసి అన్నపరెడ్డి నారాయణ రెడ్డి , మండల పార్టీ ప్రధాన కార్యదర్శి యల్లబోయిన లింగయ్య యాదవ్ , చిల్లేపల్లి మాజీ సహకార సంఘం ఛైర్మన్ అనంతు శ్రీనివాస్ గౌడ్ ఉపాధ్యక్షులు వస్కుల సుదర్శన్ గ్రామ కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

# బూరుగడ్డ దేవాలయంలో ఘనంగా గోపూజ.

.హుజూర్ నగర్ రూరల్, నవంబర్ 28, ప్రభాతవార్త



మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ఆది వరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రములో శుక్రవారం ఉదయం స్వామివారికి కుంకుమ పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం దేవాలయంలో గోపూజ కార్యక్రమం జరిపించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు, అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు, శ్రీనివాస చార్యులు, ములుగు భాస్కర్ ,వీణ, తెల్లమేకల వెంకటేశ్వర్లు, వీరబాబు, వెంకన్న,సత్య బాబు,వీరస్వామి, లక్ష్మి, కళ్యాణి,విజయ,శిరీష, శ్రీలత, ఆలయ సిబ్బంది, అయ్యప్ప మాలధారణ స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

# మల్లికార్జున్ కు పరామర్శ

హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 28, ప్రభాత్ వార్త:



హుజూర్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్ మామ కస్తూరి వాసు శుక్రవారం మృతి చెందారు పౌరసరఫరాలు భారీ నీటిపారు దల శాఖ మంత్రి నలమాద ఉత్త మ్ కుమార్ రెడ్డి దివంగత కస్తూ రి వాసు పార్థీవ దేహం పై పూల మాలలు వేసి నివాళులర్పించా రు. తన్నీరు రాధిక, మల్లికార్జున్ దంపతులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని సంతాపా న్ని తెలిపి అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు గల్లా వెంకటేశ్వర్లు, సమ్మెట సుబ్బరా జు జక్కుల మల్లయ్య, ముషం సత్యనారాయణ, గంజి శివ, బొడ్డు గోవిందరావు, జక్కుల వీరయ్య, కుక్కడపు మహేష్ గౌడ్,కోలపూడి యోహాన్, మేళ్ల చెరువు ముక్కంటి, చిట్యాల అమర్ నాథరెడ్డి, దగ్గుబాటి బాబు రావు, సంక్రాంతి కోటేశ్వర రావు, ఇట్టిమల్ల బెంజిమెన్, సాగర్,కస్తాల దిల్, కోడి ఉపేందర్ గజవెల్లి వెంకటేశ్వర్లు తదితర లు పాల్గొన్నారు

# క్షణికావేశానికి వెళ్లి కేసుల పాలుకావొద్దు.

**యువత ఆదర్శంగా ఉండాలి.**

**ఎన్నికల సమయంలో కేసు నమోదు అయితే భవిష్యత్తులో సమస్యలు తప్పవు.**

**ప్రతిఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి.**

**సూర్యాపేట జిల్లా ఎస్పి కె నరసింహ.**

*సూర్యాపేట, నవంబర్ 28, ప్రభాతవార్త:*

సర్పంచ్ ఎన్నికలు సందర్భంగా ఎన్నికల నియమావళి అమలులో భాగంగా సూర్యాపేట జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో సమస్యాత్మక గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. దీనిలో భాగంగా శుక్రవారం సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ,సూర్యాపేట డివిజన్ డీఎస్పీ ప్రసన్నకుమార్, సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, ఎమ్మార్వో కృష్ణ, ఎండీవో రవి లతో కలిసి యర్కారం గ్రామంలో అభ్యర్థుల నామినేషన్ల ప్రక్రియను పరిశీలించారు. ఎన్నికలు సజావుగా సాగేలా ఎన్నికల సిబ్బంది కృషి చేయాలని ఆదేశించారు. అనంతరం గ్రామంలో ప్రజలతో మాట్లాడి ఎన్నికల నియమావళి పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పౌరులు వారి ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవడానికి పోలీస్ శాఖ పూర్తి భద్రత, రక్షణ కల్పిస్తుంది, ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళికి లోబడి నడుచుకోవాలి అని తెలిపారు, ఎన్నికల నిర్వహణకు ఐదు అంచల పోలీసు భద్రత ఉంటుంది అన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేయవద్దని కోరారు.వర్గ విభేదాలకు పోయి గొడవలు పెట్టుకోవద్దని ప్రతి ఒక్కరు కలిసిమెలిసి సమన్వయంతో మెలగాలని అన్నారు. సమస్యాత్మక గ్రామాలుగా ఉన్న గ్రామాల యొక్క చరిత్ర మారాలని భవిష్యత్తులో ప్రశాంత గ్రామాలుగా పోలీస్ రికార్డులలో నమోదు కావాలని కోరారు. ప్రజల ఓట్లను ప్రభావితం చేసేలా డబ్బు, బహుమతులు, మద్యం, ఇతర ఉచితాలు పంపిణీ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల రోజు ముందు 44 గంటల నిబంధనలను అమలులోకి వస్తాయని ఈ సమయంలో అనుమానాస్పదంగా ప్రవర్తించకూడదని అన్నారు. ప్రచారాన్ని సమయపాలనతో చేయాలని అన్నారు.ఎన్నికల రోజున ఓటర్లు క్రమబద్ధతిలో ఎన్నికల బూతు వద్ద ఉండి వారి ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల అనంతరం విజయోత్సవ ర్యాలీలకు పోలీసుల అనుమతి తప్పనిసరి అని ఫలితాలు వెలువడిన రోజు ఎవరు కూడా విజయోత్సవ ర్యాలీలు నిర్వహించకూడదని అన్నారు. ఎన్నికల నిబంధనలను ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి ఎవరైనా అతి ప్రవర్తనకు వెళ్ళినట్లయితే అలాంటి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అక్రమ రవాణా నిరోధం కోసం 24 గంటలకు తనిఖీలు ఉంటాయి అన్నారు. అంతరాష్ట్ర చెక్ పోస్ట్ లలో పటిష్ట నిఘా ఉంచాం అన్నారు. ఆకస్మిక తనిఖీలకు స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ఏర్పాటు చేశాము అన్నారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట సబ్ డివిజన్ డీఎస్పీ ప్రసన్నకుమార్, సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, స్థానిక ఎస్సైలు బాలు నాయక్, శ్రీకాంత్, సిబ్బంది అన్నారు.

# నామినేషన్ ప్రక్రియలో రిటర్నింగ్ అధికారులు చురుకుగా పని చేయాలి.

*తుంగతుర్తి. నవంబర్ 28. ప్రభాతవా*

నామినేషన్ ప్రక్రియలో రిటర్నింగ్ అధికారులు చురుకుగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గ్రామపంచాయతీ కార్యాలయాల్లో



మొదటి విడత గ్రామ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నిక నిమిత్తం. అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు . నామినేషన్ స్వీకరణ కేంద్రంలోనికి అభ్యర్థులతో పాటు మరో ఇద్దరిని మాత్రమే అనుమతించాలని అలాగే వాహనాలు 100 మీటర్ల దూరంలో ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. అభ్యర్థులకు నామినేషన్ ప్రక్రియలో ఎలాంటి సందేహాలు ఉన్నా హెల్ప్ డెస్క్ ద్వారా నివృత్తి చేసుకోవాలని ఎలాంటి తప్పుల కు ఆస్కారం లేకుండా జాగ్రత్తగా అధికారులు విధులు నిర్వహించాలని అన్నారు. గ్రామాల వారీగా స్వీకరించిన నామినేషన్ పత్రాలను వేర్వేరుగా భద్రపరచాలని అన్నారు. అనంతరం మండల మండల కేంద్రంలోని గ్రామపంచాయతీలో నామినేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఆయన వెంట ఆర్డీఓ వేణుమాధవ్. తాసిల్దార్ దయానందం , ఎంపీడీవో శేషు కుమార్ సీఐ నాగేశ్వరరావు , ఎమ్మార్వో, ఎంపీడీవో కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు

# జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జిల్లాగా నామకరణం చేయాలి.

## కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.వి.రమ

*సూర్యాపేట టౌన్, నవంబర్ 28, ప్రభాతవార్త:*

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు కల్లుగీత కార్మికులకు ఇస్తామని ప్రకటించిన హామీలు అమలు చేయకపోతే ప్రభుత్వానికి చెయ్యి ఇవ్వడం ఖాయమని తెలంగాణ కల్లుగీత సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.వి.రమణ ఆరోపించారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నాలుగవ రాష్ట్ర మహాసభల సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న నేటికీ కల్లుగీత కార్మికులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు కాలేదు అన్నారు. కల్లు గీతకార్మికులకు ప్రభుత్వం ఇస్తున్న పింఛన్ ను 2000 రూపాయల నుండి నాలుగు వేలకు పెంచుతా అని చెప్పిన ప్రభుత్వం నేటికీ పెంచలేదన్నారు. గత బి ఆర్ఎస్ ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు ఎక్స్గ్రేసియా 5 లక్షలు ఇస్తుందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే నెలరోజుల్లోనే 10 లక్షల కు పెంచుతామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట తప్పారని మండిపడ్డారు. ప్రతి సొసైటీకి 5 ఎకరాల భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కల్లుగీత కార్మికులకు నిక్కర్ లో 25!! వాట కల్పించాలన్నారు. మల్లన్న సాగర్ ముప్పులో కోల్పోయిన వారికి ఇంటి నిర్మాణంతో పాటు, వృత్తి, ఉపాధి కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రములో రోజుకొక గ్రామంలో కల్లుగీత కార్మికుడు తాటి చెట్టు మీద పడి చనిపోతున్నాడని వారిని కనీసం పరామర్శించే తీరిక ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు లేదా అని ప్రశ్నించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కల్లుగీత కార్మికుల సంక్షేమానికి ఎలాంటి స్కీములు ప్రవేశపెట్టలేదన్నారు. నిత్యం స్వదేశీ వస్తువులను వాడాలని చెప్పే బిజెపి నాయకులు స్వదేశీ కల్లును, నీరాను ఎందుకు ప్రచారం చేయడం లేదని ప్రశ్నించారు. బిజెపి ప్రభుత్వం కేవలం కార్పొరేట్ శక్తుల లాభాల కోసం తప్ప కల్లుగీత కార్మికుల సంక్షేమం వీరికి పట్టదు అన్నారు. కల్లును ప్రభుత్వమే ప్రచారం చేయాలన్నారు. ప్రతి సొసైటీకి 20 లక్షలు నిధులు కేటాయించాలన్నారు. సర్వాయి పాపన్న విగ్రహాలకు పూల మాలలు వేసి దండాలు పెడుతున్న పాలకులు సర్వాయి పాపన్న వారసులైన కల్లుగీత కార్మికుల సంక్షేమాన్ని మాత్రం పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలలో కల్లుగీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తు పోరాటాలకు రూపకల్పన చేస్తామన్నారు. కల్లుగీత కార్మికుల సమస్యను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోతే అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు.

**కల్లుగీత వృత్తి చేసే వారందరికీ కాటమయ్య రక్షణ కిట్లు ఇవ్వాలి. తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు**

కల్లు గీత వృత్తి చేసే వారందరికీ కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలని తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న కల్లుగీత కార్మికుల ఎక్స్గ్రేసియాలు వెంటనే చెల్లించాలన్నారు. మీరా, తాటి, ఈత ఉత్పత్తుల పరిశ్రమ నెలకొల్పాలన్నారు. కల్లు గీత కార్పొరేషన్ కు 5000 కోట్లు కేటాయించి గీతా కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. విద్య, ఉద్యోగం, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42!! రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. కల్లులోని పోషకాలను, ఔషధ గుణాలను ప్రభుత్వమే ప్రచారం చేయాలన్నారు.

**పాటల సిడి ఆవిష్కరణ...**

తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నాలుగో మహాసభల సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.వి. రమణ రచించిగా ప్రముఖ కళాకారులు మానుకోట ప్రసాద్ ఆలపించిన " మోకు పైలం మోయి గౌడ బింకి పైల మోయి గౌడ" అనే పాటల సిడిని హైదరాబాద్ సుప్రజా హాస్పిటల్ ఎండి సిగ విజయ్ కుమార్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రముఖ కళాకారులు మానుకోట ప్రసాద్, సందీప్, శ్రీకాంత్ ఆలపించిన గేయాలు కల్లుగీత కార్మికులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

తొట్ల మల్లూర్ స్మారక జ్యోతి అందజేత

కల్లుగీత కార్మిక సంఘం ఉద్యమ నిర్మాత తొట్ల మల్లూర్ స్వగ్రామమైన నూతనకల్ మండలం చిల్పకుంట్ల గ్రామం నుండి తీసుకువచ్చిన స్మారక జ్యోతిని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎంవి రమణ కు సభా వేదికపై అందజేశారు.

**కదం తొక్కిన కల్లు గీత కార్మికులు...**

తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నాలుగో మహాసభల సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని బాలాజీ రైస్ మిల్ నుండి వేలాది మంది కల్లుగీత కార్మికులు మోకు, ముస్తాబులు, తాటి,ఈత కొమ్మలతో ప్రదర్శనలో పాల్గొన్నారు. డప్పు మోతలతో సూర్యాపేట పురవీధుల్లో ప్రదర్శన జరిగింది. ప్రదర్శనలో రాష్ట్ర ఆఫీస్ బేరర్స్, వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు. కల్లుగీత కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఎలుగూరి గోవింద అధ్యక్షతన జరిగిన ఈ బహిరంగ సభలో కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ చౌగాని సీతారాములు, బోలగాని జయరాములు బోలగాని జయరాములు, గౌని వెంకన్న, బొల్లె వెంకట మల్లయ్య, ఎస్ రమేష్ గౌడ్, బూడిద గోపి, పామన గుండ్ల అచ్చాలు, ఉప గాని వెంకట నరసయ్య, బండ కింది అరుణ్, గౌరీ అంజయ్య, జిల్లా నాయకులు కక్కిరేణి నాగయ్య, బైరు వెంకన్న గౌడ్, బైరబోన శ్రీను, ఉయ్యాల నగేష్, మడ్డి అంజిబాబు, కుక్కడపు రామకృష్ణ గౌడ్ బత్తుల జనార్దన్, తుమ్మల సైదయ్య, అబ్బ గాని బిక్షం, బోద పట్ల జయమ్మ, మద్దెల జ్యోతి, నోముల వెంకన్న, జెర్రిపోతుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# నామినేషన్ లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త లు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

*మద్దిరాల /నవంబర్ 28:ప్రభాత వార్త :*

నామినేషన్ లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని రిటర్నింగ్ అధికారులకు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అన్నారు. శుక్రవారం నాడు ఎంపీడీవో కార్యాలయంను సందర్శించి నామినేషన్లో ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు ఎన్నికల నిర్వహణకు సంబంధించి



ఎలాంటి సందేహాలు ఉన్నాపై అధి కారులను సంప్ర దించలని సూచించారు అనంతరం నామినేషన్ ఆన్లైన్ చేసే విధానాన్ని పరిశీలించారు. నామినేషన్ లను స్వీకరించిన తరువాత వెంటనే టి పోల్ యాప్ లో అప్ లోడ్ చేయాలని ఆదేశించారు.కలెక్టర్ వెంట ఆర్డీఓవేణుమాధవ్,ఎంపిడిఓ సత్యనారాయణ రెడ్డి,ఆర్ ఓ లు, అధికారులు, తదితరులు ఉన్నారు.

# అస్మిక్ అథ్లెటిక్స్ పోటీలో దివ్య బాల విద్యార్థుల ప్రతిభ

*భువనగిరి రూరల్ నవంబర్ 28 ప్రభాతవార్త:*

భువనగిరి మండలం అనజీపూర్ గ్రామం పరిధిలోని దివ్య బాల పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాస రచన, చిత్ర లేఖనా గగన అస్మిత్ అథ్లెటిక్స్ పోటీలో దివ్య బాల విద్యార్థుల జిల్లా స్థాయి ప్రతిభ చూపడంతో శుక్రవారం పాఠశాల యాజమాన్యం ఫౌండర్ కట రాజులు, కరస్పాండెంట్ చిన్నప్ప, ప్రిన్సిపాల్ సౌజన్య లు విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు క్రీడలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, జిల్లాస్థాయి నుండి నేషనల్ స్థాయికి ఎదిగేలా పట్టుదలతో ముందుకు సాగాలని కోరారు.



## నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన ఎన్నికల పరిశీలకులు.

*తిరుమలగిరి నవంబర్ 28 ప్రభాతవార్త*

రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు బి హుస్సేన్ తెలిపినారు. తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామంలో నామినేషన్




స్వీకరణ కేంద్రంను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అభ్యర్థులతో ఎన్నికల ఖర్చులను సక్రమంగా నిర్వహించేలా చూస్తూ , రిజిస్టర్ లో రోజువారీగా ఖర్చులని నమోదు చేస్తూ , సంబంధిత రిటర్నింగ్ అధికారి చేత దృవీకరింపజేసుకోవాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఎక్స్పెండిచర్ నోడల్ అధికారి ప్రవీణ్ కుమార్ , ఎం సిసి నోడల్ అధికారి వీరారెడ్డి ఎంపీడీవో లాజర్ రిటర్నింగ్ అధికారి బాలు నాయక్ మాస్టర్ ట్రైనర్లు అశోక్ రెడ్డి , సైదులు , జూనియర్ అసిస్టెంట్ జిలాని , కార్యదర్శి యాకుబ్ రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వస్తి శ్రీ పరాభవ నామ సంవత్సర గంటల పంచాంగం ఆవిష్కరణ

*తుంగతుర్తి. నవంబర్ 28. ప్రభాతవా*

మ్తండల కేంద్రానికి చెందిన ఎర్ర హరికృష్ణ రచించిన స్వస్తి శ్రీ పరాభవ



నామ సంవత్సర గంటల పంచాంగం ఆవిష్కరణ డా తిరుమల శెట్టి సుబ్రహ్మణ్య మూర్తి చేతుల మీదుగా శుక్రవారం విజయవాడ లోని సాయిపీఠంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి శివ స్వాములు శ్రీ సోమన్న, వెంకన్న, మధుసూదన్, నారాయణ, మురారి మరియు మాజీ శివ స్వాములు సతీశ్, యశ్వంత్ రాయ్ పాల్గొన్నారు.

## నామినేషన్ పత్రాల స్వీకరణ కేంద్రాల పరిశీలన..

*నూతనకల్.. నవంబర్ 28 ప్రభాతవార్త..*

గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ పత్రాల స్వీకరణ కేంద్రాలలోని నూతనకల్ క్లస్టర్, ఎర్ర పహాడ్ క్లస్టర్ కేంద్రాలలో జరుగుతున్న నామినేషన్ ప్రక్రియను జనరల్ అబ్జర్వర్ జి.రవి ఐఏఎస్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నామినేషన్ స్వీకరణ ప్రక్రియ సజావుగా జరిగేలా అధికారులు జాగ్రత్త వహించాలని పేర్కొన్నారు. నామినేషన్ పత్రాల స్వీకరణ లో ఎలాంటి తప్పిదాలు దొర్లకుండా సరి చూసుకోవాలని అభ్యర్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సునీత, ఎస్సై నాగరాజు, ఆర్వో అశోక్, పంచాయతీ కార్యదర్శులు సత్యవతి, వినోద, శర్మ, చలమయ్య తదితరులు ఉన్నారు.



## బహుజన రాజ్యాధికారం కోసం పోరాటం చేయాలి :

### కొత్తగట్టు మల్లయ్య

*తిరుమలగిరి నవంబర్ 28 ప్రభాతవార్త.*

తిరుమలగిరి పూలే అంబేద్కర్ చౌరస్తాలో మహాత్మా జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి కార్యక్రమం సామాజిక తెలంగాణ మహాసభ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు సామాజిక ఉద్యమ నాయకులు కందుకూరి ప్రవీణ్ సభా అధ్యక్షత లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తిరుమలగిరి మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్ కుమార్ హాజరైనారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర కన్వీనర్ మాజీ ఎంపీపీ కొత్తగట్టు మల్లయ్య మాట్లాడుతూ బహుజన మేధావి మహాత్మ జ్యోతిరావు పూలే అని 18వ శతాబ్దంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, మహిళలకు చదువు కావాలని ఆనాటి బ్రిటిష్ వారికి వినతి పత్రం ఇచ్చి బహుజనులందరికీ చదువును అందించి వారి సతీమణి అయిన సావిత్రిబాయి పూలేనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా చేసి ఈరోజు భారతదేశంలో బహుజనులంతా విద్యావంతులై, చైతన్యవంతులై, జ్ఞానవంతులై రాజకీయం చేస్తున్నారంటే ఆ మహనీయులు మహాత్మ



జ్యోతిరావు పూలే అని ఆయన వివరించారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోయే విధంగా ఇప్పుడు అంది వచ్చిన బీసీ ఉద్యమాన్ని అగ్గి రాజేయాలని తెలంగాణ రాష్ట్రంలో మరింత శక్తివంతులమై బీసీలు రాజ్యాధికారం కోసం కొట్లాడాలని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు బీసీల పట్ల మరి ముఖ్యంగా బహుజనుల పట్ల అవలంబిస్తున్న వైఖరికి వ్యతిరేకంగా ఉద్యమం తీవ్రతరం చేసి బీసీలు వారి రిజర్వేషన్లు సాధించాలని ఆయన పిలుపునిచ్చారు. రాబోయే పార్లమెంటు సమావేశాల్లోనే కచ్చితంగా రాజ్యాంగ సవరణ చేసి అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఒక్కటై బీసీలకు విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్ వర్తింపజేసే విధంగా చట్టం చేయాలని లేకుంటే ఉద్యమం తీవ్రతరం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తన్నీరు రాంబాబు, సామాజిక మహిళా నాయకురాలు కొత్తగట్టు లలితమ్మ మల్లయ్య ,ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా ఇన్చార్జ్ కందుకూరి సోమన్న మాదిగ, రజక సంఘం మండల అధ్యక్షుడు పులిమామిడి సోమన్న, పులిమామిడి బిక్షం, యాదవ సంఘం నాయకులు కడెం మల్లయ్య మైనార్టీ సంఘం నాయకులు ఎండి ఖాసిం, తిరుమలగిరి మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల శ్రీనివాస్, మన ఆలోచన సాధన సమితి రాష్ట్ర కార్యదర్శి చేను శ్రీనివాస్, బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి వంగారి బ్రహ్మం, మున్నూరు కాపు సంఘం నాయకుడు పసునూరి శ్రీనివాస్, బలిజ సంఘం నాయకుడు ఆరాణి సోమరాజు, పద్మశాలి సంఘం నాయకులు మద్దూరి రాములు, వైట్ల మురళి, దుస్సా రామ్మూర్తి , నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు జంపాల బిక్షం, జంపాల రాజు, గుండెపురి సోమన్న, గిరిజన సంఘం నాయకులు భూక్య విజయ్ కుమార్ నాయక్, యాదవ సంఘం నాయకులు పయ్యాముల వెంకన్న, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గాదరబోయిన ఉప్పలయ్య, గౌడ సంఘం నాయకులు ఉపేందర్ గౌడ్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి పేర్ల నాగయ్య, కందుకూరి కొండయ్య, కందుకూరి రవి, ప్రగతిశీల మహిళా నాయకురాలు మారసాని చంద్రకళ, జానీ బేగం, చాగంటి నరసమ్మ, రహిమతి ,దాసరి లక్ష్మి మరియు సామాజిక ఉద్యమ నాయకులు కందుకూరి సోమేశ్, కందుకూరి సన్నీ, సూర్యాపేట జిల్లా మైనార్టీ నాయకులు మస్తాన్ భాయ్, చాంద్ పాషా, రహీం మేస్త్రి, బిజెపి పార్టీ సూర్యాపేట జిల్లా మీడియా ఇన్చార్జ్ ఎల్సోజు దీన్దయాల్, సామాజికంగా ఉద్యమకారులు పోరెల్ల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## భారీగా తరలిస్తున్న మద్యం పట్టివేత..

### వాహనం సీజ్,ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు..

*నూతనకల్.. నవంబర్ 28 ప్రభాతవార్త..*

ఎలాంటి అనుమతులు లేకుండా మద్యం తరలిస్తున్న వాహనాన్ని పట్టుకొని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగరాజు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని హెచ్ పి పెట్రోల్ బంకు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా టీఎస్ 08 ఈ వి 0179 నెంబర్ గల ఎర్టిగా వాహనంలో మండల కేంద్రంలోని శ్రీ సాయి బాలాజీ వైన్ షాపు నుండి 171 లీటర్ల వివిధ బ్రాండ్లకు చెందిన మద్యం సీసాలను తరలిస్తుండగా పట్టుకున్నట్లు వారు తెలిపారు. మద్యం తరలిస్తున్న వాహనాన్ని సీజ్ చేసి, తరలింపునకు పాల్పడిన గోపినేని మోహన్, గన్న సిద్ధార్థ లపై కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు. ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్న నేపద్యంలో మధ్యాన్ని తరలించడానికి ప్రయత్నించినట్లయితే అలాంటి వారిపై కేసు నమోదు చేసుకొని చట్టరీత్య చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.



## జాజిరెడ్డిగూడెం మండలంలో నామినేషన్ల ప్రక్రియ కొనసాగింపు

*జాజిరెడ్డిగూడెంనవంబర్ 28 (ప్రభాత వార్త)*

జాజిరెడ్డిగూడెం మండల పరిధిలో గ్రామ పంచాయతీలు మరియు వార్డు సభ్య స్థానాలకు సంబంధించిన నామినేషన్లు శుక్రవారం కూడా కొనసాగాయి. ఎన్నికల శాఖ సమాచారం ప్రకారం మండల వ్యాప్తంగా మొత్తం 12 సర్పంచ్ స్థానాలకు మరియు 7 వార్డు సభ్య స్థానాలకు నామినేషన్లు దాఖలైనట్లు తెలిసింది. ఈరోజు కొమ్మాల, ఉయ్యాలవాడ, పరసాయపల్లి, అర్వపల్లి, సూర్యనాయక్ తండా, కొడూర్, లయపల్లి, రామన్నగూడెం మరియు కేసర్లపహాడ్ గ్రామాల నుంచి ఒక్కో సర్పంచ్ అభ్యర్థి నామినేషన్ దాఖలు చేశారు. అలాగే కోమటిపల్లి గ్రామంలో మూడు సర్పంచ్ నామినేషన్లు దాఖలయ్యాయి. అదే గ్రామంలో వార్డు సభ్య స్థానానికి మొత్తం ఐదు నామినేషన్లు వచ్చినట్లు అధికారులు తెలిపారు. అదే విధంగా వెల్చుచర్ల మరియు బీ.జీ.గూడెం గ్రామాల నుంచి ఒక్కో వార్డు సభ్య అభ్యర్థి నామినేషన్లు దాఖలు చేశారు. ఈ సందర్భంగా అభ్యర్థులు తమ మద్దతుదారులు, కార్యకర్తలతో కలిసి కార్యాలయానికి చేరుకుని నామినేషన్లు సమర్పించారు. ఎన్నికల కారణంగా గ్రామాల్లో సందడి నెలకొంది.

## తిమ్మాపురం సర్పంచ్ రేసులో బూర్గుల నాగేందర్

*జాజిరెడ్డిగూడె, నవంబర్ 28 (ప్రభాత వార్త)*

రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికల్లో తిమ్మాపురం గ్రామానికి బీజేపీ తరఫున బూర్గుల భాగ్య నాగేందర్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. నాగేందర్ మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడం, గ్రామ అభివృద్ధికి కృషి చేయడం లక్ష్యంగా నేడు నామినేషన్ దాఖలు చేయనున్నట్లు తెలిపారు. గ్రామ



ప్రజల మద్దతు, ఆశీర్వాదం తన బలం అని, అవకాశం ఇస్తే గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు పని చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు నాగేందర్‌కు మద్దతు ప్రకటించారు.

## భగవద్గీత ప్రతిభా పరీక్ష పోటీలు

*సూర్యాపేట టౌన్, నవంబర్ 28, ప్రభాతవార్త:*

భగవద్గీత జయంతిని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా కేంద్రంలో దేవాలయాలు, ధార్మిక సంస్థల ఐక్యవేదిక ఆధ్వర్యంలో విద్యార్థులకు భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు, భగవద్గీత ప్రతిభా పరీక్ష పోటీలను నిర్వహించారు. భగవద్గీత మందిరంలో ఒకటి నుండి 5వ తరగతి విద్యార్థులకు నిర్దేశించిన పది భగవద్గీత శ్లోకాల కంఠస్థ పోటీలు నిర్వహించారు. వెంకటేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో ఆరు నుండి పదవ తరగతి విద్యార్థులకు ఒకటి నుండి ఆరవ అధ్యాయాలపై ప్రతిభా పరీక్ష పోటీలు నిర్వహించారు. వందలాదిమంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొని తమ ప్రతిభను చాటారు. విజేతలకు బహుమతులతో పాటు పాల్గొన్న విద్యార్థులకు జ్ఞాపిక, ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ విద్యార్థుల్లో నైతిక, ఆధ్యాత్మిక, మానవత విలువలు పెంపొందించే లక్ష్యంతో ఈ పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ ఎన్సీ హెచ్.వేణుగోపాలా చార్యులు, కో కన్వీనర్లు నాగవెల్లి ప్రభాకర్, పర్వతం శ్రీధర్ కుమార్, దశరథ, మొరిశెట్టి రామ్మూర్తి, గుండా రమేష్, కందగట్ల రామకృష్ణ, దంతాల నాగరాజు, గుండా శ్రీనివాస్ ,కృష్ణయ్య, ప్రశాంతి, నీరజ, ప్రమీల, వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

